

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

బుధవారం 28-01-2026 పేజీలు : 25





2 లో

## నేడే భారత్-న్యూజిలాండ్

# టీ20 పోరు

- ➪ విశాఖ మధురవాడ స్టేడియం వేదికగా కొనసాగనున్న మ్యాచ్
- ➪ ఇప్పటికే టి20 సిరీస్ ను కైవసం చేసుకున్న భారత్
- ➪ నాలుగో మ్యాచ్ కు జట్టులో మార్పులు
- ➪ మిగిలిన మ్యాచ్ లలో పరువు దక్కించుకునేందుకు న్యూజిలాండ్ ప్రయత్నాలు

# జనం లేని జాతరలు!!




- ➪ ప్రాచీన భీమిలీ ప్రతిష్టకు అవమానం..!
- ➪ ప్రైవేట్ వ్యక్తుల జేబులు నింపుతున్న విశాఖ ఉత్సవ్
- ➪ వేదికల వద్ద కానరాని జనం
- ➪ నిర్వహణ సంస్థ శ్రేయాస్ మీడియా సంస్థ పై ఆరోపణలు..!

INDIA'S BIGGEST BEACH FESTIVAL VISAKHA UTSAV SEA TO SKY VIZAG - ANAKAPALLI - ARAKU

Shreyas Media® INDIA • USA • CANADA • UAE



3వ పేజీలో

## వైభవంగా శంబర సిరిమానోత్సవం

- గంటన్నర ఆలస్యంగా బయలుదేరిన సిరిమాను
- సాయంత్రం ఆరు గంటలకు ముగిసిన సిరిమానోత్సవం
- చరిత్రలో ఎన్నడూ జరిగిన విధంగా.. ఈ ఏడాది ఆలస్యంగా ప్రారంభమైన సిరిమానోత్సవం



2వ పేజీలో

## బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న నలుగురు అరెస్ట్

(వార్త 6వ పేజీలో )

## విశాఖలో అధికార పార్టీ భూ దోపిడీ...!



- ☆ కౌన్సిల్ లో గీతం భూముల క్రమబద్ధీకరణను అడ్డుకుంటాం

6వ పేజీలో

- ☆ రూ.10 వేల కోట్ల భూమి దోపిడీ చేసిన గీతం సంస్థ
- ☆ కుటుంబ సభ్యులకు, అనుచరులకు కట్టబెడుతున్న చంద్రబాబు
- ☆ 54.79 ఎకరాలను గీతం యూనివర్సిటీకి కట్టబెట్టేందుకు సిద్ధం
- ☆ ప్రజల ఆస్తులు గీతం యూనివర్సిటీకి ఎలా ఇస్తారు?

## నేడు స్టాండింగ్ కమిటీ సమావేశం

➤ 156 అంశాలతో భారీ అజెండా....

(వార్త 3వ పేజీలో )

# నేడు భారత్ - న్యూజిలాండ్ ల మధ్య టి20 పోరు

**• న్యూజిలాండ్ జట్టులో కూడా మార్పులు - చేర్పులు**
**• మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న క్రికెట్ అభిమానులు • హాట్ కేకుల్లాక అమ్ముడుపోయిన టిక్కెట్లు**

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్?ను మరో రెండు మ్యాచ్?లు మిగిలి ఉండగానే కైవసం చేసుకున్న టీమిండియా మరో పోరుకు సిద్దమైంది.బుధవారం విశాఖ మధురవాడ ఏసీఏ - విడిసిఏ స్టేడియం వేదికగా జరగనున్న నాలుగో టీ20లో న్యూజిలాండ్ తో భారత్ తలపడనుంది.ఇదిలా ఉండగా మిగిలిన రెండు మ్యాచ్‌లలోనైనా గెలుపొంది పరువు దక్కించుకోవాలని న్యూజిలాండ్ భావిస్తోంది.టీ20 ప్రపంచకప్-2026 టోర్నీకి ముందు ఆత్మవిశ్వాసం పెంచుకునేందుకు తమకు మిగిలిన చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కివీస్? పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో భారత్‌తో మిగిలిన రెండు టీ20లకు సంబంధించి తమ జట్టులో కీలక మార్పులు చేసింది.యువ ఫాస్ట్ బౌలర్ క్రిస్టియన్ క్లార్క్‌తో పాటు టాపార్డర్ బ్యాటర్ టిమ్ రాబిన్సన్‌లను జట్టు నుంచి తొలగించిన కివీస్. వారి స్థానాల్లో జేమ్స్ నీషమ్, లాకీ ఫెర్గూసన్‌లను జట్టులోకి తీసుకువచ్చింది.అదే విధంగా టిమ్ సీఫర్ట్ కూడా జట్టుతో చేరినట్లు న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. ఇక ఐదో టీ20 కోసం టాపార్డర్ బ్యాటర్ ఫిన్ అలెన్ కూడా జట్టుతో చేరతాడని బ్లాక్‌క్యాప్స్ తెలిపింది.కాగా మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడేందుకు భారత్‌కు వచ్చింది న్యూజిలాండ్ క్రికెట్ జట్టు. భారత గడ్డపై తొలిసారి వన్డే సిరీస్ 2-1తో గెలిచి చారిత్రాత్మక విజయం సాధించిన కివీస్ టీ20 సిరీస్‌లో మాత్రం వరుస వైఫల్యాలతో ఓటమిపాలైంది. ఇక భారత్- న్యూజిలాండ్ మధ్య బుధవారం నాలుగో టీ20, శనివారం ఐదో టీ20 జరుగనున్నాయి. ఇందుకు విశాఖపట్నం, తిరువనంతపురం వేదికలు కానున్నాయి.ఇక భారత జట్టు విషయానికి వస్తేసిరీస్ ఇప్పటికే భారత్ వశం కావడంతో, 2026 టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని బెంచ్ బలాన్ని పరీక్షించేందుకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మొగ్గు చూపుతున్నారు. ముఖ్యమైన ఆటగాళ్ల పనిభారాన్ని తగ్గిస్తూనే, మిగిలిన వారికి అవకాశం ఇవ్వడమే లక్ష్యంగా టీమ్ ఇండియా బరిలోకి దిగనుంది.గౌహతి వేదికగా జరిగిన మూడో టీ20లో మూడు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన జస్‌ప్రీత్ బుమ్రాకు విశాఖ టీ20 నుంచి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. మెగా టోర్నీకి ముందు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రాను ఈ మ్యాచ్ నుంచి పక్కనపెట్టనున్నారు. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగనున్నాడు. బుమ్రాను కొనసాగించాలనుకుంటే హర్షిత్ రాణాపై వేటు పడుతుంది. మూడో టీ20కి దూరంగా ఉంచిన వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగితే రవి బిష్ణోయ్ ఉద్వాసనకు గురవుతాడు. అయితే మూడో టీ20లో బిష్ణోయ్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. సూర్యకుమార్ యాదవ్ కూడా అతను మ్యాచ్ విన్నర్ అని కొనియాడాడు. వాషింగ్టన్ సుందర్ గాయపడిన నేపథ్యంలో టీమ్ మేనేజ్‌మెంట్ బిష్ణోయ్‌ను అతనికి బ్యాకప్‌గా సిద్ధం చేయాలనుకుంటుంది. ఈ క్రమంలోనే నాలుగో టీ20లోనూ అతన్ని కొనసాగించే అవకాశం ఉంది. అవసరమైతే వరుణ్ చక్రవర్తి, ుల్దీప్ యాదవ్‌లో ఒకరికి విశ్రాంతి ఇచ్చి మరీ బిష్ణోయ్?ను బరిలోకి దించవచ్చు.వరుసగా మూడు టీ20ల్లో విఫలమైన సంజూ శాంసన్?కు టీమ్ మేనేజ్‌మెంట్ మద్దతుగా నిలిచే అవకాశం ఉంది. ఆఖరి అవకాశంగా నాలుగో టీ20లో ఆడించవచ్చు. అదే జరిగితే శ్రేయస్ అయ్యర్?కు మరోసారి నిరాశే ఎదురు కానుంది. చివరి రెండు టీ20 మ్యాచ్?లకు తిలక్ వర్మ దూరమవ్వడంతో అయ్యర్?ను జట్టులో కొనసాగించారు. తిలక్ వర్మకు బ్యాకప్?గా అయ్యర్?ను రెడీ చేయాలనుకుంటే నాలుగో టీ20లో అతను ఆడవచ్చు. అప్పుడు సంజూ శాంసన్ లేదా ఇషాన్ కిషన్?లో ఒకర్ని తప్పించవచ్చు. అవసరమైతే అభిషేక్ శర్మకు రెస్ట్ ఇవ్వవచ్చు. సిరీస్ గెలిచిన నేపథ్యంలో చివరి రెండు మ్యాచ్ లను పూర్తిగా ప్రయోగాలకు వాడుకునే ఛాన్స్ ఉంది.ఓపెనర్ అభిషేక్ శర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. రింకూ సింగ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యాకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. బ్యాటింగ్ ప్రాక్టీస్ కోసం ఆర్డర్?లో మార్పులు చేయవచ్చు.వైజాగ్ పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు సహకరిస్తుంది. కాబట్టి రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్ స్పిన్ ద్వయం కీలక పాత్ర పోషించనుంది. పేస్ విభాగాన్ని జస్?ప్రీత్ బుమ్రా, అర్ష్?దీప్ సింగ్ ముందుండి నడిపించనున్నారు. వైజాగ్ క్రికెట్ అభిమానులకు ఈ మ్యాచ్ అసలైన మజాను పంచనుంది. సిరీస్?ను క్లీన్ స్వీప్ చేసే దిశగా భారత్ అడుగులు వేస్తుందా లేదా కివీస్ పుంజుకుంటుందో చూడాలి.

### తుది జట్టు పై బీసీసీఐ కీలక ప్రకటన..

న్యూజిలాండ్ తో జరుగనున్న చివరి రెండు టీ20 మ్యాచ్‌లపై బీసీసీఐ కీలక ప్రకటన చేసింది. గాయం కారణంగా చివరి రెండు మ్యాచ్‌లకు ఆల్‌రౌండర్ తిలక్ వర్మ దూరంగా ఉంటారని స్పష్టం చేసింది.దీంతో టీ20 జట్టులో శ్రేయస్ అయ్యర్‌ను కొనసాగిస్తున్నట్లు బీసీసీఐ పేర్కొంది. ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకున్నది. మిగిలిన మరో రెండు మ్యాచుల్లో ఓడినా పెద్ద ప్రభావం ఉండదు. తొలి మ్యాచ్ జనవరి 21న రెండో మ్యాచ్ జనవరి 23న రాయ్‌పూర్‌లో, మూడో మ్యాచ్ జనవరి 25న గౌహతిలో ఇప్పటికే జరిగిపోయాయి. మిగిలిన నాలుగో మ్యాచ్ జనవరి 28న విశాఖపట్నంలో, చివరి టీ20 మ్యాచ్ జనవరి 31న తిరువనంతపురంలో జరగనున్నాయి.

# వైభవంగా శంబర సిరిమానోత్సవం

**• సూర్యాస్తమయానికి ముందే ముగించాలన్న కలెక్టర్ ఆదేశాలు గాలిలో కలిసిన వైనం • కొట్టించినట్టు కనిపించిన కమిటి సమన్వయ లోపం • మా లోపం లేదంటూ విస్మయానికి గురైన అధికారి ఘనం • సిరిమాను సిరిమానోత్సవా తిలకించిన రాజకీయ ప్రముఖులు • సినిమానోత్సవాన్ని దగ్గరుండి నిర్వహించిన కలెక్టర్, ఎస్పీ తదితర అధికారి యంత్రం**

**మక్కువ, జనవరి 27, మేజర్‌న్యూస్:** రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన, ఉత్తరాంధ్రల ఇలవేల్పు శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో ప్రధాన ఘట్టమైన సినిమానోత్సవం మంగళవారం శంబరలో అంగరంగ వైభవంగా సాగింది. జాతర చరిత్రలో ఎన్నడూ కనివినీ ఎరుగని రీతిలో ఈ ఏడాది సిరిమానోత్సవం గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. సిరిమానోత్సవం ఆలస్యం పై ఇటు భక్తులకు , అటు అధికారులు గ్రామస్తులను సైతం విస్మయానికి గురైనారు. గతంలో ఎన్నడూ సిరిమానోత్సవం ఈ విధంగా ఆలస్యంగా ప్రారంభం కాలేదు. గడిచిన నెల రోజులు అధికారి యంత్రాంగం చెమటోర్చి పనిచేసిన శ్రమ అంతా సిరిమానోత్సవం ఆలస్యంగా నిర్వహించడంతో వృధా అయ్యిందన్న ఆరోపణలు బహిరంగంగా వినిపించాయి. జిల్లా కలెక్టర్ తమ ఆదేశాలు ఆచరణలో అమలు చేయలేకపోయారన్న అపఖ్యాతి మూటకట్టుకున్నారనని భక్తులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. సూర్యాస్తమయానికి ముందు సిరిమానోత్సవం ముగించాలని కలెక్టర్ ముందస్తు ఆదేశాలు గాలిలో కలిసిపోయాయి. కలెక్టర్ ఆదేశాలకు బద్దవిరుద్దంగా మంగళవారం శంబర సిరిమానోత్వం గంటన్నర ఆలస్యంగా ప్రారంభించారు. ఒక దశలో సినిమానోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తుల సైతం విసుగు చెందిన పరిస్థితి ఏర్పడింది. తమ లోపం ఏమీలేదు..ఇది కేవలం గ్రామస్తుల సమన్వయ లోపమే..? ఇదీ కూడా ఒక అనుభమేనని జిల్లా స్థాయి అధికారులు సైతం విస్మయం వ్యక్తం చేయడం విశేషం.!



### సిరిమానోత్సవం సాగింది ఇలా..

ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతగాంచిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో ప్రధాన ఘట్టమైన మంగళవారం నాడు సిరిమానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం నాలుగున్నర గంటలకు ప్రారంభమైన సిరిమానోత్సవం గ్రామాన్ని చుట్టుముట్టి సాయంత్రం ఆరు గంటల సమయానికి నడివీధిలోగల యాత్రాస్థలానికి చేరుకుంది. ముందుగా అమ్మవారి ఘటాలు బంగారపు పూతతో నిండు ముత్తైదువుల అలంకరించబడి చదురు గుడి నుండి నూతన వస్త్రాలపై నడుచుకుంటూ భార్యా భజంత్రీలు మధ్య సిరిమాను నిలిపే యాత్ర స్థలానికి చేరుకున్నాయి. తదుపరి సిరిమాను అధిరోహించేందుకు పూజారి జన్నిపేకాపు జగదీశ్వరరావును చదురు గుడి నుండి సిరిమాను వద్దకు భుజము పై ఎక్కించుకొని యువత కేరింతల మధ్య తీసుకువచ్చారు. తదుపరి పూర్వాచరం ప్రకారం జరపవలసిన ఆచారాలను ముగించి అమ్మవారు తొలి పూజ కోసం గిరిడ వారింటికి , రెండవ పూజ కోసం కుప్పిలి వారింటికి, మూడవ పూజ కోసం అప్పటి గ్రామం మొన్సబ్ ఇంటికి బయలుదేరారు. యాత్ర స్థలం నుండి అమ్మవారు బయలుదేరగా.. సిరిమాను కూడా తొలి పూజ కోసం గిరడ వారింటికి , రెండవ పూజ కోసం కుప్పిలి వారింటికి, తదుపరి మూడవ పూజ కోసం అప్పటి గ్రామం మున్సబ్ కుటుంబీకుల నుండి పూజలు అందుకున్నారు. తదుపరి అమ్మవారి ఘటాలు పణుకువీధి మీదుగా ఊరేగింపుకు బయలుదేరగా, సిరిమాను ప్రధాన వీధి గుండా పనుకు వీధి, తదుపరి గొల్ల వీధి, గాంధీనగరం గుండా చదురు గుడి వీది గుండా వచ్చి నడి వీధిలో సాయంత్రం ఆరు సమయంలో సినిమానోత్సవం ఊరేగింపు ముగించారు. పనుణుకు వీధి మీదగా ఊరేగింపు కెళ్ళిన అమ్మవారి ఘటాలు గొల్ల వీధి కొండవీటి తదితర వీధులు తిరువీధి చేస్తారు. రాత్రంతా తిరువీధి చేసి బుధవారం ఉదయం 10 గంటల సమయానికి గద్దె వద్దకు చేరుకుంటారు. మధ్యలో అమ్మవారు అర్ధరాత్రి సమయంలో నడివీధిలో గల గద్దెకు చేరుకొని కాసేపు అక్కడ ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమాలు తిలకిస్తారు. తదుపరి మరల తిరిగి వీధికి పయనమవుతారు. సినిమానోత్సవం సందర్భంగా లక్షలాదిమంది భక్తులు శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. సినిమానోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఎం మాధవరెడ్డి, ఏ ఎస్ పి మనీషా వంగనపూడి, పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి, పాలకొండ సబ్ కలెక్టర్ తోపాటు పలువురు అధికార ఘనం నేతృత్వంలో సిరిమానోత్సవం విజయవంతంగా ముగిసింది.



### అమ్మవారిని దర్శించుకున్న రాజకీయ ప్రముఖులు

మంగళవారం శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి సిరిమానోత్సవం సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదల ప్రకారం పూర్ణకుంభంతో ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ , తదితర అధికార రాజకీయ నాయకులు స్వాగతం పలికారు. అలాగే పాలకొండ ఎమ్మెల్యే నిమ్మకి జయ కృష్ణ , కురుపాం తోయిక జగదీశ్వరి తదితర రాజకీయ ప్రముఖులు శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు.

# జనం లేని జాతరలు..!!

- కోట్లాది రూపాయల ప్రజల సొమ్ము తుస్..!
- అధికారులపై తీవ్ర విమర్శలు
- ఉత్సవ్ వేదికగా నేతల ఆధిపత్య పోరు
- స్థానిక కళాకారులకు మొండి చేయి
- కొట్టొచ్చినట్లు కనబడుతున్న సమన్వయ లోపం, అవగాహన రాహిత్యం
- ఉత్సవ్ ఏర్పాట్లలో గందరగోళ పరిస్థితులు
- విశాఖ ఉత్సవ్ చుట్టూ వివాదాలు

**భీమిలీ, జనవరి 27, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న " విశాఖ ఉత్సవ్ " కు ప్రజల నుంచి ఆదరణ కరువయ్యింది. జనం లేక ప్రధాన వేదికలు వెలవెలబోతున్నాయి.అధికారుల సమన్వయ లోపం కారణంగా ఈ కార్యక్రమం నీరుగారిపోయింది.సరైన ప్రణాళిక లేకుండా,అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్లడంతో ఊహించని ఫలితాలు రాలేదు.గత కొన్ని సంవత్సరాలుగా విశాఖ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉండటం జరుగుతుంది.అటు జగన్ ప్రభుత్వంలో కూడా ఈ ఉత్సవ్ పై ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కూడా అవే ఆరోపణలు వెలువెత్తాయి.ఈ కార్యక్రమం పేరు చెప్పుకొని కొందరు జేబులు నింపుకోవడానికి చేసిన ప్రయత్నాలు కారణంగా ఈ ఉత్సవ్ అనేక ఆరోపణలను మూటగట్టుకుంది.ప్రపంచంలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ముందు వరుసలో ఉన్న విశాఖ లో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం తలచినప్పటికీ, అది ఆచరణలో సరిగా అమలు కాలేదని తెలుస్తుంది.దీనికి తోడు హైదరాబాద్ కు చెందిన ప్రైవేట్ సంస్థకు ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యతలు పూర్తిగా అప్పగించడం కూడా విమర్శలకు తావిచ్చింది.సినిమా ఈవెంట్లు నిర్వహించే శ్రేయాస్ మీడియా సంస్థ ఈ కార్యక్రమాన్ని నిజంగానే సినిమా ఈవెంట్ల మాదిరి నిర్వహిస్తూ ఉంది.ఇక్కడ వేదికలపై స్థానిక టాలెంట్ కు అవకాశం కల్పించకుండా వ్యవహరించే తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చి పడుతున్నాయి.'విశాఖ ఉత్సవ్' ఏర్పాట్ల బాధ్యతలను ఏపీ పర్యాటక శాఖ శ్రేయాస్ మీడియాకు అప్పగించింది.సీ టూ స్కై థీమ్తో 20 వేదికలపై 500కు పైగా కార్యక్రమాలు, 650 మంది కళాకారులతో ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ప్రణాళికలు చేసారు. అయితే ఈ ఈవెంట్ ప్రాంగణంలో స్టాలు నిర్వహణకోసం 30 నుంచి 70 వేల రూపాయలు వసూలు చేసిన శ్రేయాస్ మీడియా వారు స్టాలు ఏర్పాట్లలో సరైన వసతులు ఇవ్వలేదని స్టాలు నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రేయాస్ మీడియా కేటాయింపు పై ఇప్పటికే ఆరోపణలు అనుమానాలు వినిపిస్తూన్న తరణం లోనే ఈవెంట్ నిర్వహణ లో వైపల్యం గురించి బాధితులు లబో దిబో అంటున్నారు.ఈ కార్యక్రమం ప్రారంభం రోజున మహిళా వ్యాపారులు తమకు సరైన స్టాల్స్ ఏర్పాటు చేయలేదని నిర్వాహకులపై మండపడుతూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం జరిగింది. ఇక అక్కడ మొదలు ఈ కార్యక్రమం మొదలైనప్పటి నుంచి నేటి వరకు కూడా విశాఖ ఉత్సవ్ అనేక ఆరోపణలను మూటగట్టుకుంది.సుమారు రూ.8 కోట్ల బడ్జెట్‌తో, 9 రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా మేయర్ పీలా శ్రీనివాస్ వేదిక నుండి నిష్క్రమించడం, అలాగే స్థానిక కళాకారులకు ప్రాధాన్యత తగ్గడం వంటి పరిణామాలు నిర్వహణ వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్నాయి.గతంలో స్థానిక సంస్థలకు ఇచ్చే బాధ్యతలను ఈసారి 'శ్రేయాస్ మీడియా' అనే ప్రైవేట్ సంస్థకు అప్పగించడంపై విమర్శలు వచ్చాయి ఉత్తరాంధ్ర కళాకారులకు, స్థానిక టాలెంట్‌కు ప్రాధాన్యత తగ్గించడం, వేడుకల రూపకల్పనలో లోపాలు స్పష్టంగా కనిపించాయి.అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల వేడుకల ఆరంభం, కార్నివాల్ నిర్వహణలో అయోమయం నెలకొంది. అయితే జనవరి 24న ప్రారంభమైన ఈ ఉత్సవ్?ను 36,000 చదరపు కిలోమీటర్ల పరిధిలో, 20 ప్రధాన కేంద్రాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయినా కూడా ప్రచార లోపం, నిర్వహణలో జరిగిన తప్పులు ఉత్సవ్?పై ప్రభావం చూపాయి. గత సంప్రదాయాలకు భిన్నంగా స్థానికులకు అవకాశాలు తగ్గడంతో, ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కలెక్టర్?కు లేఖ రాసి, స్థానిక కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. అయినప్పటికీ కూడా స్థానిక టాలెంట్ ను గుర్తించకపోవడం విచారకరం.గత ఉత్సవాల్లో జిల్లా యంత్రాంగం స్థానిక కళాకారులకు పెద్దపీట వేసింది.ఈసారి మాత్రం అది తగ్గడం గమనార్హం. ప్రభుత్వం పర్యాటక రంగాన్ని, స్థానిక కళలను ప్రోత్సహిస్తున్నామని చెబుతున్నప్పటికీ, ఈ ఉత్సవ్?లో స్థానికులకు సరైన అవకాశం దక్కలేదనేది ప్రధాన విమర్శ.విశాఖ ఉత్సవం ద్వారా స్థానిక సంస్కృతి, కళలు ప్రపంచానికి






చాటిచెప్పాలని ఆకాంక్షించినా, స్థానిక కళాకారులకు అవకాశం దక్కకపోవడం నిరాశకు గురిచేసింది.పీక్ సీజన్?లో నిర్వహించడం వల్ల రద్దీ, ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయని, పర్యాటక ప్రచారం సక్రమంగా లేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. పర్యాటకులు ఇప్పటికే ఎక్కువగా ఉండే పీక్ సీజన్?లో ఉత్సవ్ నిర్వహించడం వల్ల రద్దీ పెరిగి, కష్టాలు ఎదురవుతున్నాయని, సమయం, ప్రణాళిక సరిగ్గా లేవనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సరైన ప్రచారం లేకపోవడం, మంత్రుల మధ్య విభేదాలు, అస్తవ్యస్తమైన ఏర్పాట్ల వల్ల ప్రజల నుండి ఆశించిన స్పందన లేదని విమర్శలు వచ్చాయి.స ఉత్తరాంధ్ర సంస్కృతిని ప్రోత్సహించడంలో స్థానిక కళాకారులకు తగిన అవకాశాలు కల్పించలేదనే అసంతృప్తి వ్యక్తుల నుండి వ్యక్తమవుతోంది. ప్రభుత్వం రూ. 8 కోట్ల బడ్జెట్?తో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నా, ప్రణాళికాలోపం, రాజకీయ విభేదాలు ఉత్సవ్ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.వాస్తవానికి విశాఖ ఉత్సవ్ అంటే, విశాఖ జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న కళాకారులు, ట్యాలెంటెడ్ యువతని బయట ప్రపంచానికి పరిచయం చేసే ఒక వేదిక. ఈ ఉద్దేశంతోనే మొదట్లో విశాఖ ఉత్సవ్ ను ప్రారంభించారు. గతంలో విశాఖకు చెందిన ఈవెంట్ ఆర్గనేజైషన్లకే ఈ ఉత్సవాల నిర్వహణ బాధ్యతను అప్పజెప్పారు.లోకల్ కళాకారులు తమ ప్రతిభ కనబరిచేవారు. అయితే 2017 నుంచి చంద్రబాబు ప్రభుత్వం లోకల్ ట్యాలెంట్ పై వివక్ష చూపిస్తూ.. బడా సంస్థలకు కట్టబెట్టడం మొదలు పెట్టారు. అప్పటి నుంచి ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థలకు ప్రజల సొమ్మును పంచడానికే అన్నట్లుగా విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తోంది. సదరు సంస్థ తీసుకొచ్చిన కళాకారులకు మాత్రమే తొమ్మిది రోజుల ఉత్సవాల్లో ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. ఈ అంశంపై ఇటీవల జరిగిన సన్నాహక సమావేశంలో చర్చకు రాగా.. ఏదో ఇవ్వాలి అన్నట్లుగా స్థానిక కళాకారులకు రోజుకు గంటన్నర సమయం ఇస్తాం.. పండగ చేసుకోండి అన్నట్లుగా తేల్చి చెప్పేశారు. గంటన్నర నిడివిలో ఎంత మంది స్థానిక కళాకారులకు అవకాశం దొరుకుతుందనేది ప్రశ్నార్థకంగా మారిపోయింది. దీంతో స్థానిక ట్యాలెంటెడ్ యువత నిస్తేజానికి గురవుతున్నారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తున్నా టూరిజం అధికారులు మాత్రం ఇందులో ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారు. ఎందుకంటే సీఎం స్వయంగా చెప్పిన సంస్థే నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పుడు తమకు అవకాశం ఇవ్వడం లేదంటూ వాపోతున్నారు. కేవలం అధికారులకు ఇన్విటేషన్లు, ప్రజల మొబలైజేషన్, ప్రోటోకాల్ వ్యవహారాలకే టూరిజం అధికారులు వాడుకోవాలని నిర్ణయించారని సమాచారం. ఉత్సవాల నిర్వహణలో ఎక్కడా జోక్యం చేసుకోవద్దని సదరు ఈవెంట్ సంస్థ స్థానిక పర్యాటక శాఖ అధికారులకు హుకుం జారీ చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు, అడ్డగోలు కేటాయింపులు, ప్రజాధనం దుర్వినియోగంతో ప్రజల ఉత్సవంగా చెప్పుకునే విశాఖ ఉత్సవ్.. కమీషన్ల ఉత్సవ్ ఆ మారిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.నిజానికి ఈ విశాఖ ఉత్సవ్ అంటే.. ఆ ప్రాంతంలోని యువత టాలెంట్ ను ప్రపంచానికి చూపించే ఒక గొప్ప వేదిక. గత ఏడాది జరిగిన ఉత్సవం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది.అయితే, గతంలో విశాఖకు చెందిన ఈవెంట్ ఆర్గనేజైషన్లకే ఈ ఉత్సవాల నిర్వహణ బాధ్యతను అప్పజెప్పారు. లోకల్ కళాకారులు తమ ప్రతిభ కనబరిచేవారు. ప్రస్తుతం బడ సంస్థ శ్రేయాస్ మీడియాకు ఏపీ ప్రభుత్వం ఈ బాధ్యతలను అప్పగించింది.ఎప్పటి మాదిరిగానే డిసెంబర్ నెలలో నిర్వహించాలన్న ఆలోచన కూడా చేసింది. కొన్ని అనుకోని కారణాలవల్ల అది జనవరి కి షిఫ్ట్ అయింది. ఈ కార్యక్రమం మొదలు అవ్వడంతో వివాదాలు తలెత్తడంతో జనాలు నిరాశను వ్యక్తం చేస్తున్నారు.అటు అధికారులు ఇటు శ్రేయాస్ మీడియా సంస్థ మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మేయర్ పీలా శ్రీనివాస్ వివాదం అలాగే మహిళా వ్యాపారుల స్టాల్స్ విషయమై వివాదం,అదే విధంగా స్థానిక కళాకారులను గుర్తించకపోవడం,ప్రణాళిక పరంగా ప్రచారం చేయకపోవడం, ప్రతి ఏడాది నిర్వహించే డిసెంబర్ లో కాకుండా పీక్ సీజన్ అయిన జనవరిలో ఈ కార్యక్రమం నిర్వహించడం,స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ఈ విశాఖ ఉత్సవ్ పై ప్రజలు ఆసక్తిని చూపించడం మానేశారు. చాలా వేదికల వద్ద జనం లేక కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.భీమిలి బీచ్ లో ఉత్సవ్ లో భాగంగా నిర్వహించిన కార్యక్రమం అట్టర్ ప్లాప్ అవ్వడమే దీనికి నిదర్శనం. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి హాజరు కావడం లేదని సమాచారంతో అప్పటికే అక్కడ ఉన్న కూటమి నేతలు తిరిగి వెళ్ళిపోవడం విచారకరం.సరైన ప్రచారం లేకపోవడం, ప్రజలకు అవగాహన కల్పించకపోవడం వల్లఈ కార్యక్రమ వేదికల వద్దకు ప్రజలెవరూ రాకపోవడం కనిపించడం జరిగింది. ఈ నేపథ్యంలోనేభీమిలి లో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం అన్ని కుర్చీలు ఖాళీగా కనిపించడం జరిగింది. దీంతో ఈ ఏడాది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పూర్తిగా వైఫల్యం చెందిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# నేడు స్టాండింగ్ కమిటీ సమావేశం

## - 156 అంశాలతో భారీ అజెండా....

**విశాఖపట్నం, జనవరి 27, మేజర్‌న్యూస్:** మేయర్ అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు జీవియంసీ ప్రధాన కార్యాలయం లో స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనుంది.156 అంశాలతో భారీ అజెండా రూపొందంచారు. ప్రజా ఆరోగ్య విభాగంలో వైర్ లెస్ సెట్లు సిమ్ చార్జీలు పేరట 17 లక్షలు ఆమోదానికి పెట్టారు. యోగాంధ్రలో తాత్కాలిక కార్మికుల పేరిట భీమిలి జోన్ లో 450 కార్మికులకు వేతనాల కోసం ముగ్గురు కాంట్రాక్టర్లకు తలో రెండు లక్షల 61 వేలు చొప్పున చెల్లింపుకు స్థాయి సంఘం ఆమోదం కోసం అజెండాలో చేర్చారు. లోడర్లు పేరుతో లక్షలాది రూపాయలు చెల్లించేందుకు పలు అంశాలను చేర్చారు. వివిధ వార్డుల్లో విఐపి ల ప్రాంతాల్లో అదనపు పారిశుధ్య కార్మికులు ఏర్పాటు పేరుతో లక్షలాది రూపాయలు చెల్లించేందుకు వివిధ ఏజెన్సీలకు ఇచ్చేందుకు స్థాయి సంఘంలో ఆమోదానికి పెట్టారు. గిరి ప్రదక్షణ సందర్భంగా ప్రత్యేక పారిశుధ్య కార్మికుల ఏర్పాటు పేరుతో ఓ కాంట్రాక్టర్ కి 6 లక్షలు ఇచ్చేందుకు అనుమతి కోసం పెట్టారు. జోన్ 8లో మూడు నెలల పాటు జెసిబి అద్దె కోసం 10 లక్షలు చెల్లించేందుకు అధికారులు స్థాయి ఆమోదం కోసం పెట్టారు. తో పాటు అనేక అంశాల్లో అత్యధిక అంచనాలు పెంచి చేసిన పనులకు భారీ బిల్లుల కోసం స్థాయి సంఘం ఆమోదం కోసం పెట్టినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే స్థాయి సంఘంలో ప్రతి అంశానికి కొంత శాతం వాటా తీసుకొని ఆమోదం చేసి లబ్ధి పొందుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. మరో రెండు నెలల్లో కౌన్సిల్ గడువు పూర్తవుతున్న నేపథ్యంలో అధిక సంఖ్యలో అజెండాలు పెట్టి భారీ అక్రమాలకు పాల్పడుతున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.




## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఎస్ఈ జెడ్ పరిశ్రమలకు సమ్మె నోటీసులు

: సిఐటియు



**అచ్చుతాపురం, జనవరి 27, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్మికులు, ఉద్యోగులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చింది వీటిని రద్దు చేయాలని ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె కు పిలుపునిచ్చాయి కాబట్టి ఎస్ ఈ జెడ్ లో ఉన్న పరిశ్రమలు సమ్మె పాటించి సహకరించాలని ఈరోజు బ్రాండిక్స్ , పిల్ కింగ్టన్, డబ్ల్యూ ఎస్ ,పోకర్ణ, సోలాన, లలిత ,మైతాన్, టఫ్, ఆర్సిఎల్, యూనిఫార్ట్స్ పరిశ్రమలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోము నాయుడు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికులు, ఉద్యోగులను కట్టు బానిసలుగా మార్చేందుకు తీవ్ర శ్రమదోపిడికి గురయ్యే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్ లు తీసుకొచ్చాయి ఈ లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులకు ఎటువంటి హక్కులు ఉండవు కాబట్టి లేబర్ కోడ్ ల రద్దుకై జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఎస్ఈ జడ్ లో ఉన్న కార్మికులందరూ సమ్మెలో పాల్గొని, పరిశ్రమల్లో ఎనిమిది గంటల పని దినం అమలు కోసం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రాజన సత్తిబాబు, కార్మికులు శ్రీను తదితరులు పాల్గొన్నరు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఐఏఎస్ - జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు - 2026 లో భాగంగా అనకాపల్లిలో ఘనంగా రోడ్ సేఫ్టీ వాక్‌థాన్ - ఎన్‌టీఆర్ జంక్షన్ నుండి ఫోర్ రోడ్ జంక్షన్ వరకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎమ్మెల్యే శ్రీ కోణతాల రామకృష్ణ, డిటిఓ జి.మనోహర్ తదితరులు..**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 27, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు - 2026 లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ వాక్‌థాన్ కార్యక్రమం అనకాపల్లి పట్టణంలో నిర్వహించారు. ఈ వాక్‌థాన్‌ను ఎన్‌టీఆర్ జంక్షన్ నుండి ఫోర్ రోడ్ జంక్షన్ వరకు నిర్వహించగా, ఇందులో 500 మందికి పైగా విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్లు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మరియు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు మరియు క్రమశిక్షణను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ప్రతి సంవత్సరం జిల్లాలో సుమారు 300 మంది రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, మరణిస్తున్న వారిలో ఎక్కువ మంది 18 నుండి 25 ఏళ్లలోపు యువత ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, పరిమితికి మించివేగం, మద్యంసేవించి వాహనం నడపడం, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం వంటి చిన్నపాటి అజాగ్రత్తలే ప్రాణాంతకమవుతున్నాయ న్నారు. జిల్లాలో 'జీరో ఫటాలిటీ' అంటే ఒక్కరు కూడా ప్రమాదాల్లో చనిపోకూడదనే లక్ష్యంతో రవాణా, పోలీస్, ఇంజనీరింగ్ మరియు వైద్య శాఖలు సమన్వయంతో పని చేయడానికి కృషి చేయాలనీ పిలులునిచ్చారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించి, తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వాక్‌థాన్ సందర్భంగా విద్యార్థులతో మమేకమై మాట్లాడారు. విద్యార్థులతో మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలను తమ కుటుంబ సభ్యులకు, పరిసరాల వారికి తెలియజేస్తూ అవగాహన కల్పించే బాధ్యత పిల్లలదేనని ప్రోత్సహించారు. కొంతమంది పిల్లలు ముందుకు వచ్చి తక్షణ ప్రసంగాలు ఇచ్చి రహదారి భద్రతపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. యువతే మార్పుకు చిహ్నమని, రహదారి భద్రత విషయంలో యువత నాయకత్వ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాద బాధితులను గోల్డెన్ అవర్ సమయంలో వైద్య సహాయం పొందేలా ఆసుపత్రికి చేర్చడం ద్వారా ప్రాణాలను కాపాడే రోడ్ సేఫ్టీ సూపర్ హీరోలుగా మారాలని విద్యార్థులను ప్రోత్సహించారు. జిల్లా రవాణా అధికారి జి. మనోహర్ మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయ న్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని, గత ఏడాదితో పోలిస్తే ప్రమాదాల సంఖ్య 649కి తగ్గి 8% తగ్గుదల నమోదైందని, గాయాలు మరియు మరణాల సంఖ్య కూడా తగ్గినట్లు చెప్పారు. ఇది జిల్లా కలెక్టర్ స్థాయి నాయకత్వంతో పాటు జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ చేసిన నిరంతర కృషి ఫలితమని, ముఖ్యంగా బ్లాక్ స్పాట్?ల గుర్తింపు, అవసరమైన జాగ్రత్త చర్యలు, సరిదిద్దు పనులు చేయడం వల్ల ప్రమాదాల తగ్గుదల సాధ్యమైందన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలను తమ కుటుంబ సభ్యులకు, పరిసరాల వారికి తెలియజేస్తూ అవగాహన కల్పించే బాధ్యత పిల్లలదేనని ప్రోత్సహించారు.ఈ వాక్‌థాన్ కార్యక్రమం ద్వారా రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడంతో పాటు, ముఖ్యంగా విద్యార్థులు, యువత, ప్రజల భాగస్వామ్యంతో "రోడ్డు భద్రత - మన అందరి బాధ్యత" అనే సందేశాన్ని సమాజానికి బలంగా చేరవేశారు. ఈ కార్యక్రమంలోఅదనపు ఎస్పీ దేవ ప్రసాద్, రెవిన్యూ డివిషనల్ అధికారి షేక్ ఐషా, ట్రైనీ డి.ఎస్.పి చైతన్య, ప్రజా రవాణా అధికారి ప్రవీణ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రమణ, రాజన్న, ప్రవీణ్, గోపీ కృష్ణ, కాశీ విశ్వనాథం, అమృత కుమారి, గ్రీష్మ, కావ్య, హసీనా తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్లు, ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనకాపల్లి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**- పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుందరపును అభినందించిన స్పీకర్ అయ్యన్న**



**నర్సీపట్నం జనవరి 27 మేజర్ న్యూస్:** అనకాపల్లి: ఈ నెల 30, 31 తేదీల్లో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్న 'అనకాపల్లి ఉత్సవ్' ఏర్పాట్లను ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పరిశీలించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, కలెక్టర్ విజయ కృష్ణన్ లతో కలిసి ఆయన ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవను స్పీకర్ సందర్శించారు. అక్కడ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 'మిషన్ పునర్వనం' కింద రోడ్డు విస్తరణలో తొలగించిన భారీ వృక్షాలను తిరిగి నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుందరపును స్పీకర్ అభినందించారు.

## ఆక్రమణకు గురైన స్థలాన్ని పంచాయతీకి అప్పగించండి

**- అధికారులకు ఏ.కొత్తపల్లి సర్పంచ్ సహా గ్రామస్తులు ఫిర్యాదు**



**దేవరాపల్లి, జనవరి 27, మేజర్‌న్యూస్:** ప్రజా అవసరాలు నిమిత్తం పంచాయతీ తీర్మానం చేసిన స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టడంపై ఏ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ గ్రామస్తులతో కలిసి మంగళవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని ఏ. కొత్తపల్లి జగనన్న లేఅవుట్ లో అక్రమంగా నిర్మిస్తున్న రేకుల షెడ్ ను తొలగించాలని స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకట రమణ సహా పలువురు గ్రామస్తులు కోరారు. ఈ మేరకు ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో సర్పంచ్ తో సహా జగనన్న కాలనీ వాసులు, గ్రామస్తులు లిఖిత పూర్వకంగా పిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జగనన్న లేఔట్లో ఇళ్లకు కేటాయించగా మిగిలిన స్థలంలో జలజీవన్ మిషన్ బోర్ వెల్ వేయించామని, ఇంకా మిగిలిన కొంత స్థలాన్ని భవిష్యత్లో మంచినీటి ట్యాంక్ నిర్మాణం నిమిత్తం కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్ 13న పంచాయితీ తీర్మానం సైతం చేశామని వివరించారు. ఈ స్థలంలో గ్రామానికి చెందిన గంటా గగన సత్యన్నారాయణ (జగన్) అక్రమంగా రేకుల షెడ్డు నిర్మిస్తున్నారని, పంచాయితీ, రెవెన్యూ సిబ్బంది నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని సూచించిన దౌర్జన్యంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. అక్రమ నిర్మాణాన్ని అడ్డుకొని సదరు స్థలాన్ని పంచాయితీకి అప్పగించాలని అధికారులను కోరారు. పంచాయతీ తీర్మానం చేసిన స్థలానికే రక్షణ లేకపోతే భవిష్యత్తులో గ్రామంలో సెంటు భూమి కూడా మిగలదని ఆవేదన వ్యక్తం చేశారు.




# సీఎం సహాయనిధి పేదల పెన్నిధి

## - భోగాపురం బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవి



**భోగాపురం, జనవరి 28 (మేజర్ న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల పాలిట ఒక వరం లాంటిదని నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. మంగళవారం ముంజేరు క్యాంప్ కార్యాలయంలో భోగాపురం మేదిరి పంచాయతీకి చెందిన ముగ్గురు బాధితులకు రూ. 2.50లక్షల విలువైన చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న అనారోగ్య పీడితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం లాంటిదన్నారు. పేదవాడికి మెరుగైన వైద్యం అందివ్వాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం క్లస్టర్ ఇంచార్జ్ పల్లంట్ల జగదీష్, సిహెచ్సి కమిటీ సభ్యులు బొల్లు త్రినాథ్, స్వర్ణాంధ్ర పిఫోర్ కమిటీ సభ్యులు ఆళ్ల వెంకటేశ్వరరావు, పడాల శ్రీనివాసరావు, వరుపుల సుధాకర్, పల్ల. రాంబాబు మాతా.నవీన్, దిలీప్, కొండపు. రమణ తదితర నాయకులు

# ఇంట్లో చోర బడి 50 వేలు చోరీ



**తెర్లాం, జనవరి 27 (మేజర్ న్యూస్) :** స్థానిక గ్రామానికి చెందిన కందుల పైడిరాజు ఇంట్లో గుర్తుతెలియని ఆగంతకులు చొరబడి 50వేలు నగదు అపహరణ జరిగిన సంఘటన ఇది. స్థానిక ఎస్సై సాగర్ బాబు వివ రాలు మేరకు గ్రామానికి చెందిన కందుల పైడి రాజు ఈనెల 25న క్యాంపు వెళ్లిన సంగతి తెలుసుకున్న అగంతకులు అతని ఇంట్లో వెనక కిటికీ గజాలు వి రిచి లోపలకు ప్రవేశించి బీరువా తెరిచి అందులో ఉన్న 50,000 నగదు చోరీకి గురైందని బాధితుడు స్థానిక ఎస్సై సాగర్ బాబుకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు ఎస్సై సాగర్ బాబు జరిగిన సంఘటన స్థలానికి వెళ్లి చోరీకి సంబంధించిన విషయాలను తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రోడ్డు పై చెత్తలు వేసిన వారికి నోటీసులు ఇవ్వాలి

## - మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, జనవరి 27: మేజర్ న్యూస్ :** వార్డు లలో రోడ్డుపై చెత్తలు వేసిన వారి కి నోటీసు లు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సిబ్బంది ని ఆదేశించారు.ఈ మేరకు మంగళవారం కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మెహర్ కాలనీ, నంబియార్ వేణు మిల్లు వెనుక ఏరియాలలో పర్యటించారు. అలాగే మెహర్ కాలనీలో ఇంటింటి చెత్త సేకరణ పరిశీలించి, ఖాళీ స్థలంలో చెత్తలు వేస్తున్న వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. తదుపరి నంబియార్ వేణు మిల్లు వెనుక ఏరియాలో పశువుల పెంపకం దారుల వలన రోడ్లు పాడవుతున్నట్లుగా గుర్తించి రోడ్లు మరియు పరిసరాలు పాడవకుండా ఉండుటకు గాను పశువుల పెంపకం దారులకు నోటీసులు జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రతిరోజు డ్రెయిన్ క్లీనింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు.

# చురుగ్గా నర్సాపురం రోడ్డు పనులు



**రామభద్రపురం, జనవరి 27 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో రోడ్డు పనులు చురుకుగా జరుగు తున్నాయి. ఉపాధి హామి పథకంనిధులతో నిర్మిస్తున్న ఈ మెటల్ రోడ్డు వలన గ్రామస్థులకు ఎంతో ఉపయోగమని తెలుగుదేశం నాయకుడు, సర్పంచ్ కోట వెంకట నాయుడు తెలిపారు. నర్సాపురం నుంచి కోటశిర్లాం ఏడొంపులగెడ్డ వరకు నిర్మిస్తున్న ఈ రోడ్డుకు బొబ్బిలి ఎమ్మెల్యే.బేబీ నయన్.సహకారం తోరూ.40 లక్షలు మంజూరు చేశారు. గ్రావెల్, మెటల్తో నిర్మిస్తున్న ఈ రోడ్డు పనులను ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. ఇప్పటికే రోడ్డుకు ఇరువైపులా కాలువలు తవ్వి పనులు వేగవంతం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ రోడ్డు నిర్మాణం జరగాలని గ్రామస్థుల కలను ఈ కూటమి ప్రభుత్వంతో నెరవేరిందని సర్పంచ్ వెంకటనాయుడు తెలిపారు. అలాగే ఇటీవల మంజూరైన ఆరికతోట జాతీయ రహదారి నుంచి నర్సాపురం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులు కూడా మొదలు పెట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి కూడా రూ.50 లక్షలను బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన శంకుస్థాపన కూడా చేశారు.

# మాధవమ్మ నిధులతో.. కొవ్వాడకు భారీ సిసి రోడ్డు

## - రూ.50 లక్షల సిసి రోడ్డుకు సర్పంచ్ రఘు భూమి పూజ



**పూసపాటిరేగ, జనవరి 27, మేజర్ న్యూస్ :** జిల్లాలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలన్నది ఆ సర్పంచ్ సంకల్పం. ఆ పంచాయతీలో అన్ని వీధులతోపాటు ఒకటో రెండో ఇళ్ల తో పాటు పశువుల పాకలు ఉండే కళ్ళాలకు సైతం సీసీ రహదారులు నిర్మించి భళా అనిపించుకుంటున్నారు. ఇప్పటికే రూ. 2 కోట్ల వ్యయంతో ఆరు కిలోమీటర్ల మేర ఆ పంచాయతీలో సీసీ రహదారుల నిర్మించగా తాజాగా రూ. 50 లక్షల వ్యయంతో 11 మీటర్ల పొడవుతో సిసి రహదారి నిర్మించేందుకు భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఆ పంచాయతీ యే పూసపాటిరాగ మండలానికి చెందిన కొవ్వాడ పంచాయతీ అని చెప్పవచ్చును. ఒకప్పుడు కొవ్వాడ పంచాయతీకి మౌలిక సదుపాయాల సమస్య వేధిస్తూ ఉండేది. తాగునీటి సమస్యతో పాటు, రహదారులు, రుద్ర భూముల వంటి సమస్యలు కొవ్వాడకు ఇబ్బందికరంగా ఉండేది. అన్ని సమస్యలు ఉన్నప్పటికీ కొవ్వాడ చెందిన యువకుడు, సామాజిక సేవకుడుగా గుర్తింపు పొందిన రఘు పంచాయితీని అభివృద్ధి పదంలో నడిపించేందుకు పదేళ్ల కిందటే తన సొంత సొమ్మును వెచ్చించి అప్పట్లో పైప్ లైన్ వేసి ఇంటింటికి కులాయిలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు దాహార్తిని తీర్చినట్లు అయింది. ఆ తర్వాత రుద్రభూమికి వెళ్లేందుకు పంచాయతీ మొత్తం అనేక ఇబ్బందులు పడేవారు. ఎవరైనా చనిపోతే వారిని రుద్రభూమికి సాగనంపేందుకు సరైన రహదారి సౌకర్యం ఉండేది కాదు. వర్షాకాలంలో మరి ఇబ్బందులు పడేవారు. సమస్యను గుర్తించిన రఘు అప్పట్లో రూ. 15 లక్షలు తన సొంత సొమ్మును వెచ్చించి లోతైన బాటలను రహదారిగా మార్చి రుద్రభూమి ని నందనవనంగా మార్చి ప్రశాంత్ నిలియంగా హరితహారం గా రుద్ర భూమికి హంగులు దిద్దారు. అంతేకాకుండా తాగునీటి సదుపాయం కూడా ఏర్పాటు చేయడంతో పాటు షెల్టర్లు, చావడి వంటి సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా రుద్రభూమి స్మశానం అన్న ఫీలింగ్ రాకుండా దహన సంస్కారాలు చేసేవారు ఆహ్లాదకర వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కొవ్వాడ గ్రామం నుంచి కోమటివాని చెరువు వరకు 11 వందలు మీటర్ల పొడవుతో రూ. 50 లక్షల వ్యయంతో స్థానిక ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నిధుల ద్వారా మంజూరు కావడంతో ఆ నిధులతో రహదారి సౌకర్యం కు బాటలు వేసినట్లు అయింది. పచ్చని పొలాల మధ్యలో ఈ రహదారిని నిర్మించడం ద్వారా జాతీయ రహదారికి అనుసంధానం చేసినట్లు అవుతుందని కొవ్వాడ పంచాయతీకి చెందిన వారే కాకుండా చోడమ అగ్రహారం పంచాయతీ చెందిన వారు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి పూర్తయ్యాక కోమటి చెరువు చుట్టూ పార్కింగ్ స్థలంగా, వాకింగ్ ట్రాక్ గా మలచడమే కాకుండా సోలార్ దీపాలను కూడా ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నట్లు జనసేన నాయకుడు, సర్పంచ్ కోట్ల రఘు పేర్కొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కొవ్వాడ గ్రామ పెద్దలతో పాటు చోడమ్మ అగ్రహారం తెదేపా పార్టీ అధ్యక్షుడు గుడివాడ అప్పలనర్సి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ ముక్తాభారత్ అవగాహన కార్యక్రమాలు



**బాడంగి, జనవరి 27 (మేజర్ న్యూస్) :** కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్వాడీలు ఆధ్వర్యంలో బాడంగి మండలంలో బాల్య వివాహ ముక్తా భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం పింద్రంగివలస, రామచంద్ర పురం గ్రామాల్లో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించారు. బాడంగి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ ఆధ్వర్యంలో పింద్రంగివలసలో, రామచంద్రపురం సెక్టార్ సూపర్వైజర్ వైవి నాగమణి ఆధ్వర్యంలో రామచంద్రపురంలో కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై పడే దుష్ప్రభావాలను వివరించారు. బాలికలకు సరైన విద్య, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, బాల్య వివాహాలను సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బాడంగి పిఏసిఎస్ చైర్మన్ ఎల్.సత్యం, అంగన్వాడీ వర్కర్లు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో అధికార పార్టీ భూ దోపిడీ..!

### • ప్రభుత్వాన్ని నిలదీసిన శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ • 30వ తేదీన గాంధీ విగ్రహం దగ్గర నిరసన దీక్ష చేపడతాం

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డగోలుగా భూదోపిడీకి పాల్పడుతోందని శాసనమండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కుటుంబ సభ్యులకు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కట్టబెట్టడానికి సిద్ధమైన సీఎం చంద్రబాబు తీరును తీవ్రంగా ఆక్షేపించారు. ప్రభుత్వ భూదోపిడీపై ప్రజలు, ప్రజా సంఘాలు, మేధావులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. గీతం భూదోపిడీపై కూటమి భాగస్వామ్య పార్టీలు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ఈ అవినీతిలో మీక్కూడా భాగస్వామ్యం ఉందా అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ప్రశ్నించారు. మరోవైపు లోకేష్ తోడల్లుడికి విశాఖలో 55ఎకరాల భూసంతర్పణ చేయడం.. అధికార పార్టీ దోపిడీకి నిలువెత్తు నిదర్శనమని మాజీ మంత్రి కురసాల కన్నబాబు తేల్చి చెప్పారు. ఎంపీ భరత్ భూకబ్జాపై ఢిల్లీ వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గీతం భూ కబ్జా, ప్రభుత్వ అడ్డగోలు కేటాయింపులపై సీబీఐ విచారణ జరిపించడంతో పాటు, ఎంపీ భరత్ పై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు.

**గుడివాడ అమర్నాథ్, వైయస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు**

స్థానిక ప్రజాప్రతినిధి, విశాఖ పార్లమెంటు సభ్యుడికి చెందిన గీతం సంస్థ ఆక్రమణలో ఉన్న 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని వారి పేరు మీద రెగ్యులరైజ్ చేయడానికి నిర్ణయించారు. అందులో భాగంగా ఈ నెల 30 న జరిగే విశాఖ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అజెండాగా పెట్టి ఆ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపించి తద్వారా ఆ భూములను రెగ్యులరైజ్ చేయాలన్న కుట్ర జరుగుతుంది. దాన్ని వైయస్సార్సీపీ వ్యతిరేకిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ 54 ఎకరాల భూమిని ప్రభుత్వ ఆస్తిగా పరిగణించాలే తప్ప ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయాలన్న నిర్ణయాన్ని వ్యతిరికిస్తున్నాం. గతంలో ఇప్పటికే 72 ఎకరాల ప్రభుత్వ భూమిని రెగ్యులరైజ్ చేసుకున్న గీతం సంస్థ.. ఇప్పుడు మరో 54 ఎకరాలను రెగ్యులరైజ్ చేసుకోవడానికి ప్రయత్నించడం దుర్మార్గం. స్థానిక ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి... 54 ఎకరాల ప్రభుత్వ భూమి మా ఆధీనంలో ఉంది.. దాన్ని రెగ్యులరైజ్ చేస్తే తప్పేంటని మాట్లాడ్డం అత్యంత విచారకరం. ఎంపీ భరత్ కు ఆ పదవిలో కొనసాగే అర్హత లేదు. ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రూ.5 వేల కోట్ల విలువైన భూములను ఆక్రమించే భారీ స్కామ్ ఇది. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నంతో పాటు పరిసర ప్రాంతాల్లో వారి అనుయాయులకు అప్పనంగా కేటాయించిన భూమి విలువ దాదాపు రూ.25 వేల నుంచి రూ.30 వేల కోట్లు ఉంటుందని అంచనా . వీటన్నినంటినీ కేవలం ఎకరా రూ.1 నుంచి రూ.1లక్ష వరకు అప్పనంగా కేటాయిస్తూ.. ప్రభుత్వ భూములకు కస్టోడియన్ గా ఉండాల్సిన ప్రభుత్వం కంచె చేను మేసిందన్న తరహాలో వ్యవహరించింది. బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రజల ఆగ్రహాన్ని ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం ఉంది.

**కురసాల కన్నబాబు, మాజీ మంత్రి......**

**రూ.10 వేల కోట్ల భూమి దోపిడీ చేసిన గీతం సంస్థ..**

శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో వైయస్సార్సీపీ విశాఖలో జరుగుతున్న భూదోపిడీపై ఒక సమావేశం నిర్వహించారు. విశాఖ ఎంపీ, సీఎం చంద్రబాబు తనయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్ తోడల్లుడు, ఎంపీ భరత్ కి చెందిన గీతం సంస్థకు 54 ఎకరాల ప్రభుత్వ భూమిని కట్టబెట్టడాని కౌన్సిల్ లో తీర్మానం చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ 54 ఎకరాల భూమి విలువ రూ.5వేల కోట్లు. కానీ గీతం సంస్థ పేరుతో చంద్రబాబు నాయుడు కుటుంబం ఇప్పటివరకు కబ్జా చేసిన ప్రభుత్వ భూమి విలువ రూ.10 వేల కోట్లు పైనా ఉంటుందనేది మా అంచనా. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఎకరా రూ.18వేలు చొప్పున 71 ఎకరాలు రెగ్యులరైజ్ చేసుకున్నారు. ఆ రోజు కలెక్టర్లు దానికి అంగీకరించకపోతే వారిని బదిలీ చేసి మరీ తమ పని కానిచ్చుకున్నారు. గీతం సంస్థ ఇప్పటివరకూ దాదాపు 130-150 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. ఇంకా ఎంత ఉందో సర్వే చేస్తే తప్ప తెలియదు. దీని విలువ రూ.10 వేల కోట్లు ఉంటుంది. చేసేవన్నీ కబ్జాలు బయటకు వచ్చి ప్రజలకు మాత్రం చంద్రబాబు ప్రవచనాలు చెబుతారు. ఆవన్నీ వెంటే చంద్రబాబు రాష్ట్రానికి అతిపెద్ద కస్టోడియన్ అనుకుంటారు, కానీ ప్రభుత్వ భూములను కొట్టేసేది ఆ కుటుంబమే. విశాఖలో ఒక్క గీతం విద్యాసంస్థ పేరిట రూ.10 వేలు కోట్ల భూమిని కొట్టేస్తే అడిగే నాధుడు లేడన్నది వారి ఉద్దేశం. ఈ నేపధ్యంలో గీతం సంస్థకు 54 ఎకరాల ప్రభుత్వభూమిని రెగ్యులరైజ్ చేయాలని విశాఖ మున్సిపల్ కౌన్సిల్ అజెండాలో పెట్టడాన్ని వైయస్సార్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో పాటు ఈ నెల 30 వ తేదీన జీవీఎంసీ కౌన్సిల్ కార్యాలయం ముందు భారీగా నిరసన దీక్షకు వైయస్సార్సీపీ పిలుపునిచ్చింది. వైయస్సార్సీపీ శ్రేణులతో పాటు ఇతర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కారుచౌకగా భూములు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్న ప్రతి ఒక్కరూ ఈ ఆందోళనలో పాల్గొనాలని వైయస్సార్సీపీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం. ఇటీవల విశాఖపట్నంలో రోడ్డు పక్కన చిన్న, చిన్న షాపులు పెట్టుకునే స్ట్రీట్ వెండర్స్ దుకాణాలను ఆక్రమణల పేరుతో తొలగించిన ప్రభుత్వం... అధికారంలో ఉన్నవాళ్లు యధేచ్ఛగా వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కొట్టేయడం బాధాకరం. పైగా 2005 నుంచి ఈ ప్రభుత్వ భూమి మా ఆధీనంలో ఉందని చెబుతున్న ఎంపీ భరత్ మాటలు తీవ్ర అభ్యంతరకరం. అప్పటి నుంచి ప్రభుత్వ భూమి ఆక్రమించినందుకు వీరిపైనా, అక్కడ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలి. గీతం ఆక్రమణలో ఉంటే ఆ భూమి గీతం సంస్థలకు చెందుతుందా?తాను ఎప్పుడు అధికారంలోకి వచ్చినా చంద్రబాబు భూముల దోపిడీకే ప్రధమ ప్రాధాన్యతనివ్వడం పరిపాటి. ఉర్సా అనే సంస్థకి కేవలం ఒక అపార్ట్ మెంట్ లో కార్యాలయం ఉంటుంది. ఆ సంస్థ కరెంటు బిల్లు మన ఇంటికి వచ్చేంత కూడా లేదు, అలాంటి సంస్థకు ఎకరా 99 పైసలు చొప్పున 60 ఎకరాలు కట్టబెట్టారు. లులూ లాంటిసంస్థలు ఇతర రాష్ట్రాల్లో వందల కోట్లతో భూములు కొంటే.. మన రాష్ట్రంలో మాత్రం ఉచితంగా కట్టబెట్టాడు. పైగా ఇదేంటని పాత్రికేయులు మంత్రి లోకేష్ ని ప్రశ్నిస్తే... 99 పైసలకు కాదు మొత్తం ఇచ్చేస్తానని చెబుతున్నాడు. ఇది మీ కుటుంబ ఆస్తా? మీరు కేవలం ప్రజల, ప్రభుత్వ ఆస్తులకు కస్టోడియన్ లు మాత్రమే అన్న విషయం గుర్తుంచుకోండి.

**బొత్స సత్యనారాయణ, శాసనమండలి విపక్షనేత.**

విశాఖపట్నంలో చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులు, అనుయాయులు ప్రభుత్వ భూమిని అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ప్రజలు అధికారం ఇచ్చారని భరితెగించి.. ఏం చేసినా చెల్లుతుందని సుమారు 54.79 ఎకరాల భూమిని విశాఖ ఎంపీ భరత్ కు చెందిన గీతం యూనివర్సిటీకి ఇవ్వడానికి.. జీవీఎంసీ కౌన్సిల్ లో రెగ్యులరైజ్ చేయడానికి నిర్ణయించారు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న అవినీతి, భూదోపిడీపై రాష్ట్ర ప్రజలు ఆలోచన చేయాలి. ఇదేనా పరిపాలనా విధానం? రూ.5వేల కోట్ల భూములు రెగ్యులరైజ్ చేయడానికి సిద్ధమయ్యారు, గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు రూ.5వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమలను రెగ్యులరైజ్ చేసుకున్నారు. పేదవాడు ఓ సెంటు ప్రభుత్వ స్థలంలో చిన్న ఇళు కట్టుకున్నా.. ఇంటి పక్కన ఖాళీ స్థలం వాడుకుంటే ఇలా చేయడానికి వీల్లేదని గగ్గోలు పెడతాం. అలాంటికి ఏకంగా 54 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే దాన్ని ఎలా రెగ్యులరైజ్ చేస్తారు? అందుకే దీనికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని, ప్రజలతో కలిసి ఉద్యమించాలని వైయస్సార్సీపీ నిర్ణయించింది. ముందుగా కౌన్సిల్ లో ఈ తీర్మానాన్ని వ్యతిరేకించాలని నిర్ణయించాం. 54 ఎకరాలను రెగ్యులరైజ్ చేసే తీర్మానమే కౌన్సిల్ లో పెట్టడానికి వీల్లేదని, దాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ రేపు జీవీఎంసీ కమిషనర్ ని కలిసి విజ్ఞప్తి చేస్తాం. ఈ ప్రభుత్వం తానేం చేసినా చెల్లుబాటు అవుతుందన్న ధోరణిలో ఉంది, దానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తాం. ఆనంతరం 29 వ తేదీన గీతం విద్యాసంస్థలు కబ్జా చేసి, తన ఆధీనంలో ఉంచుకున్న 54 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని వైయస్సార్సీపీ నేతలు, కార్పొరేటర్లతో కలిసి వెళ్లి పరిశీలిస్తాం. ఆ తర్వాత 30 వ తేదీన జరిగే కౌన్సిల్ సమావేశానికి హాజరై... 54 ఎకరాల రెగ్యులరైజ్ చేసే అంశాన్ని వ్యతిరేకిస్తూ.. దాన్ని విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేస్తాం.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న నలుగురు అరెస్ట్

### • మోసాల చేస్తున్న మాయగాళ్ల కు సైబర్ క్రైం అరదండలు • బెట్టింగులకు పాల్పడితే ఉపేక్షించేది లేదు - సీపీ శంఖబత్రబాగ్చి

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

క్రికెట్ బెట్టింగ్ ఆప్షన్ ప్రమోట్ చేస్తున్న నలుగురిని విశాఖ పోలీసుల అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.ఈ కేసులో ఇదివరకే ఇద్దరు అరెస్టు చేసి పూర్తిస్థాయిలో విచారణ తర్వాత బయట విషయాలు వెలుగు చూడటంతో ఈ కేసులో ఉన్న మిగతా నలుగురిని పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. టెలిగ్రామ్స్ చానల్స్ ద్వారాఅక్రమ ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేస్తున్న ప్రదానమైన నలుగురు ప్రిడిక్షన్ అనలిస్టులని గుర్తించి, వారిని అత్యంత సాంకేతిక నైపుణ్యంతో చాకచక్యం గా పట్టుకోవడం జరిగింది.వీరి వద్ద నుంచి క్రికెట్ బెట్టింగ్ వెబ్ సైట్స్ లను ప్రచారం చేయుటకు ఉపయోగిస్తున్న మొబైలు ఫోన్లు ను,మైక్ లు , ల్యాప్ టాప్ ను, వారు క్రికెట్ బెట్టింగ్ ప్రిడిక్షన్ చెప్పటం వలన వచ్చిన డబ్బుతో కొన్న టయోటా ఫార్చునర్ కారును దర్యాప్తు లో బాగంగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో ఇదివరకే అరెస్ట్ అయిన సంతోష్ రెడ్డి, అతని స్నేహితురాలు అయిన కీర్తి అనే వారిని ప్రజల నిందితులుగా గుర్తించడం జరిగింది. సోషల్ మీడియా, టెలిగ్రామ్ ఛానళ్ల ద్వారా "ఖచ్చితమైన క్రికెట్ ప్రిడిక్షన్స్", "భారీ లాభాలు", "త్వరిత విత్?డ్రావల్స్" అంటూ ప్రచారం చేస్తూ, అమాయక ప్రజలను ఆకర్షించి అక్రమ బెట్టింగ్ యాప్స్?లో డబ్బులు పెట్టేలా ప్రోత్సహించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, డబ్బులు ఆశ చూపించి, వాళ్ళ దగ్గర ఉన్న డబ్బు అంత ఖాళీ చేసే క్రికెట్ బెట్టింగ్ వెబ్ సైట్ వారు ఇచ్చే కమిషన్ కోసం డబ్బు పెట్టేలాగా ప్రేరేపిస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్న వారిని అదుపు చేసే ప్రక్రియ లో భాగంగా విశాఖ సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.సోషల్ మీడియా లో ప్రచారం చేస్తున్న ప్రదానమైన క్రికెట్ ప్రిడిక్షన్ అనలిస్టులగా నిర్ధారించుకొని, ముద్దాయిలు దేశీనేని అలియాస్ నాని(25), లంకీపల్లి గణేష్(27),కొప్పోలు మురళి( 21), మేడం బద్రేశ్వర్ రెడ్డి (22 ) అనే నలుగురు వ్యక్తులను పత్యేకమైన నిఘా పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.






# శ్రీనుకు ప్రతిభా పురస్కారం



**విశాఖపట్నం, జనవరి 27, మేజర్న్యూస్:** జీవీఎంసీ మీడియా విభాగం నుండి శ్రీను 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలోని పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం అందుకున్నరు.

# ఏసీబీ ఉచ్చులో శ్రీకాకుళం సబ్ ట్రెజరీ ఆఫీసర్, అకౌంటెంట్...

- సచివాలయ ఉద్యోగి బిల్లులకు రూ.15 వేల డిమాండ్
- డబ్బులు స్వీకరిస్తుండగానే రెడ్ హ్యాండెడ్ అరెస్ట్
- ఉచ్చులో పడ్డ ఎన్.రవి ప్రసాద్,అంబకండి శ్రీనివాస్
- సచివాలయ ఉద్యోగినిపై లంచం ఒత్తిడి
- పోస్ట్ రెగ్యులరైజేషన్ ఎరియర్స్ కోసం లంచం డిమాండ్





**శ్రీకాకుళం, జనవరి 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళంలో సబ్ ట్రెజరీ కార్యాలయంలో అవినీతి అగ్రరాజ్యం ఏలుతున్నట్లు బయటపడింది. బిల్లులు మంజూరు చేయాలని వచ్చిన ఉద్యోగిని నుండి లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిన వైనం. సబ్ ట్రెజరీ కార్యాలయం ఏసీబీ ఉచ్చులో చిక్కడం జిల్లాలో సంచలనంగా మారింది. కిల్లిపాలేం సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్గా పనిచేస్తున్న హేమరాగి నికి పోస్ట్ రెగ్యులరైజేషన్ ద్వారా రావాల్సిన ఎరియర్స్ విడుదలలో భాగంగా సీనియర్ అకౌంటెంట్ అంబకండి శ్రీనివాస్, సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఎన్.రవి ప్రసాద్ లంచం కోరినట్లు సమాచారం. బిల్లులు పరిశీలనలో ఉన్నాయని, సకాలంలో మంజూరు కావాలంటే రూ.15 వేలు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో ఆ సొమ్మును ఇవ్వడానికి ఇష్టం లేక బాధితురాలు ఏసీబీని ఆశ్రయించింది. వారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తన సిబ్బందితో రంగప్రవేశం చేసారు. పన్నాగం పన్ని సినీపక్కీలో హేమరాగినితో కలిసి ఎసిబీ అధికారులు పథకం వేశారు. ముందస్తుగా వేసిన పథకం ప్రకారం ట్రెజరీ అధికారులు డిమాండ్ చేసిన మొత్తాన్ని ఆమె అందించబోయింది. అప్పటికే మాటుకాసిన ఏసీబీ అధికారులు వ్యూహాత్మకంగా దాడి చేసి ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్గా పట్టుకు న్నారు. వారి వద్ద నుండి లంచం నగదు స్వాధీనం చేసుకున్నారు. అకస్మాత్తుగా ఏసీబీ అధికారులు సబ్ ట్రెజరీ కార్యాలయానికి చేరడంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బందిలో కలకలం రేగింది. పట్టుబడిన ఇద్దరిని ఏసీబీ ఆఫీసుకు తరలించి ప్రాథమిక విచారణ చేపట్టారు. బిల్లుల మంజూరు ప్రక్రియలో వ్యవస్థను దుర్వినియోగం చేసిన ట్లు ఏసీబీ అధికారులు ప్రాథమిక విచారణలో నిర్ధారించారు. ఈ కేసులో ఇంకా మరికొందరు ప్రమేయం ఉన్నారా? గతంలో ఇదే తరహా లంచాలు తీసుకున్నారా? అనే కోణాల్లో ఎసిబీ ఇప్పటికే లోతుగా విచారణ ప్రారంభించింది. అవసరమైతే కార్యాలయ రికార్డు లను కూడా పరిశీలించే అవకాశముంది. ఈమేరకు వారిని అదుపు లోకి తీసుకుని డిఎస్పీ రమణమూర్తి విచారణ కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగిపై లంచం ఒత్తిడి చేసిన ఘటన వెలుగులోకి రావడంతో జిల్లాలో ఈ అంశం తీవ్ర చర్చనీ అంశంగా మారింది. జిల్లా ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కొందరు అధికారులు మాత్రం హాబీలా లంచాలు తీసుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

# పంచాయతీ నిధుల వృథా

**- రెండేళ్లుగా పూర్తి కాని బోరు పనులు**



రణస్థలం, జనవరి 27, మేజర్ న్యూస్: రణస్థలం మండల కేంద్రం, జె.ఆర్.పురం పంచాయతీ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ సమీపంలో, గ్రామ అమ్మవారి గుడి దగ్గర ప్రజల తాగునీటి అవసరాల కోసం ఒక సంవత్సరాల క్రితం బోరు వేయాలని నిర్ణయించారు. ఇందుకోసం అప్పట్లో బోరు పాయింట్ తవ్వడం జరిగింది. అయితే ఇప్పటివరకు బోరు వేయకపోవడం గమనార్హం. బోరు పాయింట్ పక్కనే ఎటువంటి ఉపయోగం లేకుండా షడ్ నిర్మాణాన్ని కూడా ప్రారంభించారు. కొంతమేర నిర్మాణం చేసిన అనంతరం ఆ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఫలితంగా పంచాయతీ నిధులు ప్రయోజనం లేకుండా వృథా అవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల గడిచినా బోరు పనులు పూర్తికాకపోవడం, అసంపూర్తి నిర్మాణాలు అక్కడే ఉండటంతో ఆ ప్రాంతం నిరుపయోగంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. జె ఆర్ పురం పంచాయతీలో గతంలో వేసిన చేతి బోర్లు బాగు చేయకుండా ఏళ్ల తరబడి విడిచి పెట్టటంతో బోరు స్థలాలను ఆక్రమించు కొన్నారు. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే వెంటనే బోరు పనులు పూర్తి చేసి ఎస్సీ కాలనీ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. వివరణ: జే ఆర్ పురం ఎస్సీ కాలనీ గ్రామ అమ్మవారి గుడి దగ్గర వేసిన బోర్ పాయింట్ని పరిశీలించాము. త్వరలో పనులు చేపట్టి ఉపయోగంలోకి తీసుకొస్తా మన్నారు. చంద్రశేఖర్ జె ఆర్ పురం పంచాయతీ కార్యదర్శి.

## రూ. 57 వేలు ఆర్థిక సహాయం



**పలాస, జనవరి 27, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం మెడికవర్ కాన్సర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న టీడీపీ ఎస్ టి సెల్ అధ్యక్షులు సవర. శంకరరావుకు గిరిజన నాయకులు మంగళవారం పరామర్శించారు.పలాస అల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ యూనియన్, టెక్కలి గిరిజన చైతన్య వేదిక కొచ్చ శ్రీను,టెక్కలి ఆదివాసీ చైతన్య వేదిక వరహాల కృష్ణ,పలాస నియోజకవర్గం టీడీపీ ఎస్ టి సెల్,పలాస మున్సిపాలిటీ పెంటిభద్ర,మందస మండలం మధ్య గ్రామ ప్రజలు తమ వంతుగా సహాయం చేయాలని రూ. 57 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.? కార్యక్రమంలో సవర రాంబాబు,సవర సోమేశ్వరరావు,సవర లక్క్య,సవర రాజు తదితరులు పాల్గొన్నారు.




## సిఐటియు నాయకులు పంచాది కృష్ణారావు మృతి



**ఆమదాలవలస, జనవరి 27, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం కనుగులవలస గ్రామానికి చెందిన సిఐటియు సీనియర్ నాయకులు, షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ ఉద్యమకారుడు కామ్రేడ్ పంచాది కృష్ణారావు (67) మంగళవారం కణుగులవలసలో తన స్వగృహంలో మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య విజయలక్ష్మి, కుమారులు చైతన్య, వెంకటేష్ ఉన్నారు. కామ్రేడ్ కృష్ణారావు మృతి కార్మిక ఉద్యమాలకు తీరని లోటని పలువురు పేర్కొన్నారు. కృష్ణారావు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుడిగా పని చేసిన సమయంలో దివంగత నేత కామ్రేడ్ మెట్ట కొండయ్యతో కలిసి సుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్?లో చురుగ్గా పనిచేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడి జిల్లా కమిటీ సభ్యుడిగా, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఆమదాలవలస ప్రాంతంలో అనేక కార్మిక సంఘాలను సంఘటితం చేశారు. మున్సిపల్, రైల్వే కార్మికులు, స్టీమ్ వర్కర్ల సమస్యలపై పోరాటాలకు నాయకత్వం వహించి అనేక ఉద్యమాలను నడిపారు. నిర్వాసితుల పోరాటాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన అరెస్టై పలు కేసులను ఎదుర్కొనగా, ఇటీవల కాలంలో ఆ కేసులను న్యాయస్థానం కొట్టివేసింది. చివరి వరకు కార్మికులు, కష్టజీవులు, అణగారిన వర్గాల హక్కుల కోసం అంకితభావంతో పనిచేసిన నేతగా కామ్రేడ్ పంచాది కృష్ణారావు అందరి మన్ననలు పొందారు. కామ్రేడ్ పంచాది కృష్ణారావు మృతి పట్ల గ్రామ సర్పంచ్ నూక రాజు, పలు కార్మిక సంఘాల నాయకులు, ఉద్యమ సంఘాల నాయకులు సంతాపం తెలియజేశారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**- మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు**



**పలాస, జనవరి 27, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో గుత్తేదారులు నాణ్యత పాటించాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు అన్నారు. కాశీబుగ్గ సాయి కాలనీలో రూ. 5 లక్షలతో నిర్మాణం చేపడుతున్న సిసి రోడ్లు,కాలువ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు.?నిర్మాణంలో నాణ్యత పాటించకపోతే బిల్లులు చెల్లించడం కుదరదని కాంట్రాక్టర్లుకు హెచ్చరించారు. ఆయనతో పాటు మున్సిపల్ ఎఇ కిరణ్ కుమార్, బమ్మిడి నాగేశ్వరరావు, వల్లభ, వైకుంఠ రావు, డి నాగభూషణరావు కాంట్రాక్టర్ తలగాన వాసు తదితరులు పాల్గొన్నారు.




## 9 నుంచి 18 వరకు గల వార్డులకు నీటి సరఫరాకు అంతరాయం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలోని గోపాలపురంలో ఈరోజు ఉదయం ఆర్టీసీ బస్సు మున్సిపల్ పంపింగ్ పైపులైనును ఢీకొట్టడంతో.. 9 నుంచి 18 వరకు గల వార్డులకు నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేశారు.

సమాచారం అందగానే అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మరమ్మతులు చేపట్టారు. పనులు పూర్తయిన వెంటనే నీటిని విడుదల చేస్తామని, అప్పటివరకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

### వైసిపి పార్టీ కోసం కష్టపడే

## కార్యకర్తకే మొదటి ప్రాధాన్యత

**పురపాలక సంఘం స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పని చేయాలి : మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు**



**పార్వతీపురం, జనవరి 27 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం పురపాలక సంఘం, 25వ వార్డు స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం మంగళవారం నాడు 25వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ సభ్యులు నిమ్మకాయల సుధీర్ కుమార్ అధ్యక్షతన నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే



అలజంగి జోగారావు ముఖ్య అతిథిలుగా పాల్గొని పార్టీ కేడర్ కు పార్టీ బలోపేతంపై దిశా నిర్దేశం చేస్తూ క్షేత్ర స్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణంలో బాగంగా పార్టీ కోర్ కమిటీతో పాటు వివిధ అనుబంధ విభాగాలలో నియామకం, వాటి ప్రాధాన్యతా, పార్టీ నిర్మాణంలో వారి భాగస్వామ్యం వంటి అంశాలపై వారికి దిశానిర్దేశం చేస్తూ మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మనం అందరం ఇప్పటి నుంచే కష్టపడి ప్రజల్లో తిరిగాడి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా మీరు అందరూ కలిసి పనిచేయాలని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలు, సాధారణ ఏ ఎన్నికల్లో నైనా వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం అని వారికి పిలుపునిస్తూ పార్టీ నిర్మాణం పై అందరూ చాలా క్రియాశీలకంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, కౌన్సిలర్ నిమ్మకాయల సుధీర్ కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గండి భాగ్యవతి, ఆర్టీఐ ప్రధాన కార్యదర్శి దేవుపల్లి నాగరాజు, మాజీ ఏ ఎం సి డైరెక్టర్ గండి లక్ష్మీ, వార్డు పరిధిలో గల కోర్ కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ విభాగాల సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరుపెంటలో ఘనంగా చిన శంబర పోలమాంబ జాతర

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి - ఎంపీపీ ఉరిటి రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మల వెల్లడి
- జాతరకు తగు ఏర్పాట్లు చేసిన ఎంపీపీ రామారావు,సర్పంచ్ ఉరిటి నిర్మల - పురుషోత్తంనాయుడు,తవిటి నాయుడు, అంబటి రాంబాబు, నారాయణస్వామి
- జాతరకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు - భక్తులు అసౌకర్యానికి గురికాకుండా ఉండేలా చర్యలు







**గరుగుబిల్లి, జనవరి 27, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరు పెంట గ్రామంలో మంగళవారం చిన శంబర పోలమాంబ జాతర ఘనంగా జరిగింది. చిన శంబర పోలమాంబ జాతరకు రావాలని ఎంపీపీ ఉరిటి రామారావు,సర్పంచ్ ఉరిటి నిర్మలలు కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని ఆహ్వానించారు. ఎంపీపీ రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మల ఆహ్వానం మేరకు కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలి రావడం జరిగింది. ఈమేరకు కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితో పాటు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, తెలుగు దేశం పార్టీ నాయకులు మగ్రాపు పురుషోత్తం నాయుడు, మరడాన తవిటి నాయుడు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు(రాంబాబు), మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మరడాన నారాయణస్వామి, కోలా రంజిత్ కుమార్, జియ్యమ్మవలస టిడిపి కన్వీనర్ జోగి భుజంగరావు, ముదిలిబాబు విజయవాంకుసం, కోట భరత్ కుమార్, మరడాన సింహాచలం నాయుడు, బొత్స జగదీష్, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రతి సంవత్సరం మక్కువ మండలం శంబర గ్రామంలో పోల మాంబ జాత రను నిర్వహించిన తేదీలలో మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో చిన శంబర పోలమాంబ జాతరను నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు మరుపెంట గ్రామంలో చిన శంబర పోలమాంబ జాతరకు అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఎటువంటి అసౌకర్యముకు గురికాకుండా ఉండేలా ఎంపీపీ రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మలలు తగు ఏర్పాట్లు చేశారు. మంగళవారం జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున ఆయా ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పౌరులు తీరారు. గరుగుబిల్లి మండలంతో పాటు, జియ్యమ్మవలస, వంగర, వీరఘట్టం, కురుపాం తది తర మండలాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకన్నారు. చిన శంబర పోలమాంబ జాతరకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యం లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా అవసరమైన బందోబస్తును మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఎడ్ల శ్రీనివాసరావు నల్ల తిరుపతి నాయుడు,బోను చంద్రశేఖరరావు, నల్ల రవికుమార్,అక్కేన నారాయ ణరావు,అక్కేన రామక్రిష్ణ, మండల బిజెపి అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల దేశవ్యాప్త సమ్మె : పాలకొండ ఐసిడిఎస్ కార్యాలయంలో నోటీసు అందజేత



**పాలకొండ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, నెలకు 26 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెకు అంగన్వాడీ సంఘాలు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో పాలకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓకి ఆగస్టు 27న అంగ న్వాడీ నాయకులు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి అమరవేణి మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూడటం అన్యాయమని అన్నారు. లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ఐసిడిఎస్ వ్యవస్థకు బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే మినీ అంగన్వాడీలను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, అంగన్వాడీలకు ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు వర్తింపజేయాలని కోరారు. పదవీ విరమణ పొందిన వారికి 10 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జరగనున్న ఈ సమ్మెను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి శారద, జె జెస్సి బాయ్, కే శారద, శ్రీదేవి తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## శంబర పోలమాంబకు సారె సమర్పించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

- తోటపల్లి నుంచి సారె తీసుకువెళ్లిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి - అక్కేన మధు, అంబటి రాంబాబు,పకీరునాయుడు



**గరుగుబిల్లి జనవరి 27 మేజర్ న్యూస్ :** మక్కువ మండలం శంబర గ్రామంలో నిర్వహిస్తున్న శంబర పోలమాంబ ఉత్సవంలో భాగంగా మంగళవారం అమ్మవారికి కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ జగదీశ్వరి సారె సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా శశీబర పోలమాంబ ఉత్సవమును నిర్వహిస్తున్న నేపథ్యంలో కృప నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వెళ్లి తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం తరఫున సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు(రాంబాబు), తోటపల్లి ట్రస్ట్ బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, తోటపల్లి ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడు,తోటపల్లి దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


**టెండరు నోటీసు (3వ పిలుపు) :: పాలకొండ నగర పంచాయితీ**

ఆర్.సి. నెం:582/2025/SCSP/ఇ1, తేది:27-01-2026

పాలకొండ నగర పంచాయితీ పరిధిలో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక నిధులతో రోడ్లు & కాలువలు నిర్మించు పనుల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి, పనుల సంఖ్య-5, అంచనా కాంట్రాక్టు విలువ రూ.24,85,975/-, బిడ్ డౌన్ లోడ్ ప్రారంభ తేది:28-01-2026 ఉ. గం.9.30, బిడ్ డౌన్ లోడ్ ఆఖరి తేది:03-02-2026 సా. గం.5.00, బిడ్ సమర్పించుటకు ముగింపు తేది:03-02-2026 సా. గం.5.05ని.లకు. ఇతర వివరములకు కాంటాక్ట్ నెం:98499 44722 కు సంప్రదించి తెలుసుకోవచ్చును.

కమిషనర్
పాలకొండ నగర పంచాయితీ

బాడంగి ఎంపీడీవో కార్యాలయంలో

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్



**బాడంగి, జనవరి 27 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళవారం ఎంఏఓ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఉత్పత్తి చేసిన కూరగాయలు, కాయకూరల స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు పాల్గొని ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఉత్పత్తి చేసిన తాజా కూరగాయలను కొనుగోలు చేశారు. మండల అడ్మిన్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి సూర్యప్రకాష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు లాభదాయకమని, రసాయన రహిత ఆహారం వినియోగం ప్రజల ఆరోగ్యానికి మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. రైతులు ఇలాంటి పద్ధతులను మరింత విస్తరించి, ప్రజలకు సహజ పద్ధతుల్లో పండించిన ఆహారాన్ని అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎఫ్ఎంటి వై.సత్యనారాయణ అధికారులు ఐసిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఈపిఎఫ్ కనీస పింఛను రూ.9 వేలు చెల్లించాలి




**నెల్లిమర్ల, జనవరి 26, మేజర్ న్యూస్ :** ఈపిఎఫ్ కనీస పింఛను రూ.9 వేలు ఇవ్వాలని ఈపిఎఫ్ పింఛను సంఘం నాయకులు మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో మంగళవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రయివేటు పరిశ్రమలో పనిచేసి ఉద్యోగవిరమణ చేసిన వారికీ 12 ఏళ్ల నుంచి అనేక ఆందోళనలు చేసినా మోడి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచక పోవడం దురదృష్టకరమని చెప్పారు. నేటి నుంచి నిర్వహిస్తున్న పార్లమెంట్ సమావేశాలలో ఈపిఎఫ్ పింఛను పెంపుపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 80 లక్షల మంది కార్పస్ ఫండ్ రూ.10 లక్షల కోట్లు ఈపిఎఫ్ ట్రస్టు వద్ద మూలుగుతున్నా పింఛను పెంపుదల చేయలేదని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కనకల పద్మనాభం, సుంకర సన్యాసిరావు, లెంక వెంకటప్పడు, కనకల కామరాజు పాల్గొన్నారు.

## శివాలయం నిర్మాణానికి రూ. 50 వేలు విరాళం



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** మోసూరు గ్రామంలో శివాలయం నిర్మాణం సందర్భంగా కొట్టక్కి గ్రామంలో క్రీ॥శే॥అప్పికొండ శ్రీరాములు నాయుడు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, మొసూరు గ్రామ పెద్దలకు రూ.50,000 విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో రామభద్రపురం జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, సర్పంచ్ అప్పికొండ అనురాధ, అప్పికొండ లక్షమునాయుడు, నిర్మలమ్మ, గ్రామ పెద్దలు అప్పికొండ గంగునాయుడు, కన్నం నాయుడు, వీరశీనాయుడు, మొసూరు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న అంగన్వాడీల సమ్మె : సిఐటియు



**బొబ్బిలి, జనవరి 27 (మేజర్ న్యూస్) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ క్రింది సమస్యల పరిష్కరించాలని ఫిబ్రవరి 12 సమ్మె చేపడుతున్నట్లు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బొబ్బిలి ప్రాజెక్టు నాయకురాలు బి.నిర్మల సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. శంకర్రావు సిడిపిఓ విజయలక్ష్మికి మంగళవారం సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ మేరకు ముఖ్యమైన డిమాండ్ లలో నాలుగు లేబర్ కోడ్ లు మరియు వాటి నియమాలను రద్దు చేయాలి, అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీలును కార్మికులకు గుర్తించి ట్రేడ్ యూనియన్ హక్కులను కల్పించాలి. అలాగే 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఐసిడిఎస్ ను సరైన మౌలిక సదుపాయాలు మంచి నాణ్యమైన ఆహారం సరైన ఫ్రీ స్కూల్ విద్య తో సంస్థగతికరించాలి, ఈసీసీఈ హక్కు కోసం చట్టం చేయాలి కోరారు. అంగన్వాడి వర్కర్లను గ్రేడ్ 3, హెల్పర్లను గ్రేడ్ 4 ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. 45, 46వ ఐఎల్‌సి సిఫార్సులు ప్రకారం స్కీం వర్కర్లకు కనీస వేతనాలు పెన్షన్ పిఎఫ్ ఈఎస్ఐ సామాజిక భద్రత సౌకర్యాలు అమలు చేయాలి,అంగన్వాడీలకు నెలకు 26 వేలు, కనీస వేతనాలు మరియు 10,000 కనెక్షన్ చెల్లించాలన్నారు రిటైర్ అయిన అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చట్టం అమలు చేయాలి కోరారు. ఐసిడిఎస్ ను ఏ రూపంలోనూ ప్రైవేటీకరించరాదు, ఎఫ్ ఆర్ ఎస్ యొక్క ఇ-కెవైసీ పేరుతో లబ్ధిదారులను తొలగించరాదు. డిజిటలైజేషన్ ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో అంగన్వాడి వర్కర్లు/హెల్పర్లను వేధించకూడదు, కాయగూరలు పోపులు గ్యాస్ కు డబ్బులు పెంచాలి. పై సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న ఈ సమ్మెలో అంగనవాడీలు సెంటర్లు మూసివేస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ శుద్ధ జలాలను అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**పూసపాటిరేగ, జనవరి 27 (మేజర్ న్యూస్) :** ప్రజల కనీస అవసరమైన త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తెలిపారు. పూసపాటిరేగ మండలం, చింతపల్లి పంచాయతీలో రూ.12 లక్షల వ్యయంతో మంజూరైన 3 నూతన త్రాగునీటి బోర్‌వెల్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే మాధవి మంగళవారం భూమి పూజ చేసి చేశారు. ఈ బోర్లు పెద్దూరు, నీలగెడ్డపేట, కొత్తూరు వీధుల్లో ఏర్పాటు చేయనున్నారు. గ్రామంలో గతంలో ఉన్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో నీటి సమస్య ఎదుర్కొన్న ప్రాంతాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేస్తున్నామని, వేసవి రాకముందే ఎక్కడా నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని అన్నారు. బోర్‌వెల్ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లు మరియు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చింతపల్లి గ్రామ ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష నేటితో సాకారమవుతోందని, ప్రజల మౌలిక అవసరాలపై తమ ప్రభుత్వం ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలలో డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా

**నెల్లిమర్ల, జనవరి 27, మేజర్ న్యూస్ :** వ్యాసరచన పోటీలలో నెల్లిమర్ల డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. రామనారాయణ వారధి-2026 నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విద్యార్థులు బహుమతులు సాధించారని ప్రిన్సిపాల్ కందుల రేఖ మంగళవారం వెల్లడించారు. కోడిబోయిన వేణు, జాలాది శాంతారావు టాపర్స్ గా నిలిచారు. కళాశాల స్థాయిలో రెల్లి నితిన్, ప్రథమ స్థానంలోనూ, ఎ.దినేష్, ద్వితీయ స్థానం, పి.అవినాష్ తృతీయ స్థానంలో నిలిచారు. జనవరి 26న రిపబ్లిక్ డే రోజు విజయనగరం రామనారాయణంలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు ఎన్. సి.ఎస్ గ్రూపు అధినేత చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశా. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్. కే.రేఖ, తెలుగు, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్. రమా గీతాదేవి, డి.మాధురిలు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.బి. అప్పారావు, ఐక్యూ ఎసి కోఆర్డినేటర్ జీ.వీ.ఎస్ జయపాల రావు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



# ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు




**చీపురుపల్లి జనవరి 27 (మేజర్ న్యూస్) :** ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకరరావు అన్నారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి వీడ్కోలు సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. పదేళ్ల పాటు చదివిన చదువుకి సార్థకత టెన్త్ ఫలితాలపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. విద్యార్థి దశనుండే మంచి అలవాట్లను అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా దేశానికి వెన్నుముక కావాలన్నారు. రాబోయే పరీక్ష కాలంలో చక్కగా చదువుకొని, పరీక్షలు బాగా రాయాలని ఆశీర్వదించారు. మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి కీలకమని రానున్న పది సంవత్సరాలు ఇష్టంతో కష్టపడి చదువుకుంటే మంచి ఫలితాలు సాధించి ఉన్నత అధికారులుగా ఎంపికయ్యే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీవో చొరవతో ఎట్టకేలకు ఉపాధి

## - పెరుగువాని చెరువులో దగ్గరుండి పనులు - సంతోషంలో చింతాడవలస కూలీలు



**మెంటాడ, జనవరి 27మేజర్ న్యూస్ :** సుమారు ఏడాది కాలంగా 'ఉపాధి'కి నోచని మండలంలోని చింతాడవలస ప్రజలు ఎంపీడీవో సుదర్శన్, ఏ పి ఓ చినప్పయ్య చొరవతో ఎట్టకేలకు పనులబాట పట్టారు. సంవత్సరం తర్వాత తొలిసారిగా మంగళవారం 150 మంది శ్రామికులు స్థానిక పెరుగువాని చెరువు పనులకు హాజరయ్యారు. చింతాడవలస ఫీల్డ్ అసిస్టెంట్ వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ స్థానికులు అప్పట్లో ఫిర్యాదు చేశారు.

దీనిపై విచారణ నిర్వహించిన అధికారులు ఫీల్డ్ అసిస్టెంటును విధులనుంచి తొలగించారు. అప్పట్నుంచి గ్రామంలో గొడవలు జరుగుతున్న నేపథ్యంలో ఉపాధి పనులను నిలిపివేశారు. అనేక మార్లు పనులు కల్పించాలని వేతనాదారులు అధికారులను కోరినా ఫలితం కానరాలేదు. దీంతో, వేతనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీవో వేతనదారులకు పనులు కల్పించాలని నిర్ణయించారు. స్థానిక పెరుగువాని చెరువులో మంగళవారం దగ్గరుండి పనులు జరిపించారు. ఏడాది తర్వాత పనులు ప్రారంభమవడంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చొరవచూపిన ఎంపీడీవో, ఏపిఓకు ధన్యవాదాలు తెలిపారు.

# జయతి ఉచిత పశు ఆరోగ్య శిబిరం

## పశు పోషకలకు రక్షణ : డాక్టర్ కె.వి.సతీష్ కుమార్



**మెంటాడ, జనవరి 27 (మేజర్ న్యూస్) :** మండలంలో పశు ఆరోగ్యం శిబిరాలు నిర్వహణ కార్యక్రమంలో భాగంగా మగళవారం పశు వైద్యాధికారి డాక్టర్. సతీష్ కుమార్ ఆద్వర్యంలో జయతి మరియు మెంటాడ గ్రామాల్లో పశువైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ, పశు పోషక ఖర్చులు తగ్గింపే లక్ష్యంగా జన్మభూమి తరహాలో అదే స్ఫూర్తితో ఈ ఏడాది జనవరి 19 నుంచి 31 వరకు మండలములో అన్ని గ్రామాలలో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పశు వైద్యాధికారి డాక్టరు. సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ వైద్య శిబిరాలలో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ, మందులు పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు తో పాటు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన సదస్సులు చేపట్టడం ఈ పశు ఆరోగ్య శిబిరాల ముఖ్య ఉద్దేశమని డాక్టర్. సతీష్ కుమార్ అన్నారు. రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన రైతులకు సూచించారు. మగళవారం జయతి, మెంటాడ గ్రామాల్లో నిర్వహించిన పశు ఆరోగ్య వైద్య శిబిరాలలో పశువులతో పాటు దూడలుకు నట్టల మందులు పట్టామని తెలిపారు. 84పశువులకు, లబ్ధిచేకుది. రెండు ఆవులుకు ఎద ఇంజక్షన్లు చేయడం జరిగిందన్నారు. అలాగే 12పశువులకు చూడు పరీక్షలు, 18పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు 84పశువులు కు నిర్వహించామన్నారు. 900 గొర్రెలకు స్లీప్ ఫాక్స్ టీకాలు, డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జయతిలో నిర్వహించిన పశు వైద్య శిబిరాలకు సర్పంచ్ బి.మహిశ్వరి ఎంపీటీసీ పొట్టింగి దుర్గ,అచ్యుతరావు మాజీ ఎంపిటీసి మన్నిపూరి రామచంద్రుడు ,సతీవాడ నారాయణయన రావు, గోపాల్ మిత్ర పిల్ల వెంకటేష్ ఖుష్ము లు అర్.మహేష్, బి.గణేష్ కె.శ్రీకాంత్ జి.రాజేష్ కె. అనిల్ ,సునీల్ ఆయా గ్రామాల రైతులు మీసాల రామకృష్ణ, తాంత్రాజు రాము నాయుడు, తదితర రైతులు పాల్గొన్నారు.

# వ్యక్తి యొక్క బాధ్యతను గుర్తు చేసేది ఓటు

## - అవంతిలో జాతీయ ఓటర్లు దినోత్సవం




**భోగాపురం, జనవరి 28, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ప్రతి యువ పౌరుడు ఓటు ద్వారా దేశాన్ని రూపొందించడంలో ప్రతి వ్యక్తి యొక్క బాధ్యతను గుర్తుచేస్తుందని తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.మురళీకృష్ణ అన్నారు. కళాశాలలో అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జాతీయ ఓటర్లు దినోత్సవ అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఎమ్ పవరింగ్ యంగ్ అండ్ ఫ్యూచర్ ఓటర్స్ అనే థీమ్‌తో ఈ కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా యువతను ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి మరియు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడానికి ప్రేరేపిస్తుందని విద్యాలందరిచేత ప్రతిజ్ఞ కార్యక్రమమును చేయించారు.

భారతదేశ పౌరులమైనందున, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన, శాంతియుతమైన ఎన్నికల గౌరవాన్ని పరిరక్షిస్తామన్నారు. కుల, మత, జాతి, వర్గ, భాష ఏ విధమైన ప్రలోభాలకు ప్రభావితం కాకుండా, నిర్భయంగా ప్రతి ఎన్నికలో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్ డా. ఏ. చంద్రశేఖర్, ఎన్.ఎస్.ఎస్. అధికారి డా. షరీఫ్, బేసిక్ సైన్స్ విభాగాధిపతి జె.ఆర్.జి పట్నాయక్, గొండు చిన్నయ్య, కిరణ్ కుమార్, ఆధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన



**తెర్లాం, జనవరి 27 (మేజర్ న్యూస్) :** జాతీయ పశు వైద్య అరోగ్య శిబిరాల్లో భాగంగా మంగళ వారం నంద బలగ కుసు మూరు గ్రామాలలో జరిగిన పశు వైద్య ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. మండల పశు వైద్య అధికారి డాక్టర్ జే. నరేంద్ర కుమార్ డాక్టర్ ఈ.అరుణ అధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరం లో సాధారణ చికిత్సలు 217 గర్భ కోశ వ్యాధి చికిత్సలు కోసం 65 పశువులకు కృత్రిమ గర్భధారణ 23 చూడి తనిఖీలు 25 పశువులకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు వేశారు. గొర్రెలకు దూడలకు నట్టల నివారణ మందులు వేశారు ఈ సందర్భంగా మొత్తం138 మంది పాడి రైతులకు లబ్ధి చేకూరింది. కార్య క్రమంలో వారితో పాటు ఏ.డి. డాక్టరు. బి. శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ లు ఆర్నేపల్లి శ్రీనివాస రావు తెంటు సింహాచలం ఎం..పి.టి.సి. అక్కేన నూకం నాయుడు గ్రామ పెద్దలు పశు వైద్య సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద వాసత్తు కరెంటు పోల్ మీద పడి మహిళ మృతి



**లక్క వరపు కోట జనవరి 27 (మేజర్ న్యూస్) :** మండలం లోని రంగా పురం గ్రామంలో చెట్టు కొమ్మ కరెంటు పోల్ పై విరిగి పడి ఆ దాటికి కరెంటు పోల్ విరిగి పోల్ క్రింద బట్టలు ఉతుకుతున్న అవాల అప్పల కొండ (57) అనే మహిళ మృతి చెందినట్లు ఎల్.కోట ఎస్ఐ నవీన్ పడాల్ తెలిపారు అయన తెలిపిన వివరాలు ప్రకారం మృతురాలు అప్పల కొండ ఉదయం తమ ఇంటి ముందు బట్టలు ఉతుకుతున్న సమయం లో ఈమె ఇంటికి దగ్గర లో ఈమె బావ చెట్టు నరకగా ఆ కొమ్మ అనుకోకుండా కరెంటు పోల్‌పై పడటంతో ఆ దాటికి అప్పల కొండ దగ్గరలో గల కరెంటు పోల్ విరిగి పోయి ఆమె పై పడటం తో తలకు గాయం అవడం తో ఆమెని అంబులెన్సులో ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లగా వైద్యులు ఆమెని పరీక్షించి మృతి చెంది నట్లు తెలిపారు అని మృతుడు అప్పల కొండ కుమారుడు అవాల ఎర్రి నాయుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అప్పల కొండ మృత దేహం పోస్ట్ మార్టం నిమిత్తం ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురి లో భద్ర పరిచి నట్లు ఎస్ఐ తెలిపారు. ఆకస్మికంగా జరిగిన ప్రమాదం వలన ఒకరి ప్రాణం పోవడంతో గ్రామంలో విశాద ఛాయలు అలము కొన్నాయి.

## ఉచిత సామూహిక సత్యనారాయణ వ్రతాలుకు భక్తులు పాల్గొనవచ్చు



**గుర్ల(గరివిడి) జనవరి27 (మేజర్ న్యూస్) :** ఈనెల 29న గరివిడి లో ఉన్న సూర్యా పీఠం నందు ఉచిత సామూహిక శ్రీ సత్యనారాయణ వ్రత మహోత్సవములు జరుపబడునని ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొన తరించవచ్చునని వేణు కోటి సూర్యనారాయణ శర్మ తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుండి వ్రత కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.సతాధిక యజ్ఞ యాగాదులు జరిగిన మహా శక్తి గల స్థలం 136 మంది సద్గురువులు విచ్చేసిన భవిత ప్రదేశం.ఈ ప్రదేశంలో లోక కళ్యాణార్ధము12 సంవత్సరములు యాగము,సార యాగము జరుగుతున్న సమయంలో శ్రీ సత్యనారాయణ వ్రత కార్యక్రమాలు జరిపించుచున్నామని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో పాల్గొవాలనుకున్న భక్తులు ఉదయం తొమ్మిది గంటల నుండి వ్రత కార్యక్రమం ప్రారంభం కానున్నాయని అన్నారు. ఉచిత సామూహిక శ్రీ సత్యనారాయణ వ్రత కార్యక్రమాన్నీ భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణకు సన్నాహాలు

### - డిప్యూటీ డీఈవో సుబ్బారావు



**రామభద్రపురం, జనవరి 27 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి డివిజన్ పరిధిలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ డీఈవో సుబ్బారావు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్విజిలేటర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. బొబ్బిలి డివిజన్ పరిధిలో 103 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. అలాగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించడానికి రూపొందించిన ప్రణాళిక సత్ఫలితాలను ఇస్తుందన్నారు. అలాగే ప్రతీ జిల్లా పరిషత్ హైస్కూల్కు జిల్లా స్థాయి ఆఫీసర్ను స్పెషల్ ఆఫీసర్గా నియమించి మోనటరింగ్ చేస్తున్నారని తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు ప్రతీరోజూ స్లిప్టెస్టులు పెట్టి అదేరోజు ఆన్లైన్లో పొందుపరుస్తున్నామని తెలి పారు. రాత్రివేళల్లో ప్రధానోపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే జిల్లాలోనే రామభద్రపురం హైస్కూల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని, ఇక్కడ మెరుగైన ఫలితాలు సాధించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో వివిధ పాఠ్యాంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం దమయంతి కూడా పాల్గొన్నారు.

## మండలపరిధిలో ఉత్తమ అధికారులుగా ఎంపికైన అధికారులకు అభినందనలు



**సీతానగరం జనవరి 27 (మేజర్ న్యూస్) :** 77వగణతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని పలువురూ అధికారులను ఉత్తమ అధికారులుగా ఎంపికచేసి సోమవారం నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి చేతులమీదుగాజిల్లాలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసాపత్రాలను తీసుకున్నారు. మండలంలో ప్రశంసా పత్రాలు పొందిన వారిలో మండల ప్రత్యేక అధికారయిన సివిల్ సప్లై డివిజనల్ మేనేజర్ కె.శ్రీనివాసరావు ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, మండల ఆయుష్ అధికారి తెర్లి హేమాక్షి, ఐసిడిఎస్ పిఓ రాజ్యలక్ష్మి, మండల సర్వేయర్ కె చంద్రశేఖర్, జోగమ్మపేట డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం వైస్ ప్రిన్సిపాల్ ఈశ్వర రావు, రామవరం పంచాయతీ కార్యదర్శి ఏ.శశిభూషణరావు, కోట సీతారాంపురం కార్యదర్శి కామేశ్వరరావు, పెదంకలాం విఆర్ఓ కద్రక అశ్విని, చినబోగిలి వ్యవసాయ సహాయకులు ఎం.గౌరీ, తహాసిల్దార్ కార్యాలయ ఆఫీస్ సబార్డినేట్ సూర్యకళ, పోలీస్ కానిస్టేబుల్ ప్రసాద్, పశు వైద్య ఏడి కార్యాలయం నుంచి పి. చినబాబులున్నారు.ఉత్తమ అధికారులుగా ఎంపికైన వారందనీ మండలస్థాయి, గ్రామస్థాయిఅధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు అభినందనలు తెలిపారు.

## బజారున పడ్డ భవన కార్మికుల బతుకులు..

**సీతానగరం 27 (మేజర్ న్యూస్) :** భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం తక్షణ ఆదుకోవాలని సిఐటియు నాయకులు జి, వెంకటరమణ, ఆర్, రాము, తోలాపు రమేష్ డిమాండ్ చేశారు ఈ మేరకు స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భవన నిర్మాణరంగం లో కార్మికులుగా పనిచేస్తున్న తాపీ మేస్త్రి,కార్పెంటర్,ప్లంబర్, రాడ్ బెండర్, ఎలక్ట్రిషన్, పెయింటర్ పనులతో పాటు హెల్పర్‌గా పనిచేస్తున్న వారితోపాటు ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులకు పనులు లేక గ్రామాల్లో బతకలేక వలసలు పోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన విలుబు ఇచ్చారు,గత ప్రభుత్వంలో జగనన్న కాలనీలు, సొంత స్థలంలో ఇంటి నిర్మాణపనులు తో పాటు సచివాలయాల నిర్మాణ పనులు జరగడంతో విరివిగా పనులు దొరికేవి, కానీ నేడు అలాంటి పరిస్థితి కానరావడం లేదని, అందుకు తాజా ఉదాహరణగా జియ్యమ్మ వలస మండలం,వనజ గ్రామంలో తన కుటుంబాన్ని పస్తులతో ఉంచలేక కుటుంబం యావత్తు ప్రాణాలు తీసుకున్న సంగతి తెలిసిందే.. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం భవన కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ బోర్డును పకడ్బందీగా అమలు చేయాలని, పనులు కల్పించి ఆదుకోవాలని, నిర్మాణరంగ మెటీరియల్ ధరలను నియంత్రించాలని తెలిపారు కావున ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ సమ్మెలో భవన నిర్మాణరంగ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు.

## ఉత్తమ సేవలు అందించిన మహిళా మణులకు అవార్డులు





**సీతంపేట, మేజర్ న్యూస్ :** సీతంపేట ఏజెన్సీలో ఉత్తమ సేవలు అందించిన ఇరువురు మహిళా మణులకు77వ గణతంత్ర వేదికలు సందర్భంగా సోమవారం జిల్లాకలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లకేంద్రంలో అవార్డులు అందుకు న్నారు. రీ సర్వే చేసిన గ్రామాలకు పట్టాదారు పుస్తకాలు పంపిణీలో తహసీల్దార్ శ్రీకన్యతో పాటు డిప్యూటి తహసీల్దార్ శ్రీవిద్య సేవలను జిల్లా యంత్రాంగం గుర్తించి అవార్డ్ అందజేశారు. అలాగే వెలుగు కార్యాలయంలో ఏపిఎంగా పనిచేస్తున్న కమల కుమారి మహిళా సంఘాలు బలోపేతానికి, ఇటీవల నారీ మణుల కు శిక్షణ కు కృషి చేసేందుకు తనవంతు పాత్ర పోషించారు.జిల్లయంత్రాంగం ఈమెకు అవార్డు అందించారు. ఇటు రెవెన్యూ సిబ్బంది, అటు వెలుగు సిబ్బంది శ్రీవిద్యను, కమల కుమారినీ అభినందించారు.

## బూర్జలో పొలంబడి



**సీతానగరం జనవరి 27 (మేజర్ న్యూస్) :** మండలం బూర్జ గ్రామం లో పొలంబడి కార్యక్రమం లో మొక్కజొన్న లో ఎరువులు యాజమాన్యం గురించి మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ రైతులకు వివరించారు. ఈ మేరకు రైతులతో మాట్లాడుతూ ఎకరానికి పంట విత్తుకునేటపుడు 45 కేజీల యూరియా , 50 కేజీల డిఏపి , కేజీల పొటాష్ వేసుకోవాలి..అలానే 30-35 రోజుల లో కేజీల యూరియా, 50-55 రోజులలో 45 కేజీల యూరియా, 25 కేజీల పొటాష్ వేసుకోవాలని ...అలానే జింక్ సల్ఫేట్ 20 కేజీల లను మూడు పంటలకొకసారి వేసుకోవాలని అలానే రైతులకు పంటలో గల పురుగులు మరియు తెగుళ్ల యొక్క యాజమాన్యం గురించి తెలిపే పాడి పంటలు పుస్తకాలు ప్రతి నెల రైతుల ఇంటికి వస్తాయి .దీని కోసం రైతులు సంవత్సరానికి 300 రూపాయలు చెల్లించాలని తెలియజేశారు. మామిడి పూత దశలో ఉన్నప్పుడు పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లయితే పూత విచ్చుకోవడమే కాకుండా ఆ పూత నుండి పిందె కట్టడానికి ఉపయోగపడుతుంది.. అని ఉద్యాన అధికారి వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతులు ఏ ఈ ఓ జగదీష్ వి ఏ ఏ వెటర్నరీ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## నేడు చిలకాం రోడ్డు పనులకు శంకుస్థాపన

**– శంకుస్థాపన చేయనున్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి – అరకు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్తిబాబు**

**– రహదారికి 96 లక్షలు నిధులు మంజూరు..ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు**



**గరుగుబిల్లి, జనవరి 27, మేజర్ న్యూస్ :** పార్వతీపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి పరిధిలోని మండలంలోని చిలకాం గ్రామంకు వెళ్లే రహదారి పనులకు కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు శంకుస్థాపన చేయనున్నారని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) అన్నారు.మండల పరిధిలోని చిలకాం గ్రామంలో మంగళవారం మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ(సత్తిబాబు) మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం చిలకాం రహదారి అభివృద్ధి నిమిత్తం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు దాదాపు 96 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.పార్వతీపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి నుంచి చిలకాం గ్రామానికి వెళ్లే దాదాపు కిలోమీటరు మేర రహదారి పూర్తి స్థాయిలో మరమ్మతులకు గురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్న విషయమును గడిచిన కొద్ది నెలల క్రితం అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ(సత్తి బాబు) కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వం విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకువెళ్లారు.పార్వతిపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి నుండి తారు రోడ్డు నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభానికి సంబంధించి బుధవారం కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ జగదీశ్వరి శంకుస్థాపన చేయనున్నారని అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తి బాబు), మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మలు తెలిపారు.

## వెలుగు ఆధ్వర్యంలో "ముస్తాబు"కార్యక్రమంపై ర్యాలీ

**– ఫ్యామిలీ"ముస్తాబు"ప్రతీ కుటుంబ బాధ్యత – వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు**

**– చేతులు కడుక్కునే కార్యక్రమం పక్కాగా అమలు కావాలి – చంద్రమోహన్,రామినాయుడు, లక్ష్మణరావు,మరియదాసు**



గరుగుబిల్లి, జనవరి 27 , మేజర్ న్యూస్:పాఠశాల స్థాయిలో ప్రవేశ పెట్టిన "ముస్తాబు" కార్యక్రమం విజయవంతమైన నేపథ్యంలో ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమంలో భాగంగా చేతులు కడుక్కునే కార్య క్రమం ప్రతీ ఇంటిలో పక్కాగా అమలు జరగాలని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు అన్నారు.మండల పరిధిలోని వెలుగు అయిదు క్లస్టర్ల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమంపై మహిళా సంఘాల సభ్యులతో ర్యాలీలతో పాటు సమావేశాలను నిర్వహించారు. ఈసందర్భంగా వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లా డుతూ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు, అదే విధంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి సూచనలు సలహాలు మేరకు గ్రామ పంచాయ తీల పరిధిలో ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమం విజయవంతంపై మహిళా సంఘాల సభ్యులతో సమావేశాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. కుటుంబమంతా ఆచ రించేలా "ఫ్యామిలీ ముస్తాబు" కార్య క్రమాన్ని తీసుకురావడం జరిగింద న్నారు. ఫ్యామిలీ ముస్తాబు" ప్రతీ కుటుంబ బాధ్యత అని, పిల్లలకు మంచి అలవాట్లను నేర్పించాలన్నా రు.గతంలో విజయవంతంగా నిర్వ హించిన 'గ్రామ ముస్తాబు' తరహా లోనే, ఇప్పుడు కుటుంబాల పురోగతి మరియు సాధికారత లక్ష్యంగా దీన్ని చేపడుతున్నట్లు ఏపీఎం అప్పల నాయుడు పేర్కొన్నారు.వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరుపతిరావు, బొంగు రామి నాయుడు,వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసులు మాట్లాడుతూ ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ప్రతి ఇంటిలో ఒక ఆచారంగా ఇది మారినప్పుడే మన పరిసరాలు, ఆరోగ్యం మెరుగుపడుతుందని అభిప్రాయ పడ్డారు.పరిసరాల పరిశుభ్రత, అలంకరణ క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఇంట్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణ హిత వస్తువులను వాడాలని, గాలిని శుద్ధి చేసే మొక్క లను ఇంట్లో ఉంచుకోవడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి వస్తువుకు ఒక నిర్ణీత స్థానాన్ని కేటాయించడం వల్ల ఇల్లు ఎప్పుడూ 'ముస్తాబు' చేసినట్లుగా అందంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుందన్నారు. పిల్లలకు చిన్ననాటి నుండే పరిశు భ్రత యొక్క ప్రాముఖ్యతను నేర్పిం చాలని, ఇంటి సభ్యులందరూ కలిసి వారంలో ఒక రోజును 'ముస్తాబు దినం'గా ప్రకటించుకుని ఇల్లంతా శుభ్రం చేసుకోవాలని సీసీ తిరుపతి రావు పిలుపునిచ్చారు. "మన ఇల్లు – మన బాధ్యత" అనే భావన ప్రతి ఒక్కరిలో రావాలని సిసి చందాన తిరుపతిరావు కోరారు. ఈకార్యక్రమంలో వెలుగు వివోఏలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ఘన స్వాగతం

– స్వాగతం పలికిన ఎంపీపీ రామారావు,సర్పంచ్ ఉరిటి నిర్మల – ప్రభుత్వ జగదీశ్వరికి సత్కరించిన ఎంపిపి రామారావు దంపతులు

**గరుగుబిల్లి, జనవరి 27, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన చిన శంబర పోలమాంబ జాతరకు హాజరైన కృప నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉ రిటి నిర్మలలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కురుపాం నియోజకవర్గశీ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ఎంపీపీ ఉరిటి రామారావుతోపాటు సర్పంచ్ ఉరిటి నిర్మల పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అదే విధంగా ప్రభుత్వ విప్ జగదీశ్వరి పోలమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ రామారావు స్వగృహంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని ఎంపీపీ ఉరిటి రామారావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మర్రాపు పురుషోత్తంనాయుడు, మరడాన తవిటినాయుడు, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు దొంకాడ రామకృష్ణ, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), కోలా రంజిత్ కుమార్, మండల టిడిపి కన్వీనర్ మరడాన నారాయణస్వామి, మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్, ఎడ్ల శ్రీనివాసరావు,నల్ల తిరుపతి నాయుడు, బోను చంద్రశేఖరరావు బాణాల సురేష్, మువ్వల సింహా చలంనాయుడు, అక్కేన రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలి : కాంగ్రెస్ పార్టీ డిమాండ్



**పార్వతీపురం రూరల్/సీతానగరం జనవరి 27 మేజర్ న్యూస్ :** మన్యం జిల్లాలో ఉపాధి పనులు చేపట్టాలి మునుపు జరిగిన పనులకు వేతన దారులకు బిల్లులు చెల్లించాలి బిల్లులు చెల్లింపులో జాప్యం ఎందుకు పేదల బతుకులతో ఆటలు వద్దు అని పార్వతీపురం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిన మోహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బచావో సంగ్రహ కార్యక్రమం విస్తృతంగా ప్రచారంలో భాగంగా పార్వతీపురం నియోజకవర్గంలో గల సంఘం వలస, లక్ష్మీపురం, జోగంపేట, ఇప్పలవలస, పాపమ్మ వలస, రావికోన,గ్రామపంచాయతీలలో మరికొన్ని గిరిజన గ్రామాలలో ఏ చోట పర్యటించిన గతంలో చేసిన ఉపాధి పనులకు ఇంకా బిల్లులు ఇవ్వలేదు అని వేతనదారులు వాపోయారు అని. ఉపాధి బిల్లులు చెల్లాంచాలంటే ప్రతి ఇంటికి 100 రూపాయల నుంచి 150 రూపాయలు పర్యవేక్షకులు అడుగుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. వేతన దారుల ఆవేదనను చూసి ఈ విషయాన్ని కలెక్టర్ గారికి తెలియ చేస్తానని గతంలో జరిగిన ఉపాధి పనికి డబ్బులు జమ అయ్యేటట్లు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టసరణ చేసిందని పాత చట్టాన్ని మార్చి జి రాంజీ వికసిత్ భారత్ చట్టాన్ని తీసుకువచ్చి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే పనిలో ఉందని ఉపాధి కార్మికులకు తెలియజేశారు నియోజకవర్గంలో ఏ గ్రామ పంచా యతీకి వెళ్లిన ఇదే సమస్య ఉపాధి కార్మికులు చెప్తుండటం ఆశ్చర్యం కలిగిస్తుందని విస్తు పోయారు ఉపాధి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ప్రతి గ్రామపర్యటనలో ఉపాధి వేతన దారులు చెబుతున్న సమస్యలను నోటిపై చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు వారికి మరియు సెంట్రల్ కాంగ్రెస్ పంచాయతీ రాజ్ కమిటీకి నివేదించినట్లు తెలియజేశారు కార్యక్రమంలో పార్వతీపురం సీతానగరం, బలిజిపేట మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకర్, జాగాన భాస్కరరావు, కలమట గణపతి రావు పార్వతిపురం మన్యం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలక రంజిత్ కుమార్, పట్ల సింగి రవికుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు పుచ్చల ప్రసాద్ తదితరులు గ్రామ సచివాలయ అధికారుల వద్దకు వెళ్లి కు ఉపాధి బిల్లుల వివరాలు తీసుకున్నారు ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఉపాధి వివరాలు సేకరిస్తామని తెలిపారు.

# చినబంటుపల్లి యూపీ పాఠశాలలో వార్షికోత్సవం



**మెరకముడిదాం జనవరి 27 మేజర్ న్యూస్ :** చినబంటుపల్లి పాఠశాల వార్షికోత్సవమును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్తి. రాంబాబు విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులతో కలసి ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఎంపీ యూపీ పాఠశాల చినబంటుపల్లి లో మంగళవారం ప్రధానోపాధ్యాయులు ఆల్తి. రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవం కన్నుల పండగగా జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆటల పోటీలు, వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు ఆల్తి. రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు మానసికోల్లాసం మెరుగుదలకు ఆటపాటలతో జరిపే ఈ కార్యక్రమం బహుళ ప్రయోజన కరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలు నిర్దేశించుటకు మార్గదర్శకత్వం వహించే ఉపాధ్యాయులు అందరూ కూడా తమ వంతు సహకారం విద్యార్థులకు అందించాలని కోరారు .విద్యార్థులు అందరూ ఐకమత్యంగా ఉండి భవిష్యత్తులో తాము ఏ విధంగా క్రమశిక్షణ గల పౌరులుగా తయారు కావాలో అన్నది వారే నిర్ణయించుకోవాలని సూచించారు.

ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంటిఎస్ఎస్ కబీర్ సత్య హరిచంద్ర నాటకంలో పద్యాలు ఆలపించారు. తెలుగు ఉపాధ్యాయులు గోపాల్ చక్కనైన నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమములో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. గణిత ఉపాధ్యాయులు రఘునాథరాజు, ఆంగ్ల ఉపాధ్యాయులు అప్పలనాయుడు, జీవశాం ఉపాధ్యాయని ప్రసన్నకుమారి, తెలుగు ఉపాధ్యాయులు గోపాల్, ఎస్జీటీలు శ్రీదేవి సూర్య కుమారి గౌరీశ్వరరావు పాల్గొన్నారు.

# కోనేరులో కలుషిత నీరు చేరితే భక్తులకు అనారోగ్య పాలయ్యే ప్రమాదం ఉంది



**గుర్ల,(గరివిడి) జనవరి 27 మేజర్ న్యూస్ :** మండలంలో శివరాం గ్రామంలో డ్రైనేజీ ద్వారా ప్రవహిస్తున్న కలుషిత నీటిని గ్రామ శివాలయంలోని పవిత్ర మంచినీటి కోనేరులోకి మళ్లించవద్దని కోరుతూ శివరాం గ్రామస్తులు గరివిడి మండల ఎంపీడీవో సుబ్రమణ్యం,తహసిల్దార్ బంగారు రాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం లో ఉన్న సమాచారం మేరకు గ్రామ సర్పంచ్ గవిడి శ్రీధర్, ఎంపీటీసీ గవిడి దాలి నాయుడు మాట్లాడుతూ,శివాలయ కోనేరులో కలుషిత నీరు చేరితే భక్తుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని, ఆలయ పవిత్రతకు భంగం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిత్ర సేవా సంఘ సభ్యులు, చీపురుపల్లి విశ్వ హిందూ కార్యకర్త మన్నెపూరి శ్రీనివాసరావు, శివరాం గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవగం సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాలకొండ (మేజర్ న్యూస్) :** మండలంలోని నవగం 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పాలకొండ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విష్ణుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్.డి.ఎస్.ఎస్ పథకం పనుల్లో భాగంగా 11 కేవీ నవగం టౌన్, రూరల్ ఫీడర్లకు ఇన్లైన్ పోల్స్ ఏర్పాటు మరియు ఫీడర్ సెగ్రిగేషన్ పనులు నిర్వహించనున్నారు. ఈ పనుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నవగం, అట్టలీ, బెజ్జి, వాటపగు, జంపర్కుట, గొట్ట మంగళాపురం, చిన్న మంగళాపురం, మల్లివీడు, అర్ధాలి తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనుల దృష్ట్యా వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# సిఆర్‌యంటీను సత్కరించిన జడ్పీహెచ్ఎస్ నర్సిపురం ఉపాధ్యాయులు



**పార్వతీపురం రూరల్ జనవరి 27 మేజర్ న్యూస్ మన్యం జిల్లా :** జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా ప్రతిభా పురస్కారం అందుకున్న సి ఆర్ యం టి సవరపు అనురాధను నర్సిపురం పంచాయతీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అనురాధను దుష్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియపరిచారు.

# చిన శంబర పోలమాంబ జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

- స్థానిక ఎస్ఐ షేక్ ఫక్రుద్దీన్ వెల్లడి
- జిల్లా ఎస్ పి మాధవ్ రెడ్డి సూచనల మేరకు బందోబస్తు
- ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు



**గరుగుబిల్లి, జనవరి 27, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో మంగళవారం జరిగిన చిన శంబర పోలమాంబ జాతరలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ఉండేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫక్రుద్దీన్ వెల్లడించారు. ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకొండ డిఎస్పి రాంబాబు, చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ టివి తిరుపతిరావు సూచనలు సలహాలు మేరకు మరుపెంట గ్రామంలో మంగళవారం జరిగిన చిన శంబర పోలమాంబ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. చిన శంబర పోలమాంబ జాతరకు మొక్కులు చెల్లించు కునేందుకు గరుగు బిల్లి మండలంతో పాటు పరిసర మండలాలు వీర ఘట్టం, వంగర, బలిజి పేట, జియమ్మ వలస, కురుపాం మండలాల పరిధి లోని ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడం జరిగిందన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేలా ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేయడంతో ఇబ్బందులకు గురికాకుండా అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని ఎస్ ఐ షేక్ ఫక్రుద్దీన్ సూచించారు. చిన శంబర పోలమాంబ జాతరకు వచ్చే భక్తులు సౌకర్యార్థం ఏర్పాటుచేసిన పార్కింగ్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన ప్రదేశాలలో కార్లు, బైకులు, ఆటోలను నిలుపుదల చేసేలా చర్యలు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. చిన శంబర పోలమాంబ జాతరలో ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ షేక్ ఫక్రుద్దీన్ తెలిపారు.

# 2026 - 2027 ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టిన

## : ముఖ్య కార్యనిర్వాహణాధికారి




**శ్రీకాకుళం, జనవరి 27, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరం నందు 2026 మరియు 2027 ఆర్థిక సంవత్సరం సంబంధించి జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ మరియు జడ్పీ సీఈఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశం శాసనసభ్యులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు మరియు వివిధ స్థాయి అధికారులతో జరిగింది. ఈ సందర్భంగా మొట్టమొదటిగా ఫస్ట్ స్టాండింగ్ కమిటీ సభ్యుల సమావేశంలో చర్చించిన అనంతరము 2026 - 2027 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి వార్షిక అంచనా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. జిల్లా పరిషత్ కి సంబంధించి వివిధ ఆదాయ మార్గాల ద్వారా 2025 - 2026 ఆర్థిక సంవత్సరంలో రూ. 1718 కోట్ల,85 లక్షల,20 వేల,770 రూపాయల సవరణ బడ్జెట్ ఆదాయమని, అందులో 1648 కోట్ల,67 లక్షల,29 వేల,256 రూపాయిలు ఖర్చు జరిగిందని, ముగింపు నిల్వ 70 కోట్ల 17 లక్షల 91వేల 514 రూపాయలుగా చూపించడం జరిగింది. మరియు 2026-27, వార్షిక అంచనా బడ్జెట్ లో ఆదాయం 1743 కోట్ల 35 లక్షల 73వేల 076 రూపాయలు అందులో వ్యయం 1671 కోట్ల 70 లక్షల 96 వేల 144 రూపాయలు అని ముగింపు నిల్వ 71 కోట్ల 64 లక్షల 76 వేల 932 మిగులు బడ్జెట్ అని తెలిపారు. జిల్లా పరిషత్ సాధారణ నిధుల రాబడులు సీనరైజ్, ద్వారా 2026 -27 సంవత్సరం బడ్జెట్ అంచనాలు 6 కోట్ల 20 లక్షల 99 వేల 700 అని, సర్ చార్జ్ ఆప్ స్టాంప్ డ్యూటీ, జిల్లా ప్రజా పరిషత్ వాటాగా 2026- 27 ఆర్థిక సంవత్సరం గాను అంచనా బడ్జెట్లో 57 లక్షల 10వేలు అని, మరియు నాలుగు రూపాయల తలసరి గ్రాంటు ద్వారా 2026- 27 సంవత్సరం గాను ఒక కోటి, 8 లక్షల, 69 వేల, 9 వందలని, అద్దెలు మరియు ఇతర ఆదాయ మార్గాల ద్వారా 2026 - 27 సంవత్సరం గాను 4,62,000 అంచనా బడ్జెట్లో ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ మాట్లాడుతూ గత గడిచిన ఐదు సంవత్సరాల నుండి వివిధ ఖర్చులకు సంబంధించి క్వార్టర్ వారిగా రికన్సీలేషన్ చూపించగలరా అని సంబంధిత శాఖల అధికారులను ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వము ప్రజా సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వమని ఆదాయం మరియు ఖర్చు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు సంబంధించిన రిపోర్టు ప్రజా ప్రతినిధులమైన మేము అడిగినప్పుడు చూపించవలసిన బాధ్యత ప్రతి ఒక్క అధికారిపై ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఎన్.ఆర్.జి.సి, హౌసింగ్ మరియు డి.ఆర్.డి.ఎ. అధికారులను ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వాటి ఖర్చుల వివరాలపై ప్రశ్నించారు. 2019-2024 మధ్య మంజూరు చేసిన ఇల్లుకు 50,000, 75000, మరియు లక్ష ఎస్సీ ఎస్టీ కేటగిరి వారిగా ఎంతమందికి అదనంగా ఇచ్చారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం త్వరలో పేదలకు రూరల్ లో మూడు సెంట్లు, అర్బన్ లో రెండు సెంట్లు ఇళ్ల స్థలం కేటాయించుటకు సిద్ధంగా ఉందని ఈ ప్రభుత్వం అందరి సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు పాటుపడే ప్రభుత్వమని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ, జడ్పి సీఈవో సత్యనారాయణ, ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్, నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు. రమణమూర్తి, డిసిసిబి చైర్మన శివ్వాల. సూర్యనారాయణ,జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు



**ఆమదాలవలస, జనవరి 27, మేజర్‌న్యూస్:** మొక్కజొన్న పంటలో వచ్చే తెగుళ్ల నివారణకు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆముదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాలవలస మండలం తొగరం గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు రబీ పంట సాగులపై పలు సూచనలు అందజేశారు. మొక్కజొన్న పంటలో పీక పురుగు/మొవ్వ తొలుచు పురుగును నివారణకు కార్బోఫ్యూరన్ 3జి గుళికలు మొవ్వలో వేయాలన్నారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు క్లోరాంత్రినిలిప్రోల్ 60 మి"లీ/ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. అనంతరం ముద్దాడ పేట గ్రామంలో ఈక్రాప్ నమోదును పరిశీలించారు. రబీ సీజన్లో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఈ క్రాప్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట పొలాల్లో వ్యవసాయ సిబ్బంది ద్వారా తప్పనిసరిగా ఈక్రాప్ వివరాలు నమోదుకు రైతులు సహకరించాలని సూచించారు. ఈ క్రాప్ వలన రైతులు కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు డి. నవ్య భార్గవి, రైతులు అన్నెపు రమణమూర్తి, అన్యపు రంగనాథం, సిహెచ్ భీష్మచార్యులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు



**ఆమదాలవలస, జనవరి 27, మేజర్‌న్యూస్:** బూర్జ మండలం కొల్లివలస గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయినట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం అసంపూర్తిగా ఉండడంతో జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి 10 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ద్వారా ప్రజలకు నిరంతరం సేవలు అందించేందుకు వీలు కలుగుతుందన్నారు.

## అండర్ పాసేజ్ బ్రిడ్జి వద్ద పారిశుధ్య పనులు



**పలాస, జనవరి 27, మేజర్‌న్యూస్:** పలాస మండలం కిష్టుపురం గ్రామం వద్ద ఉన్న రైల్వే అండర్ పాసేజ్ బ్రిడ్జి వద్ద చెత్త పేరుకు పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై కూటమి నాయకులు,రాష్ట్ర శీశయన సాధికారిత సంస్థ కమిటీ మెంబర్ బూర్లె క్రిష్టంరాజు తో పాటు గ్రామానికి చెందిన కొంత మంది సహకారంతో అక్కడ చెత్తను తొలగించి ఆ ప్రాంతంలో మంగళవారం పారిశుధ్య పనులు చేపట్టారు.ఈ సందర్భంగా క్రిష్ణంరాజు మాట్లాడుతూ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండాలని,దీనికి గ్రామస్తులు కూడా సహకరించాలని కోరారు.తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి గ్రామానికి ఉదయం వచ్చిన పారిశుధ్య వాహనానికి అందించాలని కోరారు.గ్రామం పరిశుభ్రంగా ఉంచుకుంటే గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. గ్రామంలో పారిశుధ్యపనులు చేపట్టినందుకు ఎంపిడిఓ కె.వసంత్ కుమార్ కూటమి నాయకులను అభినందించారు.

## కళింగవైశ్యులు అందరిని బీసీలో చేర్చాలి



**కోటబొమ్మాళి, జనవరి 27, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ఉన్న కళింగకోమటి వైశ్యులందరిని బీసీలో చేర్చాలని రాష్ట్ర కళింగకోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. మంగళవారం విజయవాడలోని టిడిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ శాఖామంత్రి ఎస్. సవితకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు వడ్డి వాసు, సెక్రటరీ గోపాలశెట్టి సత్యన్నారాయణ, కోశాధికారి కొత్తకోట నరసింహమూర్తి, రాష్ట్ర కళింగకోమటి సాధికారిక సభ్యులు కొత్తకోట శ్రీనివాస్, మరియు ఇతర సంఘ సభ్యులు ఉన్నారు.

## బిజెపి నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు



**కోటబొమ్మాళి, జనవరి 27, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నవీన్ కు హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన జిల్లా బీజేపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మెట్ట తిరుమల రావు అభినందనలు తెలిపారు. నబీన్ సమర్థమైన నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్త నుంచి జాతీయ అధ్యక్షుడి వరకు నిబిన్ ఎదిగారన్నారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగుకు నివారణకు పద్ధతులు

కోటబొమ్మాళి, జనవరి 27, మేజర్ న్యూస్: మొక్క జొన్న పంటలో కత్తెర పురుగుకు నివారణకు తీసుకోవాలసిన సస్యరక్షణ మరియు ఎరువుల యాజమాన్యం పై టెక్కలి వ్యవసాయ ఉప సంచాలకులు కె. జగన్మోహన్?రావు రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మండలంలో గల జీయన్నపేట గ్రామంలో మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు ఆద్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మొక్క జొన్న పంటకు ఎక్కువగా కత్తెర పురుగు ఉందని దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజిమేట్ మందును 100 గ్రాములు ఒక ఎకరాకు స్ప్రే చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే పొటాస్ లోప నివారణకు ఏం ఓ పి రెండు దఫాలుగా 30 కేజీలుం30 కేజీలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నంబాళ శ్రీనివాసరావు, ఎంపీటీసీ నంబాళ రాజశేఖర్, వీఏఏ ప్రవన్?కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## రిపబ్లిక్ డే విశిష్ట పురస్కార్ అవార్డులు



**మునగపాక, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామ రెవెన్యూ అధికారిగా పి సురేష్, తిమ్మరాజుపేట విఆర్ఓ ఏ దేవి, నాగులపల్లి గ్రామ రెవెన్యూ సర్వేయర్ వంశీ, లకు రిపబ్లిక్ డే సందర్భంగా విశిష్ట పురస్కార్ అవార్డులను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదగా అందుకున్నారు, వీరిని ఆర్డీవో ఎస్ కే అయేషా, తహసిల్దార్ పి సత్యనారాయణ, డిటి ఆర్ వి మురళీధర్ రావు, రిసర్వేడిటీ భరత్, సహచర ఉద్యోగ బృందాలు అభినందనలు తెలియజేశారు

## 29న తిమ్మరాజుపేట రామాలయం వార్షికోత్సవం



**మునగపాక, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో ఈనెల 29న లక్ష్మీవారం శ్రీ సీతారామ పట్టాభిషేక రామాలయం ప్రథమ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు, ఉదయం 6 గంటల నుంచి శ్రీ విఘ్నేశ్వర,శ్రీ సీతారామ పట్టాభిషేకం, శ్రీ కృష్ణ భగవానుల మూల విరాట్ విగ్రహాలకు సహస్ర పట్టాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్న సమారాధన, సాయంత్రం నాలుగు గంటలకు ఉత్సవ విగ్రహాలు గ్రామపురవీధుల్లో ఊరేగింపు, టీ శిరసపల్లి గ్రామ వీరభద్ర మహిళ సంఘం వారిచే సింహాద్రి అప్పన్న సేవ గరిడి, భారీ మందు గుండు సామగ్రితో,ఊరేగింపు, రాత్రి 9 గంటలకు అనకాపల్లి శ్రీ నటరాజ యువజన కళ నాట్యం మండలి వారిచే లక్ష్మణ గీత అను సాంఘిక నాటకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ నాటికకు ఆర్థిక సహాయం రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, నాగులపల్లి పిఏసిఎస్ సీఈవో మల్ల సోమచంద్ర నాయుడు( స్వామి), లక్ష్మీనారాయణ బ్రదర్స్, నువ్వుల సత్యారావు, బొడ్డేటి వెంకటరమణ బ్రదర్స్ వారి సహకారంతో ఈ సాంఘిక నాటకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## ఘనంగా వాడ్రాపల్లిలో వీరాంజనేయ తీర్థం

**- జిల్లాస్థాయి కోలాటం పోటీలు**

**మునగపాక, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో మంగళవారం శ్రీ వీరాంజనేయ తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు, తీర్థం సందర్భంగా జిల్లాస్థాయి కోలాటం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపారు, అలాగే ఈ జిల్లాస్థాయి కోలాటం పోటీలకు ముఖ్య ప్రోత్సాహకులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మల్ల రాజేష్=30,000/ రూపాయలు విరాళం అందజేశారని తెలిపారు, దీనిలో భాగంగా గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 10,000/ విరాళాధాత మల్ల కనుమ నాయుడు, గ్రామ వైసిపి అధ్యక్షుడు, మాజీ పారి పెల్లమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్, సెకండ్ ప్రైజ్ =8000/ విరాళా దాతలు ఎల్లపు చిన్నారి, ఆడారి అప్పలనాయుడు, థర్డ్ ప్రైజ్ =6000/ వీరాంజనేయ యూత్, ఫోర్త్ ప్రైజ్ విరాళాధాత ఆడారి బాలాజీ, గ్రామ టిడిపి శాఖ అధ్యక్షుడు, ఐదవ బహుమతి సూరిశెట్టి శివ గ్రామ జనసేన అధ్యక్షుడు, బహుమతి ప్రధానం చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపారు, అలాగే సాయంత్రం జరిగే జిల్లాస్థాయి కోలాటం పోటీలకు చిన్నారి-9573346060, అప్పలనాయుడు-9000850445, పాల్గొనే కోలాటం గ్రూపులు ఈ ఫోన్ నెంబర్ల లో సంప్రదించాలని కమిటీ సభ్యులు తెలిపారు

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన యువగళం యాత్రకు మూడేళ్లు

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ**



**మునగపాక, జనవరి 27, మేజర్‌న్యూస్:** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన 'యువగళం' పాదయాత్రకు మూడేళ్లు పూర్తయ్యాయని, ఇది ప్రజల సమస్యలకు స్వరం ఇచ్చి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశ చూపిన చారిత్రాత్మక ప్రయాణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు, యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమై, కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా ప్రజల హృదయాలను తాకిన సామాజిక ఉద్యమంగా నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు, యువత నుండి రైతుల వరకు, మహిళల నుండి కార్మికుల వరకు ప్రతి వర్గం సమస్యలను నేరుగా విన్న పాదయాత్రగా ఇది రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందని తెలిపారు.ఈ సందర్భంగా కర్రీ సాయికృష్ణ మాట్లాడుతూ, యువగళం పాదయాత్ర ప్రజల గుండెచప్పుడిగా మారిందని, అది ఒక నాయకుడి నడక మాత్రమే కాకుండా ప్రజల ఆశలు, ఆకాంక్షలు, బాధలు, భవిష్యత్తు కోసం చేసిన పోరాటమని, మూడేళ్లు గడిచినా ఆ స్వరం ఇంకా ప్రజల్లో ప్రతిధ్వనిస్తోందని అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శ్రీ నారా లోకేష్ వేల కిలోమీటర్లు నడిచి, వందలాది గ్రామాలు సందర్శించి, లక్షలాది మంది ప్రజలతో నేరుగా మమేకమయ్యారని చెప్పారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న వర్గాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని ప్రజా వేదికపై ఉంచిన అరుదైన రాజకీయ యాత్రగా ఇది గుర్తింపు పొందిందన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక పెద్ద కీలక మలుపుగా నిలిచిందని, ప్రజలతో నేరుగా మమేకమయ్యే నాయకత్వానికి ఇది కొత్త ప్రమాణంగా మారిందని సాయికృష్ణ పేర్కొన్నారు. నిరుద్యోగ యువత సమస్యలను వెలుగులోకి తెచ్చి ఉపాధి అవకాశాల కోసం పోరాడటం, రైతుల ఆర్థిక కష్టాలు మరియు పంటల సమస్యలపై గళమెత్తడం, మహిళల భద్రత మరియు స్వయం ఉపాధిపై చైతన్యం కల్పించడం వంటి అనేక కీలక అంశాలను ఈ యాత్ర ముందుకు తీసుకువచ్చిందని ఆయన వివరించారు. ప్రజల సమస్యలు కేవలం వినబడడమే కాకుండా, రాజకీయ అజెండాలో ప్రాధాన్యత దక్కేలా చేసిన మలుపుగా యువగళం నిలిచిందన్నారు. యువగళం కేవలం పాదయాత్ర మాత్రమే కాకుండా భావితరాల ఆశయాలకు ఇచ్చిన హామీ అని ఆయన అన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలతో మమేకమయ్యే నాయకత్వానికి కొత్త ప్రమాణంగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల మధ్య నడిచి వారి బాధలను పంచుకున్న నాయకుడిగా శ్రీ నారా లోకేష్ నమ్మకమైన ప్రజానాయకుడిగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారని కర్రీ సాయికృష్ణ తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండి వారి సమస్యల కోసం పోరాడవచ్చని యువగళం నిరూపించిందని, ఇది భవిష్యత్ రాజకీయాలకు మార్గదర్శి అని అన్నారు.

# ఎన్.సి.సి లో గవర్నర్ చేతుల మీదగా అవార్డు పొందిన కరణం రేవతి



**బుచ్చయ్యపేట, జనవరి 26, మేజర్‌న్యూస్:** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ లో కరణం రేవతి కు గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డు లభించింది. బుచ్చయ్యపేట మండలం లో అయితంపూడి గ్రామానికి చెందిన కరణం గణేష్, వెంకటి దంపతుల ద్వితీయ కుమార్తె కరణం రేవతి ఒకటవ తరగతి నుంచి నాలుగో తరగతి వరకు బుచ్చయ్యపేట సూర్యోదయ మోడల్ స్కూల్లో చదువుకొని ఏపీఆర్జేసీ ఎగ్జామ్స్ రాసి అచ్యుతాపురం లో ప్రభుత్వ రెసిడెన్సీ స్కూల్లో చదివి ట్రిబుల్ ఐటీ నూజివీడులో సీటు సాధించింది. అక్కడ ఆమె ఇంటర్ ఫస్టియర్ మరియు సెకండియర్ ఎన్.సి.సి లో బి సర్టిఫికెట్ పూర్తిచేసుకుని బీటెక్ ఫస్ట్ ఇయర్ లో సి సర్టిఫికెట్ అర్హత పొందింది. ఈ సి సర్టిఫికెట్ రెండు నెలల్లో పూర్తవుతున్న సందర్భంగా విజయవాడలో ప్రభుత్వం నిర్వహించిన రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ లో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కి రేవతి సీనియర్ ఆండర్ ఆఫీసర్ గా సెల్యూట్ చేసే అవకాశం లభించింది. రేవతి తల్లిదండ్రులు మిడిల్ క్లాస్ ఫ్యామిలీ గ్రామంలో చిన్న కిరాణా షాపు పెట్టుకొని ఉపాధి జీవిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు కరణం రేవతి ను అభినందించారు.

## ఘనంగా బొడ్డెడ అప్పలనాయుడు జన్మదిన వేడుకలు



**మునగపాక, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు జన్మదిన వేడుకలు ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కన్వీనర్ సుందరపు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ బొడ్డేడ అప్పలనాయుడు మిత్రమండలి ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు, కరోనాలో కాయగూరలు, గుడ్లు, బియ్యం, ప్రజలకు పంపిణీ, మెడికల్ క్యాంపు,సేవ చేయడం, వంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లో గుర్తింపు లభించిందని అని అన్నారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశు రాం, కాల్ దేగల సంధ్యా పరదేశి రావు, ఎల్లపు భాస్కరరావు, మొల్లేటి ఆనంద్, కోయిలాడ దశావతారం, సూరిశెట్టి శివాజీ, ఆడారి గణేష్, వేగి కాశి, బీసెట్టి మధు, తదితరులు పాల్గొన్నారు

## వడ్డాది లో మరిడి మాంబ భక్తులకు అన్నదానం



**బుచ్చయ్యపేట, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలో వడ్డాది పెద్దబజారు వీధిలో వెలసివున్న శ్రీ మరిడి మాంబ అమ్మవారి పాదాలు నాలగవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమ చీర జాకెట్ నైవేద్యాలతో పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు.టిడిపి సీనియర్ నేత దొండా గిరిబాబు, స్టేట్ గ్రంథాలయ పరిషత్ మెంబర్ సిరిగిరి శెట్టి శ్రీరామ్ మూర్తి, పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు, మాజీ ఉపసర్పంచ్ రెడ్డి శ్రీనివాసరావు,మండల తెలుగు యువత అధ్యక్షుడు సింగంపల్లి రమేష్, గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక అరకు ఉత్సవ్‌ను జయప్రదం చేయండి

## – కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపు




**అరకులోయ, జనవరి 27, మేజర్‌న్యూస్:** ప్రతిష్టాత్మక అరకు ఉత్సవ్ ను జయప్రదం చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని వరుసగా నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్న అరకు చలి ఉత్సవాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ అల్లూరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అమిత్ బర్దర్, పాడేరు డివిజనల్ రెవెన్యూ అధికారి ఎంవీఎస్. లోకేశ్వరరావు,పాడేరు డీఎస్పిలతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అరకు ఉత్సవ్ ప్రధాన వేదిక వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ మాట్లాడారు.అరకు ఫెస్టివల్ కు ప్రాధాన్యతనిచ్చి ఆదివాసులు,గిరిజన ప్రజాప్రతినిధులు,గిరిజన ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు,విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, కళాకారులు,పర్యాటకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు,ఆచార, వ్యవహారాలు ప్రతిబింబించేలా నిర్వహించనున్న అరకు ఉత్సవ్ ఈనెల 29వ తేదీ గురువారం నుంచి వచ్చే నెల 1వ తేదీ ఆదివారం వరకు జరుగుతాయన్నారు.ఈ ఉత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.ఇక్కడికి హెలికాప్టర్లో విచ్చేసే ముఖ్యమంత్రి చొంపి గ్రామంలో హోం స్టేలను, గిరిజన వంటకాలను,స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను,కారవాన్ టూరిజానికి సంబంధించిన బస్సును పరిశీలిస్తారని ఆయనే వివరించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రత్యేక ఆకర్షణగా స్టాల్స్, కారవాన్ వాహనాల ప్రదర్శనతోపాటు హార్ట్ ఎయిర్ బెలూన్,పారా గ్లైడింగ్ వంటివి ఏర్పాటు చేస్తున్నామన్నారు. పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో వివిధ రకాల మేలు జాతి పూల ప్రదర్శనతో పాటు పలు రకాల వినోదపరితమైన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.ఉత్సవాల్లో సైక్లింగ్, ట్రెక్కింగ్,మారథాన్ రన్, హెలికాప్టర్,బెలూన్ తదితర వంటివి ఏర్పాటు చేశామన్నారు.ఉత్సవాల్లో డ్రోన్ షో ఉండేలా చర్యలు తీసుకున్నట్టు ఆయన చెప్పారు.ప్రతిరోజు సాయంత్రం నుంచి రాత్రి 10 గంటల వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని,స్థానిక కళాకారులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కళాకారులు వచ్చి ప్రదర్శనలు ఇస్తారని, ప్రధాన వేదికల వద్ద నిర్వహించే కార్యక్రమాలకు ప్రముఖ సినీ కళాకారులను తీసుకువస్తున్నట్టు ఆయన చెప్పారు.సంగీత విభావరి కోసం సినీ గాయకులు, సంగీత దర్శకులను తీసుకొస్తున్నామన్నారు. శ్రేయాస్ మీడియాకు ఉత్సవ్ నిర్వహణ బాధ్యతలు అప్పగించామన్నారు.రాష్ట్ర కూటమి ప్రభుత్వం విశాఖ,అనకాపల్లి, అరకు ఉత్సవాలకు 8 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడించారు. అంతకుముందు కలెక్టర్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ,ఎస్పీ అమిత్ బర్దర్, ఆర్డీవో లోకేశ్వరరావు, డిఎస్పి, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# సీఎం హైడ్రో పవర్ ప్రాజెక్టు జీఓలు రద్దు చేశాకే అరకులో పర్యటించాలి



**అరకులోయ, జనవరి 27, మేజర్‌న్యూస్:** గిరిజనుల మనుగడకు ముప్పు తెచ్చి పెడుతున్న హైడ్రో పవర్ ప్రాజెక్టుల జీవోలను రద్దుచేసి ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతే ముఖ్యమంత్రి అరకులోయలో పర్యటించాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది.అరకు ఉత్సవాలను ప్రారంభించేందుకు విచ్చేస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు హైడ్రో పవర్ ప్రాజెక్టుల జీవోలు రద్దు చేయకుండా ఏజెన్సీలో పర్యటించడంలో అర్థం లేదని సంఘం పేర్కొంది.ఉద్యోగ, ఉపాధ్యాయ శతశాతం రిజర్వేషన్లపై ఎగ్జిక్యూటివ్ జారీ చేయాలని, ఆదివాసీ కాఫీ రైతులకు బెర్రీ బొర్రర్ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది.స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉత్సవాల ప్రారంభానికి వస్తున్న సందర్భంగా ప్రపంచ ప్రాఖ్యాతిగాంచిన అరకు కాఫీ పండిస్తున్న ఆదివాసి కాఫీ రైతులకు బెర్రీ బుర్రర్ నష్టపరిహారం తక్షణమే చెల్లించాలన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి,అరకులోయ, చింతపల్లి,జి కె వీధి మండలాల పరిధిలోగల గుజ్జెలి,చిట్టంవలస, పెదకోట,ఎర్రవరం,సీలేరు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 6100 మెగావాట్ల కరెంటు ఉత్పత్తి సామర్థ్యంతో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నవయుగ,అదాని ,శిరిడి సాయి ఎలక్ట్రికల్ కన్స్ట్రక్షన్,మెగా బడా కార్పొరేట్ కంపెనీలకు ఆదివాసి హక్కులు చట్టాలు ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందని ఆయన వివరించారు.హైడ్రోపారోజెక్ట్ నిర్మాణం జరిగితే 25 పంచాయితీలు 250 గ్రాములు సుమారు 60 వేల మంది ఆదివాసుల వేల ఎకరాల జిరాయితి అటవీ భూములు,కాఫీ తోటలు, వన్యప్రాణులు జల సమాధి అవుతాయని,ఈ మేరకు ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేసి ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మెగా డీఎస్సీలో ఆదివాసి ప్రాంతాల్లో నూటికి నూరు శాతం ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి గిరిజనులకు రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని, అయితే ఆ విషయంపై నేటికీ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయకపోవడం వల్ల మెగా డీఎస్సీలో సుమారు 4500 పోస్టులు ఆదివాసులు కోల్పోయారని, ఒక్క అల్లూరి జిల్లాలోనే 92% జీఓ పాధ్యాయ పోస్టులు నాన్ లోకల్ తోనే భర్తీ చేశారని, 2026 డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్నా నేపథ్యంలో టెట్ పరీక్షలు కూడా జరిగాయని, అయితే శత శాతం రిజర్వేషన్ ఉత్తర్వులు జారీ కాకపోవడం వల్ల ఆదివాసుల్లో తీవ్ర నిరసన స్పృహ పెరిగిందన్నారు. 2026 డీఎస్సీలో ఆదివాసీ యువతకు న్యాయం చేయాలనీ,కూటమి ప్రభుత్వం శతశాతం రిజర్వేషన్ల అమలు కోసం తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని, అప్పటి వరకు ఏజెన్సీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను జనరల్ డీఎస్సీ లో విలీనం చేయవద్దన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.బుజ్జిబాబు, మాజీ ఎంపిటిసి బురిడీ దశరథ్,మండల గిరిజన సంఘం నాయకులు మొద్దు, జగన్నాథం పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారికి సన్మానం



**డుంబ్రిగుడ, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండల విద్యాశాఖలో ఉత్తమ సేవలందిస్తూ రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎస్ సుందర్ రావుకు స్థానిక టిఆర్టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు సాలువ కప్పి సన్మాన కార్యక్రమం చేపట్టారు. మండల విద్యాభివృద్ధికి తాను చేసిన సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు అందజేసిన ఉన్నతాధికారులకు ఎంఈఓ ధన్యవాదాలు తెలిపారు. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎస్ అప్పలరాజు, ఆ సంఘం నాయకులు ఎం శ్రీనివాసరావు, నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయండి



**డుంబ్రిగుడ, జనవరి 27, మేజర్‌న్యూస్:** అరకులో ఈనెల 29న చలి ఉత్సవాలకు రానున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు,డు పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కిడారి భవన్లో తెలుగుదేశం పార్టీ మండల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గల 18 పంచాయతీ గ్రామ కమిటీ, పంచాయితీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీలు, ప్రజెంట్ నాయకులు, మండల నాయకులు, గ్రామ ఐక్య మహిళ సంఘాలు, యువతి యువకులు మండల ప్రజలు అందరూ అరకులోయ 29 గురువారంన జరగబోయే చలి ఉత్సవాలకు హాజరుకావాలని, చలి ఉత్సవంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రతి పంచాయతీలకు బస్సులు కూడా ఏర్పాటు చేస్తున్నారని, టిడిపి పంచాయతీ నాయకులు బాధ్యత వహించి ప్రజలకు రాకపోక బాధ్యతలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ప్రతినిధి గె న్ను, అరకు పార్లమెంట్ టి యు టి యు సి ప్రధాన కార్యదర్శి స్వామి, పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ సుబ్బారావు, అరకు మాజీ సర్పంచ్ వెంకట్రావు, సూపర్ ఎంపీటీసీ సింహాద్రి,పోతంగి పంచాయితీ అధ్యక్షులు భీమరాజు, బొంజి బాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కు ఉత్తమ జిల్లా టీం అవార్డు..






**నరసన్నపేట, జనవరి 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, స్వర్ణ ఆంధ్ర పి 4 కార్యక్రమం అమలులో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు, కేపీ ఐ కార్యకలాపాల ఫాలో అప్, ఇతర స్వర్ణ ఆంధ్ర విజన్-2047 సంబంధిత పనులకు గాను నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ -నరసన్నపేట నియోజకవర్గానికి జిల్లాలోని ఉత్తమ జట్టు అవార్డు లభించింది.జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్రశంసా పత్రము, మెరిట్ సర్టిఫికేట్ అందించారు. ఈ బృందానికి చైర్మన్ నియోజకవర్గ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రత్నాల ప్రసాద్, విద్యావేత్త లక్ష్మణ మూర్తి, యువ ప్రొఫెషనల్ విక్రమ్ సేన్, విజన్ స్టాఫ్ రఘు, శివ, సరిత, స్వాతి బాలకృష్ణ నాయకత్వం వహిస్తున్నారు.

# మండల వ్యవసాయ అధికారి మోహనరావుకు అవార్డు



**ఆమదాలవలస, జనవరి 27, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మెట్ట మోహనరావుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. మండలంలో వ్యవసాయ శాఖకు సంబంధించి రైతులకు ఉత్తమ సేవలు అందించడంలో ప్రతిభ చూపడంతో ఈ అవార్డును ప్రధానం చేశారు. రైతులకు వ్యవసాయంలో కావలసిన సూచనలు, సలహాలు అందించడంతోపాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు చేస్తున్న కృషికి ఫలితంగా ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. విధి నిర్వహణ అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఏవో మోహనరావు తెలిపారు. ఈ అవార్డు అందుకోవడం వలన మరిన్ని సేవలను ప్రజలకు సకాలంలో అందించేందుకు ఆస్కారం కలిగిందన్నారు. మోహనరావుకు అవార్డు రావడం పట్ల పలువురు అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు



**దేవరాపల్లి, జనవరి 27, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని స్కూళ్లలో 'మానవ విలువలు' అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో 135 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు మీడియంలో కైరళీ స్కూల్ విద్యార్థిని కె.త్రివేణి, కేజీబీవీ విద్యార్థిని ఎం.హైమ, కాశీపురం హైస్కూల్ విద్యార్థి లీలా కృష్ణ ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచారు. ఆంగ్ల మీడియంలో ప్రథమ, ద్వి తీయ, తృతీయ స్థానాలను ఎ. కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థినులు డి.గురు హేమలత, టి. ఉష, కైరళీ స్కూల్ విద్యార్థి కె.రోహిత్ సాధించారు. ఆయా స్కూళ్లలో విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. కాశీపురం హైస్కూల్లో హెచ్‌ఎం సుజాత, సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, సత్యసాయి సేవా సమితి ప్రతినిధి ఆదిరెడ్డి చినకన్నబాబు ప్రదానం చేశారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సహకాలు అందజేశారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల లో కానిస్టేబుల్ ధనరాజ్ కి అవార్డు



**మునగపాక, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వి ధనరాజుకి 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సినః చేతుల మీదగా ప్రతిభ అవార్డు అందజేశారు, ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు ఈ అవార్డు దక్కడం పట్ల ఎస్సై బి ప్రసాదరావు, ఏఎస్ఐ నూకేశ్వరరావు, దొర, మిగతా పోలీస్ బృందం రమణ, గణేష్, లీలా కృష్ణ, మూర్తి, తదితరులు అభినందించారు

## కొండకర్ల ఆవ ఉత్సవ్ పై అధికారులతో సమీక్ష సమావేశం



**అచ్చుతాపురం, జనవరి 27, మేజర్‌న్యూస్:** ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమీక్షలో పాల్గొన్న ,యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, అధికారులు. ఈ నెల 30.31 .తేదీల్లో జరగనున్న అనకాపల్లి ఉత్సవ్. భాగంగా.కొండకర్ల ఆవ, వివిధ కార్యక్రమాలు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహణ.మొదటిసారిగా నిర్వహించినున్న ఫ్లవర్ షో.ప్రత్యేక ఆకర్షణంగా నిలవనున్న క్రాకర్ షో. స్థానిక కళాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అధికారులు సమన్వయంతో పని చేయాలి.కొండకర్ల ఆవ ఉత్సవాలను విజయవంతం చేయాలి. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారు.

## మోసయ్యపేటలో ఘనంగా అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



**అచ్చుతాపురం, జనవరి 27, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం మోసయ్య పేట పంచాయతీ పరిధిలో అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవ సందర్భంగా భారీ స్థాయి అన్న సమారాధన కార్యక్రమం సర్పంచ్ పంచదారల పైడ్రాజు ఆధ్వర్యంలో పెద్దలు యువకులు సహకారంతో సుమారు3000 మంది భక్తులు ప్రసాదం స్వీకరించారు ఉదయం 6 గంటల నుంచి అభిఆంజనేయస్వామి భక్తులు పూజలతో వేకువజాము నుండి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈగల అప్పలనాయుడు దూళి వెంకీ నాయుడు ఈగల రమణ పంచదారల తాతబ్బాయి పంచదారల రాజు భక్తులు ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వాకపల్లి, తామరబ్బలో పశువైద్య శిబిరాలు



**దేవరాపల్లి, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలోని వాకపల్లి, తామరబ్బా గ్రామాలలో మంగళవారం పశు ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించారు. పశువైద్యాధికారులు జి. గాయత్రీ దేవి, కె. హెచ్. పి మంజూష రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. ఆయా గ్రామ సర్పంచులు, కూటమి నాయకులు ప్రారంభించిన వైద్య శిబిరాలలో పశువులు, దూడలకు నులిపురుగుల నివారణ చికిత్సలు నిర్వహించారు. గొర్రెలు, మేకలకు నులిపురుగుల నివారణ చర్యలు చేపట్టగా కోళ్లకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది దేవుడు నాయుడు, శ్రీను,దివ్య,గోపాలమిత్ర ఎర్ని బాబు, సాయికుమార్, త్రినాథ్, రవీంద్ర, మనోజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## మూతబడ్డ సిటీ యుపి స్కూల్




**దేవరాపల్లి, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలోని తెనుగుపూడి సిటీయుపి స్కూల్ మూసి వేసినట్లు ఆ పాఠశాల యాజమాని చప్పా శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పాఠశాలను 2009 సంవత్సరం నుంచి 2019-20 సంవత్సరం వరకు నిర్వహించి ఉన్నామని, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ గడువు ముగియడంతో రెన్యూవల్ కోసం ఇటీవల రెండు మూడు దఫాలు ప్రయత్నించిన ఆ సమయంలో కరోనా కారణంగా మా రిజిస్ట్రేషన్ రెన్యువల్ ను అధికారులు తిరస్కరించినట్లు తెలిపారు. నా ఆరోగ్యం కూడా సక్రమంగా లేకపోవడంతో స్కూల్ని సక్రమంగా నడపలేకపోయాను, సిటీయుపి స్కూల్ మూసివేయుటకు అధికారులు అనుమతి ఇప్పించవలసిందిగా కోరుతున్నానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ పాఠశాలలో ఇప్పటివరకు చదివిన పిల్లలకు, తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పీఎం జడ్పిహెచ్‌ఎస్ అచ్చుతాపురం పాఠశాల యందు ఘనంగా వార్షికోత్సవ దినోత్సవం



**అచ్చుతాపురం, జనవరి 27, మేజర్‌న్యూస్:** పి ఏం శ్రీ జడ్ పి హెచ్ ఎస్ అచ్చుతాపురం పాఠశాల యందు 27.1.26వ తేదీన ఘనంగా పాఠశాల వార్షిక దినోత్సవం జరిగింది మరియు సబ్జెక్టు ప్రదర్శన, అరట్స్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం పద్మావతి పాఠశాల ప్రగతి నివేదికను వివరిస్తూ 24 -25, సంవత్సరం ప్రగతిని తెలియజేశారు 25 -26 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు శత శాతం ఫలితాలు తీసుకురావాలని సూచించారు. 1 ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు పాఠశాలలో బోధించడం జరుగుతుందని తెలియజేశారు మరియుఎస్ ఏం సి కమిటీ సభ్యుల సహకారంతో పాఠశాల ముందుకు నడిపిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. పి ఏం శ్రీ లో భాగంగా పాఠశాలకు ఒక కంప్యూటర్ ల్యాబ్, ప్లే మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, శాంక్షన్ అయ్యాయని తెలియజేశారు మన పాఠశాలలో అన్ని సదుపాయాలు కల్పించడం జరిగినది అని తెలియజేశారు పాఠశాలలో సమగ్ర శిక్ష నుండి విద్యార్థులవృత్తి నైపుణ్యా మరియు మానసిక ఆరోగ్య నిమిత్తము ఒక కౌన్సిలర్ ని కూడా ఏర్పాటు చేయడం జరిగినది అని తెలియజేశారు. అచ్చుతాపురం పాఠశాలలో ప్రైవేటు పాఠశాలకు దీటుగా అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు గారు తెలియజేశారుఈ వేడుకలో సాంస్కృతిక ప్రదర్శన కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎక్స్ అసోసియేషన్ సభ్యులు,. ఎస్ ఏం సి సభ్యులు మరియు విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు.

## సోషల్ జస్టిస్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుల ను కలిసిన జిల్లా కమిటీ సభ్యులు



**ఎల్‌ఎన్ పేట/ హిరమండలం, జనవరి 27, మేజర్‌న్యూస్:** సోషల్ జస్టిస్ వెల్ఫేర్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా కమిటీ ప్రతినిధులు రాష్ట్ర ఉపాధ్యక్షులు జాషువా ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని సామాజిక న్యాయం, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు ఎదురవుతున్న సమస్యలను దాసువ దృష్టికి తీసుకెళ్లారు భూ సమస్యలు దళితులకు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాలను వివరించి వాటి పరిష్కారానికి కమిటీ మద్దతు కోరారు. సభ్యులు తెలిపిన సమస్యలపై రాష్ట్ర ఉపాధ్యక్షులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి సంబంధిత అధికారులు అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా సొసైటీ తరపున పూర్తి పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడంలో శ్రీకాకుళం జిల్లా కమిటీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రతినిధులు, జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు బలగ రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జామాన రామారావు జిల్లా ఇన్చార్జి కర్రీ అమ్మారావు, జిల్లా ఉపాధ్యక్షులు సామ హిరణ్య రావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ ముంజేటి రాము తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కార్మికుల సమ్మె వాయిదా



**అరకులోయ, జనవరి 27, మేజర్‌న్యూస్:** సమస్యలపై సమ్మె చేయాలని నిర్ణయించిన గిరిజన కార్మికుల సమ్మె తాత్కాలికంగా వాయిదా పడింది.సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని పాడేరు ఐటీడీఏ ఏపీఓ వెంకటేశ్వరరావు హామీ ఇవ్వడంతో కార్మికులు తాత్కాలిక ప్రాతిపదికన సమ్మెను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.అరకు చలి ఉత్సవాలు ప్రారంభమవుతున్న తరుణంలో సమ్మెకు పిలుపునివ్వడం భావ్యం కాదని ఐటీడీఏ అధికారులు చెప్పడంతో కార్మికులు సమ్మెను విరమించుకున్నారు. గిరిజన సంస్కృతి మ్యూజియం,పద్మాపురం ఉద్యానవన కేంద్రం, కొత్తవలస హెచ్ ఎన్ టి సి ఫారం కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత కొంతకాలంగా పోరాడుతున్నట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు విలేకరులకు తెలిపారు. అయితే పోరాటం చేస్తున్నప్పటికీ సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా సమస్యలు పెరుగుపోవడంతో ఈనెల 28వ తేదీ బుధవారం నుంచి సమ్మె బాట పట్టాలని కార్మికులు నిర్ణయం తీసుకున్నట్టు ఆయన చెప్పారు.ఈనెల 8వ తేదీన సమస్యలు పరిష్కారం కై ఐటీడీఏ ఉన్నతాధికారులకి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు.విలేకరుల సమావేశంలో ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దాడి రాజు, యూనియన్ సభ్యులు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## పీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం..






**నరసన్నపేట, జనవరి 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో భవిష్యత్తు విద్యను కొనసాగించాలని, తల్లిదండ్రుల ఆశయాలను ఆశలను నెరవేర్చేందుకు నిరంతరము శ్రమించాలని సూచించారు. రాబోయే 10వ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించాలన్నారు. ఉపాధ్యాయులందరూ ఉత్తమ విద్యార్థులుగా ఉండేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. 10వ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కుల సాధిస్తే నగదు బహుమతులు అందిస్తామని ప్రకటించారు. 595 మార్కుల సాధించిన విద్యార్థులకు తాను తన మిత్రబృందంతో కలిసి లక్ష రూపాయలు నగదు బహుమతి అందిస్తానని ఉపాధ్యాయులు సాయి శ్రీనివాస్ శర్మ ప్రకటించారు. విశ్రాంత ఉపాధ్యాయులు రామారావు ఇంగ్లీష్ అధికమార్కుల సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయలు బహుమతి అందిస్తానని ప్రకటించారు. అనంతరము విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకర్షించాయి. కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వెలమల కామేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్కు ముగ్గురు విద్యార్థులు..





**నరసన్నపేట, జనవరి 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కోట డిల్లేశ్వరరావు సౌత్ జోన్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్ కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత తెలియజేశారు. 27వ తేదీ నుండి వచ్చే నెల 5వ తేదీ వరకు మైసూర్లో జరగనున్న పోటీలలో అంబేద్కర్ యూనివర్సిటీ తరపున డిల్లేశ్వరరావు పాల్గొనున్నారు. డిల్లేశ్వరరావుకు పిడి భోగేశ్వరరావు, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు. నరసన్నపేట జ్ఞానజ్యోతి డిగ్రీ కళాశాల విద్యార్థులు కట్టి బోయిన గణేష్, కొర్ను థామస్ రామ్ కుమార్ సౌత్ జోన్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. తేదీ మంగళవారం జరిగిన సూపర్ నాకౌట్ టి20 మ్యాచ్లో ఎస్ డి ఎం యూనివర్సిటీ కర్ణాటక, అంబేద్కర్ యూనివర్సిటీ అంబేద్కర్ యూనివర్సిటీ ఆంధ్ర ప్రదేశ్ మధ్య జరిగే మ్యాచ్లో ంసఎయూనివర్సిటీ మొదటి ఇన్నింగ్స్ లో నిర్ణీత 20 ఓవర్లలో 117/6. చేయగా అంబేద్కర్ యూనివర్సిటీ 2 ఇన్నింగ్స్ 12 ఓవర్లలో 118/6 చేసి విజయం సాధించింది. వీరిని కళాశాల యాజమాన్యం అభినందించింది.

## చెమట చుక్కతో చరిత్ర సృష్టించిన యువగళం నికి మూడేళ్లు

**: సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి**



**సారవకోట, జనవరి 27, మేజర్‌న్యూస్:** జూన్ 27, 2026 ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసిన నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర ప్రారంభమై నేటికి (జనవరి 27) మూడేళ్లు పూర్తయింది,2023 జనవరి 27న కుప్పం'లో గడ్డపై ఒక యువకునిగా లోకేష్ వేసిన తొలి అడుగు.. కేవలం ఒక యాత్ర కాదు, రాష్ట్ర భవిష్యత్తును మార్చిన ఒక మహా సంకల్పమని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. ఒక్కడే మొదలయ్యాడు.. ప్రభంజనమయ్యాడు! నాడు అధికార పక్షం సృష్టించిన అడ్డంకులు, పెట్టిన అక్రమ కేసులు, చేసిన వ్యక్తిత్వహననం.. వేటికీ లోకేష్ వెరవలేదు. ఎండనక, వాననక 3,132 కిలోమీటర్ల మేర ఆయన సాగించిన సుదీర్ఘ ప్రయాణం రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే ఒక అద్భుతం. రాయలసీమలో 1,587 కి.మీ., దక్షిణ కోస్తాలో 1,028 కి.మీ., గోదావరి తీరాన 404 కి.మీ., ఉత్తరాంధ్రలో 113 కి.మీ. మేర సాగిన ఈ యాత్రలో లోకేష్ ప్రతి ఇంటి తలుపు తట్టారు, ప్రతి గుండె ధైర్యాన్ని నింపారన్నారు కత్తిరి. ప్రజాగళం – విజయగళం: యువతకు ఉపాధి, రైతులకు భరోసా, మహిళలకు రక్షణే లక్ష్యంగా సాగిన లోకేష్ సుడిగాలి పర్యటన 2024 ఎన్నికల్లో విపక్షాల కోటలను బద్దలు కొట్టింది. నాటి అరాచక పాలనను అంతమొందించి, ప్రజాస్వామ్య కూటమిని అధికారంలోకి తీసుకురావడంలో లోకేష్ ఒక 'మ్యాజిక్' చేశారు. తండ్రికి తగ్గ తనయుడిగా, తాతకు తగ్గ మనవడిగా తనలోని పరిణతిని, పోరాట పటిమను ప్రపంచానికి చాటిచెప్పారు. నేడు మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో డబుల్ ఇంజిన్లా దూసుకుపోతున్న లోకేష్ను చూసి రాష్ట్రం గర్విస్తోంది. మూడేళ్ల క్రితం కుప్పంలో మొదలైన ఆ 'యువగళం'.. నేడు సగర్వంగా 'విజయగళం' అయి రాష్ట్ర ప్రజల గుండెల్లో మారుమోగుతోందన్నా సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ.

## సీనియర్ జర్నలిస్ట్ ప్రసాదరావుకు డాక్టరేట్ ప్రధానం



**ఆమదాలవలస, జనవరి 27, మేజర్‌న్యూస్:** ఆమదాలవలసలో సీనియర్ జర్నలిస్టుగా గుర్తింపు పొందిన గురుగుబెల్లి ప్రసాదరావు డాక్టరేట్ ను అందుకున్నారు. మూడు దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిని సేవగా భావిస్తూ సమాజ హితమే లక్ష్యంగా నిరంతరం ప్రజల పక్షాన నిలిచిన ప్రసాదరావు? చేసిన పలు సేవా కార్యక్రమాలకు చేయూత సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, డే స్ప్రింగ్ ఇంటర్నెషనల్ యూనివర్సిటీ యు ఎస్ ఏ- ఇండియా వైస్ ఛాన్సర్ డాక్టర్ ఆమోస్, జేమ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వై. చిన్నారావు నేతృత్వంలో గౌరవ డాక్టర్ ను శ్రీకాకుళంలో ఉన్న కళింగభవన్ లో సి.ఆర్.పి.ఎఫ్ రాష్ట్ర కన్వీనరు జి.దామోదరరావు, గౌరవ డాక్టరే ట్స్, జాతీయ సేవారత్న అవార్డ్స్ పొందిన డాక్టర్ గురుగుబెల్లి రామమోహనరావుల సమక్షంలో డాక్టరేట్ అందించి ఘనంగా సన్మానించారు. ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆయన సేవలకు లభించిన ఈ గౌరవం పాత్రికేయ వర్గాల్లో హర్షాతిరేకాలకు దారితీసింది. గత 30 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న ప్రసాదరావు వార్తలకే పరిమితం కాకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ముఖ్యంగా ప్రజల హక్కులు, సమస్యలు, జీవన పోరాటాలను వెలుగులోకి తీసుకువచ్చిన ఆయన పేరు చిరస్థాయిగా నిలిచింది. బాధితుల తరపున ధైర్యంగా నిలబడి, నిజాయితీతో వార్తలను ప్రజల ముందుకు తీసుకు వెళ్లిన పాత్రికేయుడిగా ఆయన సేవలు అమూల్యమైనవిగా భావిస్తున్నారు. పాత్రికేయ వృత్తిలోకి అడుగుపెట్టిన అనేక మంది యువ జర్నలిస్టులకు మార్గదర్శకుడిగా, ప్రోత్సాహకుడిగా నిలుస్తూ, అందరి పాలిట కల్పవృక్షంలా అండగా ఉంటూ రావడం విశేషం. వృత్తి నిబద్ధత, విలువలు, నిజాయితీకి ప్రతీకగా నిలిచిన వ్యక్తిగా ప్రసాదరావు పాత్రికేయ లోకంలో విశేష గౌరవాన్ని పొందారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం కలింగ భవన్?లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఘనంగా సన్మా నించారు. పలువురు ప్రముఖులు, సీనియర్ పాత్రికేయులు, సేవా సంస్థల ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా, సమాజ సేవగా భావించి ముందుకు సాగుతున్న అరుదైన వ్యక్తుల్లో ప్రసాదరావు ఒకరు, ఆయన జీవితం యువ జర్న లిస్టులకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. సేవాభావంతో పాటు వృత్తి నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన గౌరవ డాక్టరేట్ పాత్రికేయ వృత్తి గౌరవాన్ని మరింత పెంచిందని ప్రసాదరావు అభిప్రాయపడ్డారు. సమాజం కోసం అంకితభావంతో పనిచేసే వారి సేవలను గుర్తించి సత్కరించడమే ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, గౌరవాన్ని పెంచిందని ప్రసాదరావు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## సత్యవరం ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం..



**నరసన్నపేట, జనవరి 27, మేజర్‌న్యూస్:** సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా విశ్రాంత డిఈఓ బలివాడ మల్లేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళీధర్ పాల్గొన్నారు. రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించేందుకు అవసరమైన సలహాలను, సూచనలు ప్రేరణాత్మక ఉపన్యాసాల ద్వారా బలివాడ మల్లేశ్వరరావు విద్యార్థులకు అందించారు. సత్యవరం ఉన్నత పాఠశాల నుండి ఎంతమంది విద్యార్థులు త్రిబుల్ ఐటీ లో సీట్లు సంపాదిస్తారో అందరికీ పదివేల చొప్పున అందిస్తానని ఎంపీపీ ఆరంగి మురళీధర్ ప్రకటించారు. అనంతరము సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఒకలా రత్నమాల, ఉపాధ్యాయులు కింజరాపు లక్ష్మణరావు, కేశవరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గొలుగొండ మండలం లింగంపేట పాఠశాలకు జాతీయస్థాయి గుర్తింపు

**– రాష్ట్రంలో 20 పాఠశాలలు ఉత్తమ పాఠశాలలుగా ఎంపిక చేయగా లింగంపేట స్కూలుకు అరుదైన అవకాశం – పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఉపాధ్యాయుడు రమణమూర్తి – రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ చే అవార్డు పొందిన రమణమూర్తి**






**నర్సీపట్నం, జనవరి 27, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయం ( ఎస్‌హెచ్‌విఆర్ ) పురస్కారాలకు రాష్ట్రంలో సుమారు 60 వేల పాఠశాలల నుండి దరఖాస్తులు పంపించగా కేవలం 20 పాఠశాలలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్రంలో ఎంపిక చేసిన 20 పాఠశాలలో అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, లింగంపేట ప్రాథమిక పాఠశాల రాష్ట్ర స్థాయిలో ఎంపికై, జాతీయస్థాయికి నామినేట్ చేయడం జరిగిందని అని పాఠశాల ఉపాధ్యాయుడు రమణమూర్తి తెలిపారు. లింగంపేట పాఠశాల అవార్డు కు ఎంపిక కావడంతో అధికారులు, గ్రామ ప్రజలు, మండల ఉపాధ్యాయులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు రావడం వెనుక ఉపాధ్యాయ సిబ్బంది యొక్క కృషి, మండల విద్యాశాఖ అధికారులు యొక్క ప్రోత్సాహం, గ్రామ ప్రజల సహకారం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రమణమూర్తి తెలిపారు. పాఠశాలలో ప్రధానంగా డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీస్, రన్నింగ్ వాటర్ ఫెసిలిటీస్, టాయిలెట్స్ నిర్వహణ వినియోగం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఏకో క్లబ్స్ ఏర్పాటు చేయడం ,రైన్ వాటర్ హార్వెస్టింగ్, ఇంకుడు గుంత, కంపోస్ట్ ద్వారా ఎరువులు తయారుచేసి మొక్కలకు వేయడం, వివిధ రకాల పండ్ల మొక్కలు అరటి, జామ, మామిడి, సపోటా, పనస, ఉసిరి మొదలైన పండ్ల మొక్కలు, న్యూట్రి మరియు కిచెన్ గార్డెన్ గార్డెన్స్ సంబంధించి గోంగూర, తోట కూర,బచ్చల కూర ,మునగ మొదలైన ఆకుకూరలు మొక్కల పెంచి పిల్లలకు చక్కని పోషకాహారం పట్ల అవగాహన కల్పించి పోషకాహారం అందించడం జరుగుతుంది. అలాగే ఆరోగ్యానికి సంబంధించి హ్యాండ్ వాష్ డే ఎలా చేయాలి అనేటువంటి వాటిపై కూడా అవగాహన ర్యాలీలు, ఏర్పాటు చేయడం, మెడికల్ సిబ్బందిచే ప్రత్యేకమైనటువంటి కౌన్సిలింగ్ ఇప్పించడం, తదితర కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించడం జరుగుతుంది అని వివరించారు . స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడానికి ఆయా ఎండిఎం సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, అందరినీ కోఆర్డినేట్ చేసి ఓ చక్కని ప్రణాళికా బద్ధంగా పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇలా చేయడం ద్వారా పాఠశాల అభివృద్ధిని గుర్తించినటువంటి రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు రాష్ట్రంలో ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరినీ సర్టిఫికెట్ ఇచ్చి దుస్సాలువాతో సత్కరించడం జరిగిందని వివరించారు. అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగింది అని అన్నారు. జాతీయ స్థాయిలో కూడా మా పాఠశాల ఎంపిక అవుతుందనే ఆశాభావం ఉందని అన్నారు. పాఠశాలను అభివృద్ధి చేయడంతో పాటు. అవార్డు రావడంతో స్కూల్ అభివృద్ధికి మరి ఎంతో బాధ్యత పెరిగిందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి బోధిస్తామని ప్రధానోపాధ్యాయులు రమణమూర్తి తెలియజేశారు. రాష్ట్రస్థాయి అవార్డు ఎంపిక చేసిన కలెక్టర్ గారికి. జిల్లా విద్యాశాఖ అధికారికి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ కు మండల విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రమణ మూర్తి కు తమ సొంత గ్రామమైన కంటారం గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు . ఉపాధ్యాయుడు వేంపాటి తలుపులు. మాజీ జడ్పిటిసి గాడి శ్రీరామ్ మూర్తి. గ్రామ పెద్దలు స్నేహితులు బంధువులు అభినందనలు తెలిపారు.

# ఎలమంచిలి నియోజకవర్గంలో డి ఎల్ ఎన్ వివాదం

**– ఎలమంచిలి కుటమి నాయకుల్లో ఎక్కడ చూసినా డిఎల్ అంటే ఎవరు అనే చర్చి జోరుగా జరుగుతున్నాయి – ఇంతకు డి ఎల్ ఎన్ అంటే ఎవరు? ఎవరు మనిషి – ఈయనకు కంపెనీలతో సంబంధం ఏమిటి అంటున్న కూటమి నాయకులు**







**అచ్చుతాపురం జనవరి 27 మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం – రాంబిల్లి సెజ్ ప్రాంతాల్లో అజమాయిషి ఎవరిది? దాసరి లక్ష్మీనారాయణ అలియాస్ డి ఎల్ ఎన్ ' ఎవరు? అధికారమా? అధికారం పేరుతో అడ్డగోలునా? ఎలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం--రాంబిల్లి పరిధిలోని సెజ్ కంపెనీల చుట్టూ దాసరి లక్ష్మీనారాయణ అలియాస్ 'డి ఎల్ ఎన్ అనే వ్యక్తిపై తీవ్ర చర్చ నడుస్తోంది. ప్రభుత్వ అధికారిగా గానీ, కూటమి పార్టీకి చెందిన అధికారిక నాయకుడిగా గానీ ఏ నియామక ఉత్తర్వులు లేకపోయినా, సెజ్ కంపెనీలు, కాంట్రాక్టర్లు, ఉద్యోగులపై పూర్తి అజమాయిషి చెలాయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల్లో అనుమానాలు -- అధికారిక హోదా ఉందా?స్థానిక నాయకులు, కార్యకర్తలు, పరిశ్రమ వర్గాలు ప్రశ్నిస్తున్న ప్రధాన అంశాలు ఇవే: డాల్ ప్రభుత్వంతో ఏ హోదాలో ఉన్నారు?సెజ్ కంపెనీలకు లైజనింగ్ అధికారిగా నియమించారా? ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండానే అధికారులపై ఒత్తిడి ఎలా? ఇవేవీ ఇప్పటివరకు బహిరంగంగా స్పష్టత ఇవ్వలేదన్నదే ప్రజల్లో అనుమానాలకు కారణమవుతోంది. అధికారులపై ఒత్తిళ్లా? సెజ్ ప్రాంతాల్లో ఉద్యోగాలు, కాంట్రాక్టులు, ప్రవేశాలు, పనుల కేటాయింపుల విషయంలో "డాల్ మాటే ఫైనల్" అన్న స్థాయిలో వ్యవహారం నడుస్తోందని స్థానికంగా గుసగుసలు కాకుండా బహిరంగ ఆరోపణలుగా మారాయి. నాయకుల ఆగ్రహంఅధికారిక హోదా లేని వ్యక్తిప్రభుత్వం పేరు చెప్పి అజమాయిషి చెలాయిస్తే అది ప్రజాస్వామ్యానికి ప్రమాదం" అంటూ స్థానిక నాయకులు తీవ్రంగాస్పందిస్తున్నారు.ప్రజల డిమాండ్ ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లయంత్రాంగం స్పందించి:డాల్ ఎవరు?ఏ హోదాలో ఉన్నారు?సెజ్ కంపెనీలతో సంబంధం ఏమిటి?అనే విషయాలపై స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.స్పష్టత లేనంత వరకూ సందేహాలే!అధికారిక ఆధారాలు లేకుండాప్రభుత్వం పేరు చెప్పి వ్యవహరిస్తేఅది చట్టవిరుద్ధమా? లేక రాజకీయ అండతో సాగుతున్న వ్యవహారమాఅన్న ప్రశ్న ఇప్పుడు ఎలమంచిలి నియోజకవర్గంలో హాట్‌టాపిక్‌గా మారింది.

## విద్యుత్తు శాఖ ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు





**దేవరాపల్లి, జనవరి 27, మేజర్‌న్యూస్:** జిల్లా ఏపీఈపీడీసీఎల్ సర్కిల్ ఆఫీస్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యుత్తు శాఖలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అనకాపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. దేవరాపల్లి మండలం విద్యుత్తుశాఖలో మండల సీనియర్ లైన్ మెన్ బి.రాము, జూనియర్ లైన్ మెన్ జిఆర్-2 లు బి.శంకరరావు(ఏ.కొత్తపల్లి), సిహెచ్. పైడితల్లి (వాకపల్లి), కె.కోటపాడు మండలం ఉత్తమ బెస్ట్ ఎంప్లాయ్ గా సీనియర్ ఉద్యోగి వారాడ అసిస్టెంట్ లైన్ మెన్ తోట అప్పారావు కు ప్రశంస పత్రాలను అందజేశారు. వీరికి తోటి సిబ్బంది, రెండు మండలాల విద్యుత్తుశాఖ ఏఈలు అభినందనలు తెలియజేశారు.

## కొండకర్ల ఆవలో స్పీకర్ అయ్యన్నపాత్రుడి పర్యటన

**– అనకాపల్లి ఉత్సవాలు సందర్భంగా ఆవవద్ద ఏర్పాట్లను స్పీకర్ కి వివరించిన ఎమ్మెల్యే సుందరపు**



**అచ్చుతాపురం, జనవరి 27, మేజర్‌న్యూస్:** రాష్ట్రప్రభత్వం చేపట్టిన మిషన్ పునర్వనం లో భాగంగా భారీ వృక్షాన్ని నాటిన అయ్యన్న అనకాపల్లి-అచ్యుతాపురం రహదారి విస్తరణలో తొలగించిన భారీ వృక్షాలను క్రేన్ సహాయంతో ఆవవద్దకు తరలింపు ఈ నెల 30, 31 తేదీల్లో జరిగే అనకాపల్లి ఉత్సవ్ ను విజయవంతం చేయాలని స్పీకర్ అయ్యన్న పిలుపు భారీ వృక్షాలకు తిరిగి ప్రాణం పోస్తున్న ఎమ్మెల్యే సుందరపుని అభినందించిన అయ్యన్న గతంలో అటవీశాఖ మంత్రిగా పనిచేసిన తనకు ఇలా భారీ వృక్షాన్ని నాటడం చాలా సంతోషాన్నిచ్చిందన్న అయ్యన్న కార్యక్రమంలోపాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయాకృష్ణన్ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి పార్టీల నాయకులు.

## విజయవంతమైన పశు వైద్య శిబిరం



**రావికమతం, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలో గుమ్మాలపాడు లో మంగళవారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామంలో పశువులకు నట్టల నివారణ, చూడి మందు పంపిణీ చేశారు. దాణాలో కలిపి వీటిని పశువులకు మేపాలని రైతులకు డాక్టర్ బాల తేజ సూచించారు.

# నారా లోకేష్ పాదయాత్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే మూడేళ్లు అయ్యింది

## - ఎలమంచిలి నియోజవర్గప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన యువగళం యాత్రకు మూడేళ్లు

## - తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజవర్గ యువ నాయకులు ప్రగడ రాజు అన్నారు



**అచ్చుతాపురం జనవరి 27 మేజర్‌న్యూస్:** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన 'యువగళం' పాదయాత్రకు మూడేళ్లు పూర్తయ్యాయని, ఇది ప్రజల సమస్యలకు స్వరం ఇచ్చి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశ చూపిన చారిత్రాత్మక ప్రయాణమని తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ యువ నాయకులు ప్రకటరాజు అన్నారు, యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమై, కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా ప్రజల హృదయాలను తాకిన సామాజిక ఉద్యమంగా నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు, యువత నుండి రైతుల వరకు, మహిళల నుండి కార్మికుల వరకు ప్రతి వర్గం సమస్యలను నేరుగా విన్న పాదయాత్రగా ఇది రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రగడ రాజు మాట్లాడుతూ, యువగళం పాదయాత్ర ప్రజల గుండెచప్పుడిగా మారిందని, అది ఒక నాయకుడి నడక మాత్రమే కాకుండా ప్రజల ఆశలు, ఆకాంక్షలు, బాధలు, భవిష్యత్తు కోసం చేసిన పోరాటమని, మూడేళ్లు గడిచినా ఆ స్వరం ఇంకా ప్రజల్లో ప్రతిధ్వనిస్తోందని అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ వేల కిలోమీటర్లు నడిచి, వందలాది గ్రామాలు సందర్శించి, లక్షలాది మంది ప్రజలతో నేరుగా మమేకమయ్యారని చెప్పారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న వర్గాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని ప్రజా వేదికపై ఉంచిన అరుదైన రాజకీయ యాత్రగా ఇది గుర్తింపు పొందిందన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక పెద్ద కీలక మలుపుగా నిలిచిందని, ప్రజలతో నేరుగా మమేకమయ్యే నాయకత్వానికి ఇది కొత్త ప్రమాణంగా మారిందని ప్రగడ రాజు పేర్కొన్నారు. నిరుద్యోగ యువత సమస్యలను వెలుగులోకి తెచ్చి ఉపాధి అవకాశాల కోసం పోరాడటం, రైతుల ఆర్థిక కష్టాలు మరియు పంటల సమస్యలపై గళమెత్తడం, మహిళల భద్రత మరియు స్వయం ఉపాధిపై చైతన్యం కల్పించడం వంటి అనేక కీలక అంశాలను ఈ యాత్ర ముందుకు తీసుకువచ్చిందని ఆయన వివరించారు. ప్రజల సమస్యలు కేవలం వినబడడమే కాకుండా, రాజకీయ అజెండాలో ప్రాధాన్యత దక్కేలా చేసిన మలుపుగా యువగళం నిలిచిందన్నారు. యువగళం కేవలం పాదయాత్ర మాత్రమే కాకుండా భావితరాల ఆశయాలకు ఇచ్చిన హామీ అని ఆయన అన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలతో మమేకమయ్యే నాయకత్వానికి కొత్త ప్రమాణంగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల మధ్య నడిచి వారి బాధలను పంచుకున్న నాయకుడిగా నారా లోకేష్ నమ్మకమైన ప్రజానాయకుడిగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారని ప్రగడ రాజు తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండి వారి సమస్యల కోసం పోరాడవచ్చని యువగళం నిరూపించిందని, ఇది భవిష్యత్ రాజకీయాలకు మార్గదర్శి అని అన్నారు. యువ నాయకులు ప్రగడ రాజు అచ్చుతాపురం జనవరి 27 మేజర్ న్యూస్. జనవరి 28 మేజర్ న్యూస్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన 'యువగళం' పాదయాత్రకు మూడేళు పూర్తయ్యాయని, ఇది ప్రజల సమస్యలకు స్వరం ఇచ్చి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశ చూపిన చారిత్రాత్మక ప్రయాణమని తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ యువ నాయకులు ప్రకటరాజు అన్నారు, యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమై, కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా ప్రజల హృదయాలను తాకిన సామాజిక ఉద్యమంగా నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు, యువత నుండి రైతుల వరకు, మహిళల నుండి కార్మికుల వరకు ప్రతి వర్గం సమస్యలను నేరుగా విన్న పాదయాత్రగా ఇది రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రగడ రాజు మాట్లాడుతూ, యువగళం పాదయాత్ర ప్రజల గుండెచప్పుడిగా మారిందని, అది ఒక నాయకుడి నడక మాత్రమే కాకుండా ప్రజల ఆశలు, ఆకాంక్షలు, బాధలు, భవిష్యత్తు కోసం చేసిన పోరాటమని, మూడేళ్లు గడిచినా ఆ స్వరం ఇంకా ప్రజల్లో ప్రతిధ్వనిస్తోందని అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ వేల కిలోమీటర్లు నడిచి, వందలాది గ్రామాలు సందర్శించి, లక్షలాది మంది ప్రజలతో నేరుగా మమేకమయ్యారని చెప్పారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న వర్గాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని ప్రజా వేదికపై ఉంచిన అరుదైన రాజకీయ యాత్రగా ఇది గుర్తింపు పొందిందన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక పెద్ద కీలక మలుపుగా నిలిచిందని, ప్రజలతో నేరుగా మమేకమయ్యే నాయకత్వానికి ఇది కొత్త ప్రమాణంగా మారిందని ప్రగడ రాజు పేర్కొన్నారు. నిరుద్యోగ యువత సమస్యలను వెలుగులోకి తెచ్చి ఉపాధి అవకాశాల కోసం పోరాడటం, రైతుల ఆర్థిక కష్టాలు మరియు పంటల సమస్యలపై గళమెత్తడం, మహిళల భద్రత మరియు స్వయం ఉపాధిపై చైతన్యం కల్పించడం వంటి అనేక కీలక అంశాలను ఈ యాత్ర ముందుకు తీసుకువచ్చిందని ఆయన వివరించారు. ప్రజల సమస్యలు కేవలం వినబడడమే కాకుండా, రాజకీయ అజెండాలో ప్రాధాన్యత దక్కేలా చేసిన మలుపుగా యువగళం నిలిచిందన్నారు. యువగళం కేవలం పాదయాత్ర మాత్రమే కాకుండా భావితరాల ఆశయాలకు ఇచ్చిన హామీ అని ఆయన అన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలతో మమేకమయ్యే నాయకత్వానికి కొత్త ప్రమాణంగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల మధ్య నడిచి వారి బాధలను పంచుకున్న నాయకుడిగా నారా లోకేష్ నమ్మకమైన ప్రజానాయకుడిగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారని ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకులుప్రగడ రాజు తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండి వారి సమస్యల కోసం పోరాడవచ్చని యువగళం నిరూపించిందని, ఇది భవిష్యత్ రాజకీయాలకు మార్గదర్శి అని అన్నారు.

# బీసీ సంక్షేమ మంత్రితో కార్పొరేషన్ చైర్మన్‌ల భేటీ...



**నరసన్నపేట, జనవరి 27, మేజర్‌న్యూస్:** గొల్లపూడి లో గల బిసి సంక్షేమ భవనములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి వెల్ఫేర్, చేనేత పరిశ్రమల శాఖామాత్యులు శ్రీమతి సవిత ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్ లతో ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీల యొక్క ఆర్థిక రాజకీయ సామాజికముగ,బలపరుచుటకు ఈ కార్పొరేషన్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం ప్రస్తుతం బీసి ల పై జరుగుతున్న కుల వివక్షత మరియు ఆస్తి ప్రాణ నష్టాలపై రక్షణ కల్పించడానికి పటిష్టమైన చట్టం తీసుకురావాలని దృఢమైన సంకల్పంతో ఉన్నారు , మరియు ఆదరణ 3 సందర్భముగా కార్పొరేషన్ చైర్మన్,లయొక్క సూచనలు సలహాలు తీసుకోవడమే కాకుండా, ప్రతిపక్ష వైసిపి పార్టీ చేస్తున్న నికృష్టమైన, నిరాధారమైన ఆరోపణలు కూడా సోషల్ మీడియాలో ఖండించమని వారు చేయని పనులు క్రెడిట్ చోరీగా అభివర్ణించుకుంటూ చేస్తున్న ఆరోపణలు తీవ్రంగా ఖండించి సోషల్ మీడియా ద్వారా ,వివిధ మద్యమాల ద్వారా ప్రజలకు వివరంగా క్షుణ్ణంగా ,18 నెలల పరిపాలనలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం, వాస్తవాలను దీటుగా ప్రజలలోకి తీసుకెళ్లమని కూడా కోరడమైనది,మరియు కార్పొరేషన్ చైర్మన్ ల యొక్క వారి బాగోగులు అనగా ప్రోటోకాల్ అమలు జరుగు విధానం పైన, ఇతర అంశాలు అనగా సామాజిక వర్గం చైర్మన్ ల యొక్క సూచనలు ఆర్థికంగా బలపడడానికి ఆదరణ పథకంలో వారికి కావలసిన పనిముట్లు మరియు యూనిట్ కాస్ట్ లో ఎలా ఉంటే ముఖ్యంగా వారికి ఉపయోగపడుతుంది అన్న దానిపైన సమీక్ష జరిపి ,బీసీల యొక్క భవిష్యత్తును ఈ రాష్ట్రంలో ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదలకు ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ ఈ కార్యక్రమంలో మంత్రితోసంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ ,డైరెక్టర్, ఇతర సిబ్బంది, ఇప్పటి వరకునియమించబడ అన్ని బిసి కులాల యొక్క చైర్మన్లు పాల్గొనడం జరిగింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు కూడా పాల్గొని కళింగకుటుంబ సభ్యులుకుకావలసిన మౌలిక సదుపాయాలు గూర్చి, వాటిని ఏ విధముగా అమలు చేస్తే వారికి సంక్షేమం జరుగుటకు తోడ్పడుతుంది అన్న విషయాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సవిత ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి కి తీసుకొని వెళ్లగలరని కోరడమైనది.

# చిన పాచిల హైస్కూల్లో ఉత్సాహంగా యానివర్స్ డే సెలబ్రేషన్స్



**రావికమతం, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలో చిన పాచిల హైస్కూల్లో మంగళవారం యానివర్స్ డే సెలబ్రేషన్స్ ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయురాలు విజయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు స్థాయి, అభివృద్ధి వివరించారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణతకు తీసుకుంటున్న జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పలు సైన్స్ ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోమటి శంకర్రావు, మండల అగ్రికల్చర్ అధికారి రమేష్ బాబు పేరెంట్స్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ను విడిచి వెళ్ళనున్న విద్యార్థులకు వీడ్కోలు తెలిపిన సహచర విద్యార్థులు



**రావికమతం, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలో మరుపాక మోడల్ స్కూల్లో మంగళవారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమం అత్యంత వేడుకగా జరిగింది. తమతో పాటు ఆరేళ్లు కలిసి చదువుకొని ఇంటర్ పరీక్షలు అనంతరం పాఠశాలను విడిచి వెళ్ళనున్న విద్యార్థులకు సహచర విద్యార్థులు బాధ తప్త హృదయంతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కాసెట్టి రాజు మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం తరువాత ఉన్నత స్థాయికి ఎదగి మోడల్ స్కూల్ కు పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల స్పెల్ బి పోటీలలో రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలిచిన విద్యార్థి చైతన్యను అభినందించారు. పాఠశాలకు ఒకరోజు కూడా మానివేయకుండా వచ్చిన విద్యార్థిని కి మేమెంటో ఇచ్చారు. ఆరు నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒక్కొక్క సెక్షన్కు ఇద్దరు చొప్పున ఉత్తమ విద్యార్థులకు అభినందిస్తూ షీల్డ్ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్య సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అడుగుకు మూడేళ్లు...



**శ్రీకాకుళం, జనవరి 27, మేజర్‌న్యూస్:** యువగళం పాదయాత్రలో తొలి అడుగు వేసి నేటికి మూడేళ్లయిన సందర్భంగా నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు రాష్ట్ర రాజకీయాలను శాసించిన బలమైన అడుగు అది అని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. 97 నియోజకవర్గాల్లో పాదయాత్ర సాగితే.. 90 చోట్ల విజయాన్ని కూటమి అభ్యర్థులు అందుకోవడం ఓ చరిత్రని నారా లోకేష్ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి వైపు నడుస్తున్నందుకు గర్వంగా ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.

## కొనసాగుతున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు



**కోటబొమ్మాళి, జనవరి 27, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వము రైతులు, పశు పపోషకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతిష్టాత్మకంగా ఈనెల 19 నుంచి 31 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా మంగళవారం మండలంలోని వాండ్రాడ, కొత్తపల్లి, నీలంపేట, సీతన్నపేట గ్రామాలలో పశువైద్యాధికారులు డాక్టర్ ఎల్.కిరణ్ కుమార్, డాక్టర్ ఎమ్.ప్రజ్ఞ చైతన్య పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. మొత్తంగా మండలములో సుమారు 67 పశువులకు సాధారణ చికిత్సలు, 20 పశువులకు గర్భకోశ చికిత్సలు, 16 చూడి పరీక్షలు, 1694 గొర్రెలకు మశూచి వ్యాధి నివారణా టీకాలు,3389 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు, 238 పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వబడ్డాయి. జ్వరము, జీర్ణ సమస్యలు, గాయాలు వంటి వాటికి చికిత్స చేస్తారు.పరాన్నజీవుల నియంత్రణకు డి వార్మింగ్ , అంటువ్యాధుల నుంచి రక్షణకు వ్యాక్సినేషన్, గర్భకోశ చికిత్సలు, పాల ఉత్పత్తి ,పోషణపై వైద్యుల సలహాలు, పశువుల సంరక్షణ, పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని కరపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల పశుసంవర్ధక సహాయకులయన శ్రీనివాసరావు, భూమిక , రాంబాబు , సురేష్ ఢ సుగుణ , సంచార వాహన సిబ్బంది డాక్టర్ శిరీష, రోహిత్, నారాయణ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## వ్యాసరచనలో ప్రతిభ చాటిన డిగ్రీ విద్యార్థులు..




**నరసన్నపేట, జనవరి 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు "రామాయణం – విద్య విలువలు" అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ఈ పోటీలను విజయనగరం జిల్లా రామనారాయణంలోని వాల్మీకి రామాయణ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ పూర్వపు అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లాలా లజపతిరాయ్ విద్యార్థులకు, బహుమతులను సర్టిఫికెట్లను అందజేశారు. నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రత్యేక బహుమతి, రామాయణ సాహిత్యాన్ని అందించారు. దీని పురస్కరించుకొని మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత విద్యార్థులను, సంస్థ నిర్వాహకులను, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అజీమ్ ప్రేమ్జీ యూనివర్సిటీకి పద్మావతి విద్యార్థి ఎంపిక..



**నరసన్నపేట, జనవరి 27, మేజర్‌న్యూస్:** పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థిని సిహెచ్. సాయి కోమల్ మాధవి విప్రో గ్రూపుకు చెందిన ప్రఖ్యాత అజీమ్ ప్రేమ్జీ యూనివర్సిటీలో బీఏ హానర్స్ డిగ్రీకి ఎంపికైందని కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. రాత పరీక్ష అనంతరం నిర్వహించిన ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరిగిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## దూకులపాడు పాఠశాలలో వార్షికోత్సవం...





**నరసన్నపేట, జనవరి 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దూకులపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు పిరమిడ్స్ ఆకారంలో సాహసోపేతమైన సమైక్య స్ఫూర్తిని రగిలించారు. విద్యార్థులు ఉత్సాహంగా డాన్సులు చేసి అందర్నీ ఆశ్చర్యపరిచిరి, దేశభక్తి గీతాలతో, ఉపన్యాసాలతో అందరిని మంత్రముగ్ధులను చేశారు. కార్యక్రమంలో రావాడ రోజా విద్యా కమిటీ చైర్మన్,ప్రధాన ఉపాధ్యాయులు కె వి రమణయ్య, పి. అప్పలనాయుడు, హాజార భాను బేగం హిందీ కె ప్రభావతి , డి కల్పన, పి త్రినాధ రావు , వి ప్రసాద్ తెలుగు ఉపాధ్యాయులు, దూకులపాడు గ్రామ సర్పంచ్ అల్లు అసిరి నాయుడు , గ్రామ పెద్దలు అల్లు అప్పన్న , చంద్ర రావు , విద్యా కమిటీ వైస్ చైర్మన్ వెలమల విశ్వనాథం, గ్రామ సచివాలయ సిబ్బంది , విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళ మరియు యువజన సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రాక్టికల్స్‌లో కొత్త ఒరవడి సృష్టిస్తున్న కోట సింహాచలం

**– ఫిజిక్స్‌లో ఫుల్ మార్కులే లక్ష్యంగా ప్రత్యేక శిక్షణా విధానం**



**కోటబొమ్మాళి, జనవరి 27, మేజర్‌న్యూస్:** స్థానిక వంశధార జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ ప్రాక్టికల్స్ లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సీనియర్ అధ్యాపకులు కోట సింహాచలం అమలు చేస్తున్న ప్రత్యేక శిక్షణా విధానం విద్యార్థుల్లో అపారమైన ఆనందం, ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది. ఎనిమిది మంది విద్యార్థులతో ఒక బ్యాచ్?గా విభజించి, ప్రతి విద్యార్థితో స్వయంగా ప్రాక్టి కల్స్ చేయిస్తూ, ఒక్కొక్కరి సందేహాన్ని అక్కడికక్కడే నివృత్తి చేస్తూ బోధిస్తున్న తీరు అందరికీ ఆదర్శంగా నిలు స్తోంది. పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రయోగాత్మక అవగాహన కల్పించడమే లక్ష్యంగా సాగుతున్న ఈ బోధన విధానం ఫలితాలను ఇస్తోంది.ఈ సందర్భంగా కోట సింహాచలం మాట్లాడుతూ... గత విద్యా సంవత్సరంలో సాధారణ విద్యార్థులలో 15 మందిలో 6 మంది విద్యార్థులు ఫిజిక్స్?లో శతశాతం (60కి 60 మార్కులు) సాధించడం తనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ విద్యా సంవత్సరంలో కనీసం 10 మందికి శతశాతం మార్కులు సాధింపజేయడమే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. గత ఏడాది ప్రథమ సంవత్స రంలో కూడా 15 మందికి 15 మంది ఉత్తీర్ణత సాధించి శత శాతం ఫలితాలు సాధించడం వంశధార జూనియర్ కళాశాల అధ్యాపక బృందం కృషికి నిద ర్శనమని ఆయన అన్నారు. నేటి రోజుల్లో అడ్మిషన్లు తెచ్చినవారే గొప్ప అధ్యాపకు లన్న భావనకు భిన్నంగా, 'సీనియర్లు సీనియర్లే' అన్న వాస్తవాన్ని వంశధార జూనియర్ కళాశాల నిరూపించిం దన్నారు. తెలివైన విద్యార్థు లకు చదువు చెప్పి మార్కులు తెప్పించడం గొప్ప కాదని, ఏమీ రాని విద్యార్థితో పరీక్షల్లో విజయం సాధించినప్పుడే గురువు గొప్పతనం తెలుస్తుం దన్నది వంశధార విద్యాసంస్థ రుజువు చేస్తోందనిసింహాచలం స్పష్టం చేశారు. ఈ విజయాల వెనుక సంస్థ వ్యవస్థాపకులు చింతాడ అనురుద్రుడు అం దించిన ప్రోత్సాహం ముఖ్య కారణమని తెలిపారు.నేటి ప్రైవేట్ విద్యా రంగంలో పెద్ద పెద్ద బనార్లు, ఫ్లెక్సీలు, మైక్ సెట్ల వలె ఆర్భాటం లేకుండానే, డాంబికాలు పలకకుండా ఎటువంటి ఆర్భాటాలు లేకుండా శత శాతం ఫలితాలు చూపిస్తున్న సంస్థగా కోటబొ మ్మాళి వంశ ధార జూనియర్ కళాశాల నిలుస్తోందని ఆయన అన్నారు."గురువుల కృషే విద్యార్థి విజయానికి బాట" అనే నానుడికి నిలువెత్తు నిద ర్శనంగా వంశధార జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న బోధన విధానాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షాతిరేకాలతో అభినందిస్తున్నారు.

## టాప్ టెన్ విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ గోల్డెన్ స్టార్ అవార్డ్స్ అందజేత




**సంతబొమ్మాళి, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సౌజన్యంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్, ఫార్మటివ్ అస్సెస్మెంట్ టాప్ టెన్ విద్యార్థులకు తరగతి వారీగా గోల్డెన్ స్టార్ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించారు . చైర్మన్ షేక్ చాంద్ పాషా బహుమతులు మరియు ప్రశంసా పత్రములు కు కావలిసిన మొత్తము 13000 అందజేశారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉన్నప్పుడే మంచిగా చదువుకోగలుగుతారనే ఉద్దేశంతో బిగ్ హెల్ప్ సంస్థ స్పోర్ట్స్ ప్రైసెస్, మెరిట్ అవార్డ్స్ పంపిణీ చేశారు . అలాగే ఎఫ్ ఏ-3 లో 60% పైన మార్కులు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు త్రిభాష డిక్షనరీలు, తెలుగు వ్యాకరణం పుస్తకాలు అందజేశారు. వేదిక నిర్మాణానికి 5.5 లక్షలు వ్యయం కు బిగ్ హెల్ప్ దేవి సీ ఫుడ్స్, తో పాటు 1978 పదవ తరగతి విద్యార్థులు బృందం, నారాయణ కమలం, శ్రీలక్ష్మి, వైకుంఠరావు సహకారం అందించినట్టు చైర్మన్ రాజా తెలిపారు.అందరికీ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ చైర్మన్ సివి రాజా, మాజీ ఎంపీపీ కర్రి విష్ణుమూర్తి, వైకుంఠం మాస్టర్, గిరి మాస్టర్, ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, ప్రాజెక్ట్ డైరెక్టర్ జయ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి నగేష్ కుటుంబానికి న్యాయం చేయాలి

**– ఎం.ఎల్.సి దువ్వాడ శ్రీనివాస్**



**పలాస, జనవరి 27, మేజర్‌న్యూస్:** గడిచిన కొన్ని సంవత్సరాల క్రితం అనుమానాస్పదంగా మరణించన ఇంజనీరింగ్ విద్యార్థి మువ్వల నగేష్ కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు గ్రామానికి చెందిన మృతుడు మువ్వల నగేష్ కుటుంబ సభ్యులకు జరిగిన అన్యాయం పట్ల ఇటీవల కాలంలో జరుగుతున్న ధర్నాలకు ఎం ఎల్ సి దువ్వాడ శ్రీనివాస్ స్పందించారు. తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ మంగళవారం వారి కుటుంబ సభ్యులను కలుసుకొని 25 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎం ఎల్ సి శ్రీనివాస్ మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులకు భరోసాగా శాసన మండలి లో మీకు జరిగిన అన్యాయం పట్ల ప్రశ్నిస్తానని,గడిచిన కాలంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజులలోగా న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చి ఆ కుటుంబ సభ్యులకు న్యాయం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో దువ్వాడ శ్రీధర్ (బాబా),కూన హేమాచలం,నవీన్ చౌదరి, రామ్ నరేష్ జినగ,అనిల్,వినోద్,గ్రామస్తులు,ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 31న గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవం

**- ఈ ఏడాది నుంచి గవరపాలెం గైరమ్మ జాతర వారోత్సవాలే**

**- 30 స్టేజీ ప్రోగ్రాములు, ఐదు నేల వేషాలతో మహోత్సవం**

**- జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ ఆహ్వానం**



**అనకాపల్లి, జనవరి 27, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఈ నెల 31న శనివారం జరిగే గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు పిలుపునిచ్చారు. చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ లోని ప్రైవేట్ హాల్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ ఉత్సవంలో దాదాపు 35 స్టేజి ప్రోగ్రాములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏడాది ఏకరాత్రి ఉత్సవంగా పేరొందిన ఈ వేడుకను వారోత్సవాలుగా ఈ ఏడాది నుంచి మలుస్తున్నామని అందులో భాగంగా గడచిన 26వ తేదీన ఇప్పటికే పెద్ద ఎత్తున, బుద్ధ ఉషశ్రీ ఆధ్వర్యంలో 36 ఐటీ అండ్ నాన్ ఐటీ కంపెనీలతో నిరుద్యోగ యువతీయువకుల కోసం జాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. 600 మంది యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా 220 మందికి వెంటనే ఆఫర్ లెటర్లు కూడా అందజేయడం జరిగిందని, మిగిలిన వారికి వారం, పది రోజుల్లో ఆఫర్ లేటర్లు వస్తాయని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. 28వ తేది బుధవారం పెద్ద ఎత్తున అమ్మవారికి సారే ఊరేగింపు కనీవిని ఎరుగని రీతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. వేల్పులవీధి, కుంచావారి, గవరపాలెం ప్రాంతాల ఆపడుచులు ఈ సందర్భంగా పిండి వంటలు చేసి భారీ ఊరెగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పిస్తారని అన్నారు. 29న గురువారం పెద్ద ఎత్తున కిమ్స్ ఐకాన్ వారిచే మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజల సౌకర్యార్థం ఎమర్జెన్సీ హెల్త్ సెంటర్, ఒక అంబులెన్స్ ను కూడా అత్యవసర పరిస్థితుల కోసం అందుబాటులో ఉంచుతున్నామన్నారు. మనోహర్ నాయుడు విగ్రహం వద్ద శుక్రవారం తీర్థం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల కోసం ఆటల పరికరాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే 31న గౌరీ పరమేశ్వరల ఉత్సవం సందర్భంగా ఆడపడుచులకు శనివారం పరమేశ్వరి పార్క్ జంక్షన్లో ఉత్తరాంధ్ర స్థాయి ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే రోజు రాత్రి పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు, భారీ కలకత్తా లైటింగ్ లతో జాతర నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం మెయిన్ రోడ్ లోనే రింగ్ రోడ్ జంక్షన్లో భారీ ఎత్తున బాణాసంచా ప్రదర్శన జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు జానపద నృత్యాలు, నేల వేషాలతో అమ్మవారిని మేళతాళాలతో ఊరేగించడం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ గవరపాలెం గౌరీ పరమేశ్వరుల వారోత్సవాలను, ఉత్సవాలను తిలకించి జయప్రదం చేయాలని అప్పారావు నాయుడు కోరారు. అనంతరం ఉత్సవ వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. కొణతాల మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి లుపివి రమణ, దాడి కృష్ణ, పీవీ సత్యనారాయణ, సూరిశెట్టి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదంలో చట్టం అతిక్రమించిన వ్యక్తి అరెస్ట్



**కశింకోట(అనకాపల్లి), జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలోని మోసయ్యపేట గ్రామంలో అన్న - తమ్ముడు మధ్య భూ వివాదానికి సంబంధించి ఈనెల 19వ తేదీన ఘర్షణ ఘటన జరగగా, దీనిపై తేదీ 21న కశింకోట పోలీస్ స్టేషన్?లో కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ అల్లు స్వామినాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం విచారణ చేపట్టిన పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని గొడవకు పాల్పడిన మడిపి రాముని అరెస్ట్ చేశారు. నిందితుడిని 12వ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (ఏజేఎఫ్ సీఎం)కోర్టు ముందు హాజరుపరచగా, గౌరవ న్యాయమూర్తి 14 రోజుల న్యాయ రిమాండ్ విధించారు. భూ వివాదాల పేరుతో ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి గొడవలు, బెదిరింపులు లేదా హింసకు పాల్పడితే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని కశింకోట పోలీసులు హెచ్చరించారు. ప్రజలు భూ సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధ మార్గాలను మాత్రమే అనుసరించాలని, ప్రతి శనివారం కశింకోట మండల ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే మండల లెవిల్ కో-అర్డినేషన్ కమిటీ (ఎంఎల్‌సీసీ) కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, శాంతియుతంగా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు.

# అన్ని వర్గాల ప్రజలు అనందించేలా అనకాపల్లి ఉత్సవ్

**- ఈ నెల 30,31 తేదీల్లో అనకాపల్లి ఉత్సవ్: స్పీకర్ అయ్యన్న పాత్రుడు**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 27, మేజర్‌న్యూస్:** జిల్లాలో వివిధ పర్యాటక ప్రాంతాల్లో ఈ నెల 30, 31 తేదీల్లో జరగనున్న అనకాపల్లి ఉత్సవ్ లో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభా స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు అనందించేలా అనకాపల్లి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాలలో అనకాపల్లి ఉత్సవాలు నిర్వహిస్తున్న దృష్ట్యా మంగళవారం ఉదయం అనకాపల్లి స్థానిక ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేయనున్న పుష్ప ప్రదర్శన, ఎన్టీఆర్ గ్రౌండ్ లో జరుగు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణన్, కలెక్టర్ విజయ కృష్ణన్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు లతో కలిసి సమీక్షించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో కూడా ఉత్సవాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో రెండు రోజుల ఉత్సవాలను నిర్వహించనున్నామన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ముందుగా ప్రకటించిన 29,30 తేదిలను మార్పు చేస్తూ 30,31 తేదీల్లో అనకాపల్లి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి ఆశీస్సులతో అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి ప్రారంభించాల న్నారు. పనిఒత్తిడితో ప్రజలందరూ నిత్యం పలు ఇబ్బందులకు గురవుతూ ఉంటారని అందువలన ప్రజలంతా కుటుంబంతో ఆనందంగా ఉత్సాహంగా గడపాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెండురోజుల పాటు అనకాపల్లి జిల్లాలో అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ, పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం బీచ్, అనకాపల్లి లో ఎన్టీఆర్ స్టేడియం, ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో నిర్వహిస్తోందన్నారు. సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాల వివరాలను శ్రేయస్ మీడియా ప్రతినిధులను అడిగి తెలుసుకుని ప్రతి ప్రోగామ్ లో ముందుగా నూకాలమ్మ తల్లి విశిష్టతను తెలుపుతూ అనకాపల్లి ఉత్సవ్ ను ప్రారంభించాలని శ్రేయస్ మీడియా ప్రతినిధులను ఆదేశించారు.అనంతరం అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ నది పరివాహక పర్యాటక ప్రాంతాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో కలిసి స్పీకర్ సందర్శించారు. అక్కడ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 'మిషన్ పునర్వనం' కింద రోడ్డు విస్తరణలో తొలగించిన భారీ వృక్షాలను తిరిగి నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను స్పీకర్ అభినందించారు. అనంతరం పరవాడ మండలంలో పర్యాటక ప్రాంతమైన ముత్యాలమ్మపాలెం బీచ్ వద్ద ఏర్పాటు చేయన్నున బోట్ షికారు, పారా మొటరింగ్ లను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు కల్యాణి, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, ఆర్డీవో అయేషా, డీఎస్పీ శ్రావణి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిక్కవానిపాలెంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహణ



**పరవాడ ,జనవరి 27, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు కార్యక్రమంలో భాగంగా, మంగళవారం మండలం లో గల తిక్కవానిపాలెం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, వెనుకబడి పెంచే కోళ్లతో పాటు పెంపుడు కుక్కలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అనారోగ్యంతో ఉన్న జంతువులకు చికిత్సలు అందించడంతో పాటు డీవార్మింగ్ మందులు పంపిణీ చేశారు. పెంపుడు కుక్కలకు కూడా డీవార్మింగ్ మందులు అందించి, అనారోగ్య జంతువులకు అవసరమైన వైద్యం చేశారు. ఈ శిబిరంలో తిక్కవానిపాలెం గ్రామానికి చెందిన సుమారు 40 మంది రైతులు పాల్గొని తమ పశువులకు వైద్య సేవలు పొందారు. .రైతులకు పశు సంవర్ధక శాఖ ద్వారా అమలులో ఉన్న తాజా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, పశువుల్లో డీవార్మింగ్ ప్రాధాన్యతను వివరించారు. పశువులకు ఏవైనా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు, వెన్నెల పాలెం, వాడచీపురుపల్లి, తిక్కవానిపాలెం క్లస్టర్ ఇంచార్జి అయిన పశు సంవర్ధక సహాయకురాలు (ఏ హెచ్ ఏ) పద్మను సంప్రదించాలని సూచించారు. తీవ్రమైన కేసులలో వాడచీపురుపల్లి పశువైద్య శాలను సంప్రదించాలని తెలియజేశారు. అదేవిధంగా రైతులకు 1962 సంచార పశు వైద్య సేవలు గురించి అవగాహన కల్పించి, 1962 నెంబరు కు ఫోన్ చేసి అత్యవసర పరిస్థితుల్లో ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా. రామకృష్ణ కీర్తి పాల్గొని శిబిరాన్ని పర్యవేక్షించారు. శిబిరంలో అన్ని జంతువులకు వాడచీపురుపల్లి పశువైద్య శాల పశువైద్యుడు డా. సురేష్ కుమార్ వైద్య సేవలు అందించారు.ఈ శిబిరంలో ఏ హెచ్ ఏ లు పద్మ, నూకరత్నం , గ్రామ సర్పంచ్, చేపల మసేను, ఎంపీటీసీ సూరాడ బంగారాజు తదితర స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కుల రక్షణపై చర్యకు డిమాండ్

**- గిరిజన సంఘం రాష్ట్ర నేత సురేంద్ర**



**అరకులోయ, జనవరి 27, మేజర్‌న్యూస్:** గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో. సురేంద్ర డిమాండ్ చేశారు. అరకు చలి ఉత్సవాన్ని ప్రారంభించేందుకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించే గ్రామాల్లో గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు సురేంద్ర మంగళవారం పర్యటించారు.మండలంలోని తురాయిగుడ,చొంపి తదితర గ్రామాల్లో పర్యటించిన కిల్లో. సురేంద్ర విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఆదివాసుల హక్కుల రక్షణ పై ప్రకటన చేయాలన్నారు.హైడ్రో పవర్ ప్రాజెక్ట్,టూరిజం అభివృద్ధి, జీవో నెంబర్ 3లపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు,ఉద్యోగుల నియామకాల్లో నూటికి నూరు శాతం రిజర్వేషన్లు అమలు పరిచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.2026 మెగా డీఎస్సీలో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని,దీంతో యువత రోడ్డున పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకు పర్యటనలో గిరిజనుల ప్రయోజనం కోసం వరాల జల్లులు కురిపించాలని కిల్లో. సురేంద్ర అన్నారు.గిరిజనుల బాగోగుల కోసం ముఖ్యమంత్రి ఎటువంటి ప్రకటనలు చేయని పక్షంలో అరకు పర్యటనను రద్దు చేసుకోవడం సమచితంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## అస్సాం ప్రధాన కార్యదర్శి డా. రవి కోట పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగింపు

**– కుటుంబ సభ్యుల ఆనందం గ్రామస్తుల హర్షం**



**నందిగాం:/సంతబొమ్మాళి, జనవరి 27, మేజర్‌న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆమోదంతో, సిబ్బంది మరియు శిక్షణ మంత్రిత్వ శాఖ ద్వారా వెలువడిన ఉత్తర్వుల మేరకు, అస్సాం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. రవి కోట, ఐఏఎస్ సేవాకాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించారు. దీనితో, డా. రవి కోట 2026 మే 1 నుంచి అక్టోబర్ 31 వరకు అస్సాం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగనున్నారు. ప్రస్తుతం ఆయన ఈ పదవిలో రెండేళ్లుగా సేవలందిస్తున్నారు. 1993 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన డా. రవి కోట, అస్సాం--మేఘాలయ కేడర్?కు చెందినవారు. ఆంధ్రప్రదేశ్?లోని శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం (దండు గోపాలపురం) కోటపాడు అనే మారుమూల గ్రామానికి చెందిన ఆయన, తెలుగు మాధ్యమంలోప్రాథమిక విద్యాభ్యాసం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తి చేశారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల్లో పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. కేంద్ర ప్రభుత్వంలో సుమారు 13 సంవత్సరాల పాటు సేవలందించిన డా. రవి కోట, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సిబ్బంది మరియు శిక్షణ విభాగం (ఐఈఎం), ఆహార మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ, 15వ ఆర్థిక సంఘం వంటి కీలక విభాగాల్లో పనిచేశారు. అంతేకాకుండా, అమెరికా వాషింగ్టన్ డీసీలోని భారత రాయబార కార్యాలయంలో, భారత ఆర్థిక మంత్రిత్వ శాఖకు ప్రతినిధిగా మినిస్టర్ (ఎకనామిక్) హోదాలో సేవలందించారు. ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల రంగంలో డా. రవి కోటకు 10 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. రాష్ట్ర, కేంద్ర స్థాయిలతో పాటు అంతర్జాతీయంగా కూడా ఆయన పబ్లిక్ ఫైనాన్స్ అంశాల్లో పనిచేశారు. ముఖ్యంగా 2020 నుంచి 2023 వరకు అమెరికా--భారత్ ఆర్థిక సంబంధాలపై దృష్టి సారిస్తూ కీలక బాధ్యతలు నిర్వహించారు. అస్సాం రాష్ట్రంలో ఆయన సుమారు 20 సంవత్సరాల పాటు విస్తృత అనుభవంతో పనిచేశారు. ఈ కాలంలో మూడు జిల్లాల్లో జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తించడంతో పాటు, పలు కీలక శాఖల్లో బాధ్యతలు చేపట్టారు. ముఖ్యంగా, అస్సాం ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శిగా నాలుగు సంవత్సరాలు సేవలందించారు. క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో డా. రవి కోట ప్రజలతో మమేకమై పనిచేసిన అధికారిగా గుర్తింపు పొందారు. ఆయనను కలెక్టర్ పదవి నుంచి బదిలీ చేసిన సందర్భాల్లో, ఆ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజలు స్పందించిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. 33 సంవత్సరాల ప్రజాసేవలో ఆయన కొనసాగించిన పనితీరుకు సహోద్యోగులు, రాజకీయ నాయకులు మరియు సామాన్య ప్రజల నుంచి మన్ననలు అందుకున్నారు. డా. రవి కోట పదవీకాలాన్ని 60 సంవత్సరాల పదవీ విరమణ వయస్సును మించి కేంద్ర ప్రభుత్వం మరో ఆరు నెలల పాటు పొడిగించడం, ఆయన పరిపాలనా అనుభవం, నాయకత్వ సామర్థ్యం, అలాగే అస్సాం రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిరంతర సేవలపై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనంగా భావిస్తున్నారు.

# ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహం

**- 19 వ సీఎంఆర్ టెన్నిస్ పోటీలు ప్రారంభించిన ఏం పి భరత్**




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 27, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహం కలిపిస్తుందని విశాఖ ఏపీ శ్రీ భరత్ అన్నారు. 19వ సీఎంఆర్ అఖిలభారత సీనియర్ టెన్నిస్ పోటీలు మంగళవారం మెయిన్ పోటీలును ఆఫీసర్ క్లబ్ లో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా టోర్నమెంట్ నిర్వహించడం అనేది చాలా ఆనందించాల్సిన విషయంని, అలాగే టెన్నిస్ క్రీడ అనేది చాలా ఖర్చుతో కూడుకుని ఆటని ఈసారి రాష్ట్ర, జాతీయ, అంతర జాతీయ క్రీడాకారులు 350 మంది పాల్గొనడం. పట్ల అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో టోర్నమెంట్ ను ఇంత బాగా నిర్వహిస్తున్న టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ను మెచ్చుకున్నారు. అలాగే ప్రతి ఆట ఈ టోర్నమెంట్కు సహాయం అందిస్తున్న సీఎంఆర్ రమణ క్రీడాలకు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు వచ్చి ఈ పోటీలో పాల్గొనడం అంటే అంత ఆషామాషీ కాదని, అలాగే ఈ టోర్నమెంట్ లో 35 సంవత్సరాల వయసు దగ్గర నుండి 75 సంవత్సరాల వయసు ఉన్న క్రీడాకారులు పాల్గొనడం చాలా ఆనందదాయకమని అంటే మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే క్రమం తప్పకుండా క్రీడలు ఆడుతూ ఉండాలని అప్పుడే ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బంది రాకుండా ఉంటదని కనుక ప్రతి ఒక్కరు ఏదో క్రీడలో ఉండాలని అన్నారు కార్యక్రమంలో మాజీ డిజిపి సాంబశివరావు గారు మాట్లాడుతూ రాష్ట్రంలో అయిష్ట టోర్నమెంట్ అనేది ఏడు చోట్ల జరుగుతుందని అందులో విశాఖపట్నం లో బాగా జరుగుతుందని దీన్ని ఆర్గనైజ్ చేస్తున్న టోర్నమెంట్ ఆర్గనైజర్స్ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో షాప్ చైర్ పర్సన్ ఏవి రవి నాయుడు సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, మాజీ డిజిపి సాంబశివరావు, టోర్నమెంట్ డైరెక్టర్ కే. సతీష్, మాజీ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జి శాంతారావు, జాయింట్ కమిషనర్ వుడా, ఆఫీసర్స్ క్లబ్ సెక్రెటరీ కే రమేష్, అయిష్ట వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ చంద్, , టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి ఎస్ ఎన్ రాజు, అయిష్ట సెక్రెటరీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జలుమూరు, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనముగా జరిగాయి. కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపల్ ఏ యశోద, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివకుమార్, యలమంచిలి ప్రధానోపాధ్యాయులు రఘు మాస్టారు, జడ్.పి.హెచ్.ఎస్ ఆర్మే పురంలోపి రామకృష్ణారావు, జడ్పీహెచ్ఎస్ సాగోడలో ఎన్ కోటి బాబు, తదితర పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థ తోనే నేడు మన దేశము భద్రతతో పాటు నేడు అభివృద్ధి చెందుతుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు

## 29న విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక




**అచ్యుతాపురం, జనవరి 27, మేజర్‌న్యూస్:** ఎస్ బి దరఖాస్తులు జనవరి 29 గురువారం ఉదయం 10:30 నుండి చేసుకోవాల్సిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధ్యాహ్నం 1:30 గంటల వరకు సిజిఆర్ఎఫ్ అనగా రాజశేఖర్, ఏఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక అచ్యుతాపురం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఉపకేంద్రం వద్ద విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక జరుపబడుతుందని అచ్యుతాపురం మండలానికి సంబందించిన విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలపై ఎటువంటి సమస్యలు ఉన్న ఫిర్యాదులు తీసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరింపబడునని, ప్రజలు వీటిపై స్పందించి

## ఘనంగా జలుమూరు మోడల్ స్కూల్ వార్షికోత్సవం




**జలుమూరు, జనవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలోని పీఎం ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాల కరవంజలో 13వ వార్షికోత్సవ సమావేశం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ శివకుమార్ మంగళవారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి విచ్చేశారు. ముందుగా ఆయనకు ఎన్సిసి, స్కౌట్ ఎండ్ గైడ్స్ విద్యార్థులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ కోటను ప్రభుత్వము ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజన పథకమును అమలు చేయడం వల్ల విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపుటకు మెండుగా అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం కరువంజిలో చదువుతున్న విద్యార్థులు మరింతగా సర్వతోముఖ అభివృద్ధి చెందుతున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎంపీపీ వాన గోపి మాట్లాడుతూ క్రమశిక్షణగా మెలిగితే మంచి భవిష్యత్తు విద్యార్థులకు చేకూరుతుందని, వారు మంచి స్థాయికి వెళ్ళగలరని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ తమ విద్యాసంస్థ వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఏపీ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్లమధ్యమంలో విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. విద్యా ఫలితాలు చూసినట్లయితే 2024- 25 సంవత్సరములో 10వ తరగతిలో 80 మంది విద్యార్థులకు 80 మంది ఉత్తీర్ణులైనరని తెలిపారు. ఇందులో ఐదుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటి సీట్లు కైవసము చేసుకున్నారని చెప్పడానికి చాలా గర్వపడుతున్నామన్నారు . ప్రధానంగా మన పాఠశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్, ఐటి అండ్ ఐ టి సి లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మెండ విజయశాంతి, స్థానిక సర్పంచి జుత్తు నేతాజీ,నీటి సంఘం అధ్యక్షులు జుత్తు అప్పలనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్రావు, అధికారులు ఎమ్మార్వో జే రామారావు ఎంపీడీవో బి చిన్నమ్మడు, మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాద్ రావు, వైద్యాధికారి మూల సంధ్యారాణి, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృత కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## పి.యం. ఆదర్శ పాఠశాలలో వార్షిక దినోత్సవ వేడుకలు




**పోలాకి, జనవరి 27, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస లో గల పి.యం. శ్రీ ఆదర్శ పాఠశాలలో వార్షిక దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రధానోపాధ్యాయురాలు పైడి ప్రవీణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ యొక్క విశిష్టతను తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులు ద్వారా జాతీయ సమైక్యతను తెలియజేసే వివిధ రాష్ట్రాల నాగరికతలను ప్రదర్శింపజేశారు. అదేవిధంగా ఈ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశం పొంది ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి విశ్వేశ్వరరావు నృత్య కళలో శాస్త్రీయ భరతనాట్యం ప్రతి సంవత్సరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో అద్భుతమైన ప్రదర్శనకు ప్రధాన ఉపాధ్యాయురాలు 2000 రూపాయలు ప్రోత్సాహం అందించారు.

# పద్మనాభం లో ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్



**పద్మనాభం, జనవరి 27, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం లో మండల కేంద్ర కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం( విబిజి రాంజీ పథకం) సామాజిక తనిఖీలను వాయిదాలు వేస్తూ వేస్తూ అకస్మాత్తుగా హడావిడిగా ఈ సోషల్ ఆడిట్ ను నిర్వహించడం జరిగినది. జరిగిందని పత్రిక ముఖంగా పొట్నూరు గ్రామానికి చె అని తెలియజేయడానికి హామీ పనులు జరిగినాయో ఎవరికీ లేదన్నట్టు కేవలం సామాజిక తనిఖీలు మాత్రమే మేము ని18వ విడత సామాజిక తనిఖీలు భాగంగా పద్మనాభం మండల ఆవరణలో సోషల్ ఆడిట్ పబ్లిక్ హియరింగ్ ఎంపీడీవో వి నగేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలో 2024 ఏప్రిల్ 1 నుండీ 2025 మర్చి 31, 13 కోట్లు వేజ్ కాంపనెంటు మరియు నాలుగు కోట్లు మెటీరియల్ కంప్లైంట్లు మొత్తం కలిపి 17 కోట్లు గాను ఆడిట్ చేయడం జరిగినది. ఆడిట్ నందు చెరువులు, కాలవలు, సిసి రోడ్లు, పంచాయతీ భవనాలు, సచివాలయం భవనాలు, బీటీ రోడ్లు తనిఖీలు చేయడం జరిగినది. మస్టర్లో దిద్దుబాట్లు మరియు కొట్టి వేత్తలు ఉండటం చేత రూ.18,900 లు మాత్రమే రికవరీ రాయడం జరిగింది. మిగతా ఆడిట్ అంతా సక్రమంగా జరిగిందని పిడి శ్రీమతి పూర్ణిమా దేవి మాట్లాడ్డం జరిగినది. ఈ ఆడిట్ కు ఎస్ఆర్పి సిహెచ్ రామచంద్ర రావు, ఏపీవో సత్య గౌరి, వరలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు హాజరవ్వడం జరిగినది.

# స్వర్ణ భారతి స్టేడియం పునః ప్రారంభం

## - విశాఖ ఎంపీ ఎం.శ్రీ భరత్

**విశాఖపట్నం, జనవరి 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ నార్త్ జోన్ ,24వ వార్డులో అత్యంత ఆధునికరమైన సౌకర్యాలతో స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునరాభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగినదని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం.శ్రీ భరత్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నిధులతో పునరావృద్ధి జరిపిన స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం ను నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ,ఉత్తర నియోజవర్గం శాసనసభ్యులు పి .విష్ణు కుమార్ రాజు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు,విశాఖ జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ లతో కలిసి పునః ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం అత్యంత ఆధునికమైన సౌకర్యాలతో పునః ప్రారంభం చేశామని దీనిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. సుమారు రూ. 16.90 కోట్లతో పునరాభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇండోర్ స్టేడియంలో 6 బ్యాంట్మెంటన్ కోర్టులు, జిఐ షీట్ రూపింగ్, చెక్కతో నిర్మించిన స్పోర్ట్స్ ఫ్లోరింగ్, ఎపోక్సీ ఫ్లోరింగ్, అంతర్గత అకౌస్టిక్ వాల్ క్లాడింగ్, గ్లాస్ పాన లింగ్, ఎలివేషన్ ఏసిపి క్లాండింగ్, ఫాల్స్ సీలింగ్ లతోపాటు 1750 మంది కూర్చునేందుకు సామర్థ్యం గల ఫోల్డింగ్ కుర్చీలు, స్టేడియం చుట్టూ బిటి రోడ్డు లైన్ మార్కింగ్ పెయింటింగ్, లైటింగ్ మొదలైన పనులతో పాటు ఎయిర్ కండిషన్, స్పోర్ట్స్ హాల్ లైటింగ్ ,అగ్ని మాపక సేఫ్టీ, సీసీటీవీ నిఘా మొదలైన సౌకర్యాలతో స్టేడియంలో అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆన్లైన్ బుకింగ్ విధానం ఏర్పాటు చేస్తున్నామన్నారు. విశాఖ నగరం నుండి ఎంతోమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడలలో విశాఖ నగరానికి ఎంతో కీర్తిని తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. ఎంతో ఆధునికంగా అభివృద్ధి చేసిన స్టేడియం ను అందరికీ అందుబాటులో ఉండే విధంగా క్రీడల ద్వారా ఆదాయం పెంచుతూ మంచి నిర్వహణను చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కు సూచించారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, విశాఖ నగరం నుండి ఎంతోమంది క్రీడాకారులు దేశ విదేశాలలో క్రీడలు ఆడి నగరానికి



మంచి గుర్తింపు తెచ్చారన్నారు .అలాగే స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునరాభివృద్ధి పనులు పనులు పూర్తి చేసి ఆధునికరణతో స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.ఇందులో ప్రతి పేదవాడికి క్రీడలు ఆడేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. తదుపరి ఉత్తరం శాసనసభ్యులు మాట్లాడుతూ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం 16.90 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామని అందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. స్టేడియంలో స్లాట్ బుకింగ్ ద్వారా స్టేడియాన్ని క్రీడల కొరకు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని అలాగే జాతీయ, అంతర్జాతీయ క్రీడలు ఆడేందుకు అనుకూలమైనటువంటి ఈ స్టేడియాన్ని రూపొందించారని దీని నిర్వహణ కొరకు టోర్నమెంట్ లకు ఇస్తే ఆదాయం లభిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం కొరకు క్రీడల అవసరమని, అందుకు తగిన విధంగా స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం ను పునర్నిరనించడం జరిగిందని , 6 క్రీడా కోర్టులను,1750 మంది కూర్చోనేందుకు వీలుగా ఫోల్డింగ్ చేసిన కుర్చీలు ఏర్పాటు చేశామని, ఆన్లైన్ బుకింగ్ ద్వారా క్రీడల కొరకు స్టేడియం ప్రజలకు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# నూతన షార్ట్ ఫిలిం షూటింగ్ ప్రారంభం

**విశాఖపట్నం, జనవరి 27, మేజర్‌న్యూస్:** ఎస్.ఎస్. క్రియేషన్స్ బ్యానర్ పై రూపొందిస్తున్న నూతన షార్ట్ ఫిలిం షూటింగ్ విశాఖ నగరంలో ప్రారంభమైంది.ఈ సందర్భంగా దర్శకులు సనరా వంశీ మాట్లాడుతూ మానవ సంబంధాల నేపథ్యంలో ఈ షార్ట్ ఫిలిం రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.సమాజంలో జరుగుతున్న వాస్తవికతను కళ్ళ ముందు ఉంచేందుకు రాసుకున్న ఒక మంచి కాన్సెప్ట్ తో ఈ షార్ట్ ఫిలిం చిత్రీకరించడం జరుగుతుందన్నారు.ఈ ఫిలింలో కె.ఏ.నారాయణ, పంతుల లలిత, వైజాగ్ సంతోష్ , అనిల్ నటిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫిలిం కి ఎడిటర్ గా అనిల్ గుమ్మాల వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ఈ షార్ట్ ఫిలిం షూటింగ్ పూర్తి చేసి, అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొదలుపెట్టి తమ చానల్ లో ఈ ఫిల్మ్ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు.



# పోర్ట్ మీడియా వ్యవహారాలు పర్యవేక్షకుడు శ్రీరామ్ రెడ్డి కి ప్రశంసా పత్రం



**విశాఖపట్నం, జనవరి 27, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు పోర్ట్ యాజమాన్యం ప్రశంసా పత్రాలను అందజేసింది. ఈ కోవలోనే విశాఖపట్నం మీడియా వ్యవహారాల పర్యవేక్షకుడు శ్రీరామి రెడ్డి.మర్రి కి అధికారులు ప్రశంసా పత్రం అందజేశారు. అక్కయ్య పాలెం పోర్ట్ స్టేడియం లో జరిగిన గణతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా పోర్ట్ చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు, డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీమతి రోష్ని అపరంజి కొరటి, ఐఏఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. తన పనితీరు ను గుర్తించి సత్కరించడంపై చైర్ పర్సన్, డిప్యూటీ చైర్పర్సన్ తో పాటు ఇతర ఉన్నతాధికారులకు శ్రీరామి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్సలు




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 27, మేజర్‌న్యూస్:** సీతమ్మధారలో ఉన్న లయన్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్? నందు మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ క్రిష్ట చైతన్య రెడ్డి, యూరాలజిస్ట్ డాక్టర్ అనురాగ్ జోష్, గైనకాలజిస్ట్ డాక్టర్ గౌతమి, జనరల్ సర్జన్ డాక్టర్ మోహన పాత్రో, జనరల్ పిటీషన్ డాక్టర్ సురేష్, దెర్మటాలజిస్ట్ డాక్టర్ రామ్ ప్రసాద్ సంధ్యా కంటి ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో 50 మందికి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్సలు ఉచితంగా అందించారు. దీర్ఘకాలికంగా యముకలు కీళ్ళ సమస్యలు, యూరాలజీ సమస్యలు, కంటిచూపు సమస్యలు, చర్మ వ్యాధి సమస్యలు, గైనిక్ సమస్యలు ఎదుర్కొంటున్న స్త్రీలు మరియు తరచుగా ఎదురయ్యే అన్ని రకముల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న వారు ఈ ఉచిత వైద్య శిబిరంలో మా అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్సలు నివారణ సూచనలు అందుకోవడం జరిగిందిని లైన్స్ హాస్పటల్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వర రావు తెలిపారు. ఈ శిబిరంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కల్యాణ్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ఉమ మెడికల్, నాన్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో ఎక్కువ మంది వైద్య సేవలు వినియోగించుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఇలాంటి వైద్య శిబిరాలను ప్రతి నెలా నిర్వహిస్తామని తెలిపారు. డాక్టర్ వెలగపూడి ఉమా మహేశ్వరరావు తెలిపారు.

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**ఆనందపురం, జనవరి 27, మేజర్‌న్యూస్:** అనందపురం హై స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి గంగరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. విద్యతో పాటు పెద్దల పట్ల గౌరవం, సేవాభావం పెంపొందించుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకునే విద్యార్థులపై తల్లిదండ్రులు, గురువులు ఎంతో గర్విస్తారని తెలిపారు. ప్రతి విద్యార్థి కలలు కనాలని, వాటిని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు సతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో సబ్జెక్టుల వారీగా 100కి 100 మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందిస్తామని పలువురు ఉపాధ్యాయులు ప్రకటించారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ఉత్సాహంగా, ఆహ్లాద ఫిజిక్స్ లో వంద మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి 5000 రూపాయలు ఇస్తానని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, వాణిజ్య విభాగం ఆర్గనైజషన్ సెక్రటరీ కొట్యాడ రెడ్డి బాబు జై జవాన్ ఫౌండర్ కుప్ప రాజశేఖర్ కొట్యాడ సత్యమూర్తి, ఫైనాన్స్ సూరిబాబు, బమ్మిడి తారక్, నాని, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# 200 మంది కి పండ్ల ప్యాకెట్లు నవజాత శిశువులకు బేబీ కిట్లను పంపిణీ



**విశాఖ సిటీ, జనవరి 27, మేజర్‌న్యూస్**: ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ రోగులు ఆరోగ్య విభాగాలకు సానుభూతితో కూడిన సహాయాన్ని విస్తరించింది. రోగులకు 200 మంది కి పండ్ల ప్యాకెట్లు నవజాత శిశువులకు బేబీ కిట్లను పంపిణీ చేసారు. సామాజిక బాధ్యత కరుణను ప్రతిబింబించే ఒక గొప్ప సంజ్ఞలో, ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న బోహ్రా నాయకత్వంలో, కార్యనిర్వాహక సభ్యులతో కలిసి, రోగులకు మద్దతు ఇవ్వడం ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను బలోపేతం చేయడానికి ఒక ధార్మిక కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ గొప్ప ప్రయత్నంలో భాగంగా, 200 కి పైగా పండ్ల ప్యాకెట్లను నవజాత శిశువులకు బేబీ కిట్లను, క్యాన్సర్ టిబి రోగులకు ఆరోగ్య పానీయాలను విరాళంగా ఇచ్చింది, ఇది చాలా అవసరమైన పోషక సహాయాన్ని అందించింది. అదనంగా, చికిత్స కోలుకునే సమయంలో వారి బసను సులభతరం చేయడానికి ఇన్-పేషెంట్లకు లగేజ్ బ్యాగులను పంపిణీ చేశారు. ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తూ మహిళా సంక్షేమ సంస్థ మర్రిపాలెం, వడ్లపూడి, డీజిల్ లోకో షెడ్ హెల్త్ యూనిట్, శ్రీకాకుళం విజయనగరంలోని ఆరోగ్య విభాగాలకు మూడు సీట్ల సందర్శకుల కుర్చీలను విరాళంగా ఇచ్చింది, రోగుల సహాయకులు సందర్శకులకు మెరుగైన సౌకర్యాన్ని కల్పించింది. అదనంగా, రోగులు మరియు సిబ్బందికి సురక్షితమైన తాగునీటిని పొందే సౌకర్యాన్ని మెరుగుపరిచే హైటెక్ హాట్ మరియు నార్మల్ వాటర్ ప్యూరిఫైయర్?ను కూడా డివిజనల్ హెల్త్ యూనిట్?కు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా జ్యోత్స్న బోహ్రా మాట్లాడుతూ, సమాజ సంక్షేమం మరియు ఆరోగ్య సంరక్షణకు సంస్థ యొక్క నిబద్ధతను నొక్కిచెప్పారు, ఇటువంటి కార్యక్రమాలు దేశంలోని వారికి సౌకర్యం, గౌరవం మరియు సంరక్షణను తీసుకురావడానికి ఒక చిన్న అడుగు అని పేర్కొన్నారు.

# గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థుల "బై ది బే -2026" కార్యక్రమం

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 27, మేజర్‌న్యూస్**: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బీచ్ రోడ్?లో "బై ది బే -2026" అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. భవిష్యత్తు ఆర్కిటెక్ట్?ను ప్రేరేపించడానికి మరియు యువతలో సృజనాత్మకతను పెంపొందించడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో భాగంగా గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ తరగతి గదుల నుంచి బయటకు వచ్చి బహిరంగ ప్రదేశంలో కూర్చుని కేన్వాస్ పై ఆర్కిటెక్చర్ నమూనాలను చిత్రించారు. నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్కిటెక్చర్ విద్యార్థులు కాన్వాస్ పై స్కెచ్?లను చిత్రీకరించి, నగర ప్రజలకు మరియు వివిధ పాఠశాలల విద్యార్థులకు తమ ఆలోచనలను కాన్వాస్ పై ఎలా ఉంచాలో మార్గనిర్దేశం చేశారు. ఈ వినూత్న ప్రయత్నం ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులకు సామాజికంగా ఆర్కిటెక్చర్ పట్ల ప్రజలలో అవగాహన పెంచడానికి ఉపయోగపడింది. పేపర్ ఉపయోగించి వివిధ రకాల ఆకృతులు, నిర్మాణాలను రూపొందించడం ద్వారా ఆర్కిటెక్చర్‌పై కొత్త



అవగాహన పొందారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ ప్రొఫెసర్ విభూతి సత్యదేవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యువతను ఆర్కిటెక్చర్?ను కెరీర్?గా అన్వేషించేందుకు ప్రేరేపించడానికి రూపొందించామని అలాగే సమాజంలో కలసి పని చేయడానికి, ఆర్కిటెక్చర్ పట్ల యువతలో ఉన్న అభిరుచిని పంచుకోవడానికి ఉపయోగపడగలదన్నారు.

# నిబంధనలు వర్తిస్తాయి...!

## ● క్రికెట్ మ్యాచ్ వీక్షకులకు నిర్దేశిత పార్కింగ్ స్థలాలు ● వాహనదారులకు ట్రాఫిక్ ఆంక్షలు ● ప్రజలు అందరూ సహకరించాలని సీపీ విజ్ఞప్తి

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ మధురవాడ క్రికెట్ స్టేడియం వేదికగా బుధవారం జరగనున్న భారత్ - న్యూజిలాండ్ 4వ టి20 మ్యాచ్ సందర్భంగా భారీ ఎత్తున క్రికెట్ అభిమానులు తరలి వచ్చే అవకాశం దృష్ట్యా వాహనదారులకు విశాఖ పోలీసులు పలు సూచనలు చేశారు. నిర్దేశిత పార్కింగ్ స్థలాలు ఏర్పాటు.నిర్దేశించిన ఆయా పార్కింగ్ స్థలాలలోనే క్రికెట్ మ్యాచ్ చూసేందుకు వచ్చిన వారు తమ వాహనాలను పార్కింగ్ చేయాలని విశాఖ పోలీసులు తెలియజేస్తున్నారు.వివిఐపి పాసులు కలిగిన వాహనదారులు ఎన్ హెచ్-16 స్టేడియం వరకు ప్రయాణించి ఏ గ్రౌండ్ లోపల(పి-1 పార్కింగ్) చేరుకొని వారి వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. విఐపి పార్కింగ్ పాసులు కలిగిన వాహనదారులు స్టేడియం దగ్గరలో గల బి గ్రౌండ్ లోపల (పి-2 పార్కింగ్) వారి వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని తెలియజేస్తున్నారువిశాఖపట్నం వైపు నుండి క్రికెట్ స్టేడియంకు వచ్చే ఇతర టికెట్ హోల్డర్స్ ఎన్ హెచ్-16 పై ప్రయాణించి వైజాగ్ కన్వెన్షన్ వద్ద(పి-3 పార్కింగ్) వారి వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని కోరుకుంటున్నారు. సాధారణ వాహనదారుల పార్కింగ్ విశాఖపట్నం వైపు నుండి క్రికెట్ స్టేడియంకు వచ్చే ఇతర టికెట్ హోల్డర్స్ ఎన్ హెచ్-16 పై ప్రయాణించి స్టేడియం ముందు గల హోల్డ్ హోం జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో(పి-4 పార్కింగ్) , ఏ ఎస్ ఆర్ నగర్ 6వ వార్డు జీవీఎంసీ పార్క్-1 లో ద్విచక్ర వాహనాలు, దాని ఎదురుగా గల జీవీఎంసీ పార్క్-2 లో కారు లు , సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ దగ్గరలో రత్నగిరి హౌసింగ్ కాలనీ లో గల జీవీఎంసీ పార్క్ -3 కారు లు పార్కింగ్ చేసుకొనవలెనని పోలీసులు వెల్లడిస్తున్నారు.విశాఖపట్నం వైపు నుండి క్రికెట్ స్టేడియంకు వచ్చే ఇతర టికెట్ హోల్డర్స్ ఎన్ హెచ్-16 పై ప్రయాణించి హనుమతువాక జంక్షన్ గాని, విశాఖ వ్యాలి జంక్షన్ గాని లేదా ఎండాడ జంక్షన్ వద్ద గాని కుడివైపునకు తిరిగి బీచ్ రోడ్ గుండా ప్రయాణించి పెద్ద ఋషికొండ వద్ద ఎడమ వైపు తిరిగి ఎం వివి సిటీ రోడ్(పి-7 పార్కింగ్) లేదా లా కాలేజీ రోడ్ (పి-11 పార్కింగ్)) లో గాని పార్కింగ్ చేసుకోవలెనని సూచిస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం, గంభీరం, బోయపాలెం, కొమ్మాది వైపు నుండి వచ్చువారు కారు షెడ్ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్ (పి-4 పార్కింగ్) వద్ద తమ వాహనాలను పార్కింగ్ చేయాలని తెలియజేస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం, గంభీరం, బోయపాలెం, కొమ్మాది వైపు నుండి వచ్చు వాహనదారులు కారు షెడ్ జంక్షన్ ముందు గల పెప్సీ కటింగ్ నుండి ఎడమవైపు తిరిగి మిధులాపురి వుడా కాలనీ మీదుగా ఎం వివి సిటీ వెనుక రోడ్ మీదుగా వచ్చి పోలిశెట్టి వేణుగోపాలరావు గ్రౌండ్(పి-6 పార్కింగ్) నందుగాని లేదా ఎం వివి సిటీ డబుల్ రోడ్డు (పి-7 పార్కింగ్) నందులో గాని లేదా లా కాలేజీ రోడ్ (పి-11 పార్కింగ్) వద్ద పార్కింగ్ చేసుకొనవలెనని పేర్కొంటున్నారు. అదేవిదంగా ద్విచక్ర వాహనములను జివిఎంసి పార్క్ (పి-8 పార్కింగ్) నందుగాని లేదా కళ్యాణ్ కుమార్ సైట్ (పి-9 పార్కింగ్) నందులో గాని పార్కింగ్ చేసుకోవాలని సూచిస్తున్నారు.విశాఖపట్నం నగరం నుండి లేదా భీమిలివైపు నుండి బీచ్ రోడ్డు మీదగా స్టేడియం కు వచ్చు వారు ఐటీ సెజ్ ను మీదుగా వచ్చి ఎం వివి సిటీ డబుల్ రోడ్డు (పి-7 పార్కింగ్)కు లా కాలేజీ రోడ్ (పి-11 పార్కింగ్) వద్ద కు చేరి వారి వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని తెలియజేస్తున్నారు.పత్రికా విలేకరులు తమ వాహనాలను తమకు కేటాయించిన గెట్ నెంబర్ 10 అలాగే 11 (శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద) పార్కింగ్ స్థలమునకు (పి-5 పార్కింగ్) కార్ షెడ్ మీదుగా చేరుకొని పార్కింగ్ చేసుకోవాలని వెల్లడిస్తున్నారు.విధులకు హాజరయ్యే పోలీస్, రెవిన్యూ ఇతర అధికారులు వారియొక్క వాహనములను ఎం వి వి. బిల్డర్స్ అపార్ట్మెంట్స్ ముందర ఖాళీ స్థలములో (పి-10 పార్కింగ్) పార్కింగ్ చేసుకోవాలని వెల్లడిస్తున్నారు. అలాగే సిబ్బంది తమ ద్విచక్ర వాహనములను సాంకేతిక కాలేజీ గ్రౌండ్స్ లో (పి-4 పార్కింగ్) పార్కింగ్ చేసుకోవాలని చెబుతున్నారు.అలాగే విశాఖ నగరం నుండి ఆర్టిసి వారు క్రికెట్ స్టేడియంనకు రావడానికి నిర్వహించే స్పెషల్ బస్సులు ఎన్ హెచ్-16 పై రాకుండా బీచ్ రోడ్ లో వచ్చి ఐటీ సెజ్ మీదుగా లా కాలేజీ రోడ్డు (పి-11) లో పార్కింగ్ చేయవలెనని,అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి క్రికెట్ స్టేడియంనకు రావడానికి నిర్వహించే ఆర్టీసీ స్పెషల్ బస్సులు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి తిమ్మాపురం రోడ్డు మీదుగా వచ్చి జురాంగ్ జంక్షన్ వద్ద కుడివైపుకు తిరిగి లా కాలేజ్ (పి-11) వద్దకు పార్కింగ్ చేసుకోవాలని పేర్కొంటున్నారు. ,మ్యాచ్ అనంతరం సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకున్న వాహనదారులు తిరిగి వెళ్ళేటప్పుడు విజేత సూపర్ మార్కెట్, కార్ షెడ్ మీదుగా ప్రయాణించవలెనని తెలియజేస్తున్నారు. అలాగే నగరములోనికి వెళ్ళేవారు హోల్డ్ ఏజ్ హోం జంక్షన్ వద్ద కుడి వైపు తిరిగి ఎండాడ మీదుగా నగరం లోనికి ప్రయాణించాలని పేర్కొంటున్నారు. మ్యాచ్ వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులు తమ వాహనాలను తమకు నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాలలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలని విశాఖ పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చి సూచిస్తున్నారు.

